Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శనివారం, ఫిబ్రవరి 15, 2025 | సంపుటి - 20 | సంచిక 139 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# పెద్దగట్టు జాతరకు రంగం సిద్ధం

**భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు**

**16 నుంచి 20 వరకు జాతర..ట్రాఫిక్ ఆంక్షలు**



సూర్యాపేట : రాష్ట్రంలో రెండో అతిపెద్దదైన పెద్దగట్టు జాతరకు రంగం సిద్ధం అయ్యింది. ఈనెల 16 నుంచి 20 వరకు పెద్దగట్టు జాతర జరగనుంది. పెద్దగట్టు జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.సూర్యాపేట జిల్లా పెద్దగట్టులో లింగమంతులస్వామి జాతర పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ జాతరకు 20 లక్షల మందికిపైగా భక్తులు రానున్నారు. మిగతా 2లో

## రైతులకు కేంద్రం శుభవార్త

**19వ విడత కిసాన్ నిధుల విడుదల**

**24వ తేదీన రైతుల ఖాతాల్లోకి జమ**



న్యూఢిల్లీ : రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 19వ విడత పీఎం కిసాన్ నిధుల విడుదల తేదీని ఖరారు చేసింది. ఫిబ్రవరి 24వ తేదీన రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నిధులు జమ చేస్తామని వెల్లడించింది. ఫిబ్రవరి 24వ తేదీన ప్రధాని మోడీ బీహార్‌లోని భాగల్పూర్‌లో పర్యటి స్తారని.. ఈ సందర్భంగా ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతిలో పీఎం కిసాన్ నిధులు విడుదల చేస్తారని కేంద్ర ప్రభుత్వ తెలిపింది. అలాగే.. బీహార్‌లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోడీ ప్రారంభిస్తారని చెప్పారు. మిగతా 2లో

## మతిస్తిమితం కోల్పోయిన కెటిఆర్

**అభివృద్ధిని చూసి ఓర్వేలక తరచూ విమర్శలు**

**జూదాలకు నిలయంగా తెలంగాణను మార్చారు**

**ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ విమర్శలు**



నిజామాబాద్ : కేటీఆర్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కేటీఆర్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడు తున్నారని మండిపడ్డారు. కేటీఆర్‌కు దమ్ము, ధైర్యం ఉంటే సిరిసిల్లలో రాజీనామా చేసి మళ్లీ గెలవాలని సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డిని రాజీనామా చేయాలనడం హాస్యాస్పదమన్నారు. సోషల్ మీడియా, పింక్ మీడియాను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. మిగతా 2లో

## సీమాంతర ఉగ్రవాదంపై ఏకపక్ష నిర్ణయం

**పాక్ హక్కులకు భంగం కలిగేలా ఒప్పందం**

**ట్రంప్, మోడీ ప్రకటనపై పాక్ అభ్యంతరం**

సీమాంతర ఉగ్రవాదంపై భారత్ అమెరికా సంయుక్త ప్రకటన ఏకపక్షమంటూ పాకిస్థాన్ విమర్శించింది. 2

## ప్రజల రవాణాపర సమస్యలకు పరిష్కారం చూపాలి

**రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన కల్పించాలి**

**నూతనంగా నియమితులైన ఆర్‌టిఎ సభ్యులకు మంత్రి పొన్నం సూచన**



హైదరాబాద్ : నూతనంగా నియమితులైన ఆర్‌టిఎ సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా నియమైకమైన వారితో సమాచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 24 మందికి సభ్యులుగా అధికారిక నియామక పత్రాలు వచ్చాయని, మిగిలిన వారికి కూడా త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వస్తాయని తెలిపారు. జిల్లాల్లో స్థానిక నాయకత్వం సలహా సూచనల మేరకు నేరుగా 2లో

## అమెరికా, భారత్ ద్వైపాక్షిక బంధం
# బలోపేతం
## ఇరుదేశాల మధ్య కీలక ఒప్పందాలు

**అమెరికా శాంతి చర్చలకు భారత్ మద్దతు**

**అక్రమ వలసదారుల సమస్య అన్ని దేశాలది**


**ట్రంప్‌తో భేటీ సందర్భంగా ప్రధాని మోడీ**



**అమెరికాలో వైట్‌హౌస్‌లో భారత్ ప్రధాని నరేంద్ర మోడీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం కీలకమైన సమావేశం జరిగింది. ట్రంప్ అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ప్రధాని మోదీతో ఆయన మొదటిసారి సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాల వాణిజ్య సంబంధాలను పెంచడం, సుంకాల సవరణ, భవిష్యత్తులో భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై చర్చలు సాగాయి.**

వాషింగ్టన్ : ప్రధాని మోదీ మాట్లాడుతూ భారత్ ఎప్పటికీ శాంతి వైపే ఉంటుందని, శాంతి కోసం చేసే చర్యలకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. జాతీయ ప్రయోజనాలు, శాంతి కోసం చేసే ప్రయత్నాల విషయంలో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ క్రమంలో భారత్–అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. భారత్, అమెరికా సుసంపన్న ప్రజాస్వామ్య దేశాలుగా నిలవాలని, మానవాళి సంక్షేమం కోసం కలిసి పనిచేస్తే, అది ప్రపంచానికి మంచి మార్గదర్శకత్వం అవుతుందని మోదీ అన్నారు. ఎలాన్ మస్క్‌తో మోదీ భేటీ. స్పేస్, టెక్నాలజీ, మొబిలిటీ, ఇన్నోవేషన్ వంటి రంగాలలో భారత్ చేసే సంస్కరణలు, గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్ వైపుగా చేయగలిగే ప్రయత్నాల గురించి ఎలాన్ మస్క్‌తో చర్చించానని ప్రధాని మోదీ తెలిపారు. ప్రధాని మోదీ అక్రమ వలసదారులపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## సుంకాలపై వెనక్కి తగ్గేది లేదు




సుంకాల విషయంలో వెనక్కి తగ్గేది లేదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తేల్చి చెప్పారు. ఇది దేశ హితం కోసం తీసుకున్న నిర్ణయమని అన్నారు. భారత్ ఎంత మిత్ర దేశమైనా.. పరస్పర పన్నుల విషయంలో తగ్గేదేలే అని సున్నితంగా తేల్చి చెప్పారు. ఇరువురు నేతలు సంయుక్త విలేకర్ల సమావేశంలో పాల్గొ న్నారు. రెసిప్రోకల్ టారిఫ్‌ల గురించి వచ్చిన ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ.. భారత్ సహా ఇతర దేశాలపై విధిస్తున్న పన్నులను సమర్థించుకొన్నారు.

## రెసిడెన్షియల్ స్కూళ్ల పనులను వేగంగా పూర్తి చేయాలి

### విద్యాశాఖకు సీఎం ఆదేశాలు



**యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు విద్యాశాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.**

హైదరాబాద్ : ప్రతీ నియోజకవర్గంలో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ స్థలాల సేకరణ, ఇతర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వంద నియోజవర్గాల్లో నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నియోజక వర్గాల్లో స్థలాల కేటాయింపుల్లో పూర్తయిన వాటికి అనుమతులకు సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మిగతా 2లో

## ప్రధాని మోడీ అసలు బిసియే కాదు

**కులగణన సర్వేపై బిజెపి, బిఆర్‌ఎస్‌ల తప్పుడు ప్రచారం**

**జనగణను తప్పించుకునేందుకే బిజెపి విమర్శలు**

**రాహుల్ గాంధీ మాట శిరోధార్యంగా రాష్ట్రంలో కులగణన**

**గాంధీభవన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిఎం రేవంత్ వ్యాఖ్యలు**

2



## వేలకోట్లు ఎగవేస్తున్న వారి నుంచి రికవరీ చేశారా

**రైతులు రుణాలు చెల్లించకుంటే తలుపులు ఎత్తుకెల్తారా**

**నాబార్డ్ సమావేశంలో బ్యాంకుల తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల**

హైదరాబాద్ : తీసుకున్న రుణం చెల్లించలేదనే ఒకే ఒక్క కారణంగా సామాన్య రైతుల పట్ల బ్యాంకర్లు వ్యవహరిస్తున్న తీరు దారుణమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడకండ మండలం రైతు ఇంటిగేటు తీసుకెళ్లిన బ్యాంకర్ల తీరును మంత్రి తీవ్రంగా తప్పు పట్టారు. వేలకోట్లు ఎగవేసిన వారి నుంచి రికవరీ ఎలా చేస్తున్నారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం హైదారబాద్‌లో నాబార్డ్ స్టేట్ క్రెడిట్ సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు తుమ్మల నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం వేదికగా నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్‌ను మంత్రులు ఆవిష్కరించారు. మిగతా 2లో

## అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం

**పదేళ్ల బిఆర్ఎస్, యేడాది కాంగ్రెస్‌తో ఒరిగిందేమీ లేదు**

**డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణకు మేలు**

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలన్న కిషన్ రెడ్డి**

సంగారెడ్డి : తెలంగాణలో అప్పులతో ప్రభుత్వం నడుస్తోందని, అప్పులు లేనిదే కదలలేని స్థితికి చేరిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. పదేళ్ళలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగిందన్నారు. తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్లు పరిపాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికార 2లో



# పెద్దగట్టు జాతరకు రంగం సిద్ధం

రూ.5 కోట్లతో రహదారుల మరమ్మతులు, గుట్టపై నుంచి వచ్చే మురుగునీరు వెళ్లేందుకు డ్రైనేజీల పనులు చేపట్టారు.. గుట్టపై చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. 21 శాఖల జిల్లా అధికారుల కోసం గుట్ట కింద పందిళ్లతో ప్రత్యేక గదులను ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడికి వచ్చే ప్రముఖుల కోసం అతిథి గృహాన్ని సిద్ధం చేశారు. గుట్టపై ఎక్కడపడితే అక్కడ జంతుబలి చేయకుండా ప్రత్యేకంగా షెడ్డును నిర్మించారు. గుట్టపై జంతువుల రక్తాన్ని శుభ్రంచేసే యంత్రాన్ని సిద్ధం చేశారు. ప్రమాదకరంగా ఉన్న చెరువుకట్టకు కర్రలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. తలనీలాలు సమర్పించిన భక్తులు స్నానం చేసేందుకు గుట్ట కింద కోనేరుతోపాటు గుట్టపైన షవర్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న శాశ్వత మరుగుదొడ్లతోపాటు తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు. ప్రధానంగా పారిశుధ్యం, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టారు. పెద్దగట్టు జాతర సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకున్నారు. ఈనెల 16న జాతర ప్రారంభం కానుండగా 16,17,18 తేదీల్లో హైదరాబాద్ - విజయవాడ 65వ జాతీయ రహదారిపై నుంచి వెళ్లే వాహనాలను నార్కెట్ పల్లి మీదుగా దారి మళ్లించనున్నారు. జాతరకు వచ్చే భక్తుల కోసం పోలీసులు నాలుగు చోట్ల ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. వాహనాల పార్కింగ్‌కోసం మొత్తం 25 ఎకరాలు సేకరించి చదును చేస్తున్నారు. సూర్యాపేట మీదుగా పెద్దగట్టు జాతరకు వచ్చే భక్తుల వాహనాలు హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంక్ నుంచి రామకోటి తండాకు వెళ్లే మార్గంలో పార్కింగ్ ఏర్పాటు చేశారు. గరిడేపల్లి, పెన్‌పహాడ్ నుంచి దురాజ్‌పల్లి నుంచి వచ్చే భక్తుల వాహనాలను పాత కలెక్టరేట్ కార్యాలయం వెనుక కేటాయించిన స్థలంలో పార్కింగ్ కు ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే వీఐపీ వాహనాలను పెద్దగట్టు తూర్పు మెట్లకు ఎదురుగా ఉన్న స్థలంలో పార్కింగ్‌కు ఏర్పాటు చేశారు.

# మతిస్తిమితం కోల్పోయిన కెటిఆర్

ఎవరేం చేసినా మళ్లీ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రభుత్వం ఎలా నడస్తుందో చూస్తానని కెటిఆర్ అనడం సరైనది కాదు సూచించారు. ప్రభుత్వాన్ని ఎలా నడపాలో తమకు తెలుసన్నారు. 60 వేల కోట్లు ఉన్న అప్పులను 6 లక్షల కోట్లకు తీసుకెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర సమాజాన్ని మద్యానికి బానిసలుగా చేశారని చెప్పారు.తెలంగాణను క్యాసినో హబ్‌గా కెటిఆర్ మార్చా రని ఆరోపించారు. ఆధునిక హంగులతో విదేశాల్లో ఆడే క్యాసినో, జూదాలు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఫాంహౌస్‌లో జరగడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. కెటిఆర్ బావమరిది ఇంట్లో ఓ పార్టీలో కొకైన్ పట్టుబడిందని ఆయన గుర్తు చేశారు. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫాంహౌస్‌లో జరుగుతున్న అక్రమాలకు ముమ్మాటికీ బాధ్యుడు కెటిఆర్ అని ఆయన ఆరోపించారు. దొంగలకు లీజుకు ఇస్తే వాళ్ళు దొంగలే అవుతారన్నారు. ఇక పోలీసుల అండర్ కవర్ ఆపరేషన్‌లో భాగంగా పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫాంహౌస్ గుట్టు బయట పడిందన్నారు. కెసిఆర్ కుటుంబంలో నలుగురు వాళ్ల కోసం మాత్రమే పోరాటం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. బిఆర్ఎస్ హయంలో ఇచ్చిన పర్మిషన్‌తో రెండేళ్ల నుంచి ఈ పందెలు జరుగుతున్నాయన్నారు. పది మంది ఎమ్మెల్యేలు ఎందుకో పార్టీ ఫిరాయించారో ఇప్పటికైనా అర్థం చేసుకోవాలన్నారు. హీరో కావడానికి కెటిఆర్ జీరో పనులు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.

# ప్రధాని మోడీ అసలు బిసియే కాదు

హైదరాబాద్ : ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్‌వర్టెడ్ బీసీ అని ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని బీసీలో కలిపారని వ్యాఖ్యలు చేశారు. మోడీ కులం గురించి ఆషామాషీగా చెప్పడం లేదని.. అన్ని తెలుసుకునే ఆయన కులం గురించి మాట్లాడుతున్నానని అన్నారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన కులగణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణన నివేదికను తప్పు అంటూ మోడీ, కేడీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇకపోతే నేను ఆఖరి రెడ్డి సీఎంను అయినా.. ఫర్వాలేదు. మా నాయకుడు ఇచ్చిన మాట నిలబెట్టేందుకు క్రమక్షశిణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇది నా నిబద్ధత. కులగణన.. నా కోసం, నా పదవి కోసం చేయలేదు. త్యాగానికి సిద్ధపడే.. కులాల లెక్కలు పక్కాగా తేల్చాం అని స్పష్టం చేశారు. మా నాయకుడి ఆదర్శం నిలబెట్టేందుకు నేను కార్యకర్తగా మిగిలేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్వేగంగా అన్నారు.కొందరు ఆరోపిస్తున్నట్టు కులగణన సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగలేదన్నారు. ఇప్పుడు కులగణన సర్వేను తప్పు పడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారు. దేశం మొత్తం కూడా కులగణన సర్వే జరగాలని పార్లమెంట్‌లో మోదీని రాహుల్‌గాంధీ నిలదీశారని గుర్తు చేశారు. ఈ సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారు. నరేంద్రమోదీ పుట్టుకతో బీసీ కులస్థుడు కాదు. గుజరాత్ సీఎం అయ్యాక ఆయన కులాన్ని బీసీ జాబితాలో చేర్చుకున్నారు. సర్టిఫికెట్ ప్రకారం మాత్రమే మోదీ బీసీ వ్యక్తి.. ఆయన వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులం. కులగణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవచ్చు. అధికారిక లెక్కలు ఉంటే బీసీల రిజర్వేషన్లు పెంచాలని సుప్రీంకోర్టు కూడా చెప్పొచ్చున్నారు. కులగణన సర్వే రెండో విడత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఇంటి ముందు మేలుకొలుపు డప్పు కొట్టాలని బీసీ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా. సర్వేలో పాల్గొనకపోతే సామాజిక బహిష్కరణే శిక్ష' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణనకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. కేంద్రం జన గణనతో పాటు కులగణన చెయ్యాలి. అప్పుడు కేంద్ర లెక్కలు, మా ప్రభుత్వ లెక్కలను సరిపోల్చి చూద్దామని సవాల్ విసిరారు. కులగణన సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీష్‌లను బహిష్కరణ చెయ్యాలి.. బహిష్కరణ కోసం మీ సమక్షంలో తీర్మానం చేస్తున్నానని అన్నారు. ప్రభుత్వ సర్వే తప్పుల తడక అని బీఆర్ఎస్ చెప్పే ప్రయత్నం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనం కుల గణన విజయవంతంగా నిర్వహించడంతో ప్రధాని మోడీపై ఒత్తిడి వస్తుందనే భయంతో మన సర్వేను తప్పుడు సర్వే అని బీజేపీ వాళ్లు అంటున్నారని ఫైర్ అయ్యారు. సర్వేలో ఎక్కడ తప్పు ఉందో చెప్పాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులను బీసీలు నిలదీయాలని సూచించారు. బీఆర్ఎస్, బీజేపీ నేతల మాటలు వింటే బీసీలకు తీరని నష్టం జరుగుతోందన్నారు.

# అమెరికా, భారత్ ద్వైపాక్షిక బంధం బలోపేతం

అక్రమ వలసదారులకు దేశంలో ఉండే హక్కు రాదు. ఇది అంతర్జాతీయ సమస్య. ఏ దేశం అయినా తమ హోదాను పాటించాల్సి ఉంటుందని తెలిపారు. అమెరికాలో భారత రాయబార కార్యాలయాలను మరింత విస్తరించడానికి ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నారు. మరిన్ని భారత రాయబార కార్యాలయాల విషయంలో లాస్‌ఏంజెల్స్, బోస్టన్ నగరాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని ప్రధాని ప్రకటించారు. కాగా ప్రధాని మోదీతో పాటు ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కూడా పాల్గొన్నారు. అమెరికా పర్యటనకు విచ్చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆత్మీయ ఆతిథ్యమిచ్చారు. అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధంలో వీరిద్దరూ భేటీ అయ్యారు. ఈసందర్భంగా భారత ప్రధానికి ట్రంప్ ప్రత్యేక బహుమతి అందజేశారు. తాను స్వయంగా రాసిన 'అవర్ జర్నీ టుగెదర్' అనే పుస్తకాన్ని కానుకగా ఇచ్చారు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చోటుచేసుకున్న కీలక సందర్భాలు, ప్రధాన ఈవెంట్లతో కూడిన ఫొటోబుక్ ఇది. ఇందులో ప్రధాని మోదీ 2019 నాటి అమెరికా పర్యటనలో నిర్వహించిన 'హౌడీ మోదీ', ఆ తర్వాత 2020లో ట్రంప్ భారత్‌కు విచ్చేసినప్పుడు ఏర్పాటుచేసిన 'నమస్తే ట్రంప్' కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు కూడా ఉన్నాయి. ఈ పుస్తకంపై 'మిస్టర్ ప్రైమ్ మినిస్టర్, యూ ఆర్ గ్రేట్' అని రాసి ట్రంప్ సంతకం చేశారు. అనంతరం పుస్తకంలోని పేజీలను తిప్పుతూ వీరిద్దరూ ఉన్న ఫొటోలను మోదీకి ఆయన చూపించారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు మాట్లాడుతూ.. 'భారత ప్రధానికి ఆతిథ్యం ఇవ్వడం చాలా గౌరవంగా భావిస్తున్నా. చాలాకాలం నుంచి ఆయన నాకు గొప్ప స్నేహితుడు. మా మధ్య మంచి అనుబంధం ఉంది' అని కొనియాడారు. అటు మోదీ కూడా ఆయనపై ప్రశంసలు కురిపించారు. 'అమెరికా అధ్యక్షుడి నుంచి నేను నేర్చుకున్నది ఏంటంటే.. ఆయన దేశ ప్రయోజనాలకు అత్యున్నత ప్రాధాన్యమిస్తారు. ఇది అభినందించదగ్గ విషయం. ఆయన లాగే నేను కూడా భారత ప్రయోజనాలకే అధిక ప్రాముఖ్యతనిస్తా' అని భారత ప్రధాని తెలిపారు. ట్రంప్‌తో భేటీ సందర్భంగా మోదీ పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. అనంతరం వీరిద్దరూ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఇరు దేశాల పరస్పర వాణిజ్య, రక్షణబంధం బలోపేతానికి కట్టుబడి ఉన్నట్లు దేశాధినేతలు తెలిపారు. అమెరికా పర్యటనను ముగించుకొని ప్రధాని మోదీ భారత్‌కు తిరుగుపయనమయ్యారు. భారత ప్రధాని మోదీని అద్భుతమైన నాయకత్వం ఉన్న వ్యక్తిగా ట్రంప్ అభివర్ణించారు. ఈ క్రమంలో భారత్‌కు మోదీ లాంటి నాయకుడు ఉండటం గర్వ కారణమని తెలిపారు. చాలా ఏళ్లుగా మోదీ తనకు గొప్ప స్నేహితుడన్న ట్రంప్.. ఆయనను కలవడం గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. భారత్‌తో మా స్నేహబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగుతుందన్నారు. త్వరలో భారత్‌తో ఒక భారీ వాణిజ్య ఒప్పందం జరగనుందని, భారత్, అమెరికా కలిసి పనిచేస్తే, ప్రపంచం ఒక గొప్ప శక్తిగా మారుతుందని వెల్లడించారు ట్రంప్. ఈ సందర్భంగా ట్రంప్ ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగించడానికి తన కృషి కొనసాగిస్తున్నట్లు తెలిపారు. తాను శాంతి కోసం పనిచేస్తున్నానని, గత పాలకుల కారణంగా అమెరికా పాలన గాడి తప్పిందన్నారు. ఇప్పుడు అమెరికాను తిరిగి గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నానని ట్రంప్ అన్నారు.

# సుంకాలపై వెనక్కి తగ్గేది లేదు

వాషింగ్టన్ : ప్రస్తుతం మేము రెసిప్రోకల్ నేషన్ అంటే ఎదుటి దేశం ఎలా స్పందిస్తే.. అలానే ప్రతిస్పందించే దేశం.అన్నారు. భారత్ లేదా మరే దేశమైనా సరే.. మాపై తక్కువ పన్నులు విధిస్తే.. మేము కూడా అలానే టారిఫ్‌లు వేస్తాము. భారత్ మాపై ఎంత శాతం పన్ను విధిస్తే.. మేమూ అంతే ఛార్జి చేస్తాము. వారి సుంకాలు ఎంత ఎక్కువన్నది ఇక మా సమస్య కాదు. నా తొలివిడత పాలనలో అధిక టారిఫ్‌లపై చర్చించాము. కానీ, ఎలాంటి రాయితీలు పొందలేకపోయాం. అందుకే మేము తేలికైన మార్గాన్ని ఎంచుకొన్నాం. వారెంత విధిస్తే.. మేము అంతే ఛార్జి చేస్తాం. అమెరికా ప్రజల కోసం ఇదే సరైన చర్య అని అన్నారు. మాకు ఐరోపా అత్యంత సమస్యాత్మకం. ఎవరూ కనీవినీ ఎరుగని స్థాయిలో మాపై పన్నులు విధిస్తున్నారు. వారు చాలా విషయాల్లో అడ్వాంటేజ్ తీసుకొంటున్నారు. ఆ చర్యలతో మేము ఏమాత్రం సంతృప్తిగా లేము. ఇక చైనా విషయం మరింత భయంకరం. నేను అధికారంలోకి రాక ముందు కనీసం 10శాతం కూడా పన్ను విధించేవారు కాదు. నేను తొలిసారి పగ్గాలు చేపట్టినప్పుడు వారి నుంచి వందల బిలియన్ డాలర్లు పన్నుల రూపంలో వసూలు చేశాం. మేము సరిగ్గా ఎలా చేయాలో అలానే చేశాము' అని ట్రంప్ వివరించారు. మోదీ-ట్రంప్ పలు అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. 2030 నాటికి ఇరు దేశాల వాణిజ్యం 500 బిలియన్ డాలర్ల దాటించే లక్ష్యంతో మిషన్-500ను ప్రకటించారు. ఇక మోదీ పర్యటన రోజే పరస్పర టారిఫ్‌ల విషయాన్ని ట్రంప్ ముందుగానే తెరపైకి తెచ్చి బలమైన సంకేతాలు పంపారు. 'మూడు అద్భుతమైన వారాలు. ఇప్పటివరకు అత్యుత్తమైనవి కావచ్చు. కానీ, 'నేడు మాత్రం అత్యంత ముఖ్యమైంది. రెసిప్రోకల్ టారిఫ్స్' అంటూ నర్మగర్భ వ్యాఖ్యలను పోస్టు చేశారు. మోదీతో భేటీకి కొద్ది గంటల ముందే.. అన్ని దేశాలపై పరస్పర సుంకాలను అమలు చేస్తూ.. ఫైల్‌పై సంతకం చేశారు.

# అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం

దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. 'రాష్ట్రంలో మార్పు రాలేదు... మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే.. పరిపాలన మాత్రం అలానే ఉందని అన్నారు. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గేలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేటట్టు బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. హైదరాబాద్‌లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రం పీఆర్సీ ప్రకటించినా రాష్టంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. రాబోయే రోజైల్లో కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడేరుగు ఉన్న స్కూళ్లకు రంగులు వేయలేని పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ దెబ్బతీశాయని దుయ్యబట్టారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్, కరీంనగర్ యూరియా ఫ్యాక్టరీ, ఎన్‌టీపీసీలో విద్యుత్ ఉత్పత్తి అంతా బీజేపీ హయాం లోనే జరిగిందని తెలిపారు. రైతులకు సబ్సిడీతో ఎరువులు అందిస్తున్నది మోడీ ప్రభుత్వమని స్పష్టం చేశారు. ల్గ÷తులకు గిట్టుబాటు ధర కల్పించింది మోడీ అని అన్నారు. 2014లో మోడీ ప్రధాని కాక ముందు 3 వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేస్తే ఇప్పుడు 26 వేల కోట్లతో తెలంగాణ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. 'కేంద్రం ఏం చేసింది అంటూ మాట్లాడుతున్నారు. కేసీఆర్, రేవంత్ కలిసి వస్తే రండి. పదేళ్ళలో మోడీ ప్రభుత్వం ఏం చేసిందో చూపిస్తాం. గ్రామ పంచాయితీలకు రాష్టం నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హరీష్ రావు, కేటీఆర్ కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా' అంటూ సవాల్ విసిరారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి ప్రధాని మోడీ వస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని మండిపడ్డారు. రాబోవు అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా మాత్రమే వస్తుందన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమన్నారు. తెలంగాణలో అధికారంలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే అంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మీడియాకి వివరించారు. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తే కాంగ్రెస్ అరాచకాలను మండలిలో ప్రస్తావించి ఎండగడతాం అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పాటు పడతారని అన్నారు. మీడియా సమావేశంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారు, ఓ౹అ అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్కా కొమురయ్య, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, రాజేశ్వర్ రావు దేశ్ పాండే, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. కాగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన కీలక ఘట్టం నిన్నటితో ముగిసింది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పక్రియలో నామినేషన్ల ఉపసంహారణ ఘట్టం ముగిసింది. ఈ నెల 27న పోలింగ్ జరగనున్నది. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు. ఇక ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్, బీజేపీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

# అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం

మీ వద్దకే నియామక పత్రాలు వచ్చాయని సభ్యులతో మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కొత్తగా నియామకమైన ఆర్‌టిఏ సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని అభివృద్ధిని ప్రజల సౌకర్యార్థం రవాణా సేవల్లో వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రవాణా శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలు ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమాలు తదితర అంశాలను స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ వివరించారు. రవాణా శాఖ విధులు మోటారు వాహనాల చట్టం రిజిస్ట్రేషన్ ,పన్ను వసూలు , లైసెన్స్ ,ఫిట్నెస్ , తనిఖీలు ,రోడ్ సేఫ్టీ ,పొల్యూషన్ కంట్రోల్ , మీ సేవా యాప్ ,ఆర్టీఏ ఎం వాలెట్ , నవంబర్ 16 నుండి అమలు చేస్తున్న ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ ,వెహికిల్ స్క్రాప్ పాలసీ గా మార్పు ,ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్స్ , వాహనాల ట్రాకింగ్ పరికరాలు , ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ , తెలంగాణ ఏర్పడిన తరువాత మొదటిసారి రవాణా శాఖకు లోగో ఏర్పాటు ,రోడ్డు భద్రత రవాణా శాఖ మొదటి ప్రాధానత్య తదితర అంశాలను ఖిం నాన్ అఫిసియో సభ్యులకు వివరించారు. గతంలో రోడ్ సేఫ్టీ వీక్ ఉండేదని దానిని నెల రోజుల పాటు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలులో భాగంగా నెల రోజుల పాటు ప్రతి జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారి యూనిసెఫ్ సహకారంతో నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో గవర్నర్ చేతుల మీదుగా చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ప్రారంభించారు. రోడ్డు సేఫ్టీ మీద మీ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ౹ల్లాలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ,రవాణా శాఖ అధికారి సభ్య కార్యదర్శి గా ఖిం మెంబెర్స్ సభ్యులుగా ఉంటారని తెలిపారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు నిత్యం ప్రజలతో మమేకమవుతూ రోడ్డు భద్రత లో భాగంగా ప్రయాణికుల ప్రయోజనం చేకూర్చడానికి ప్రమాదాలు తగ్గించడానికి రోడ్డు భద్రత చొరవలు ప్రజా రవాణా సేవలను మెరుగుపరచడం కోసం పని చేయాలి. పర్యావరణ అనుకూల రవాణా ప్రోత్సహించడం సుస్థిర రవాణా పద్ధతులు పర్యావరణ సమస్యల పై తమ అభిప్రాయాలు తెలియజేస్తారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజకీయాల్లో ఏదైనా బాధ్యత వచ్చినప్పుడు ప్రజలు జ్ఞాపకం ఉంచుకునేలా పని చేయాలని సూచించారు. రవాణా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ పార్క్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. 63 రవాణా శాఖ కార్యాలయాల్లో 31 కార్యాలయాలకు భవనాలు కట్టాల్సి ఉందని ,8 ప్రాంతాల్లో రవాణా శాఖ కార్యాలయాలకు స్థలాలు ఉన్నాయని ఇతర కార్యాలయాల్లో స్థలాల కోసం జిల్లా కలెక్టర్ ,స్థానిక శాసన సభ్యులతో సమన్వయం చేసుకుంటూ ల్యాండ్ కేటాయించేలా చొరవ తీసుకోవాలని సూచించారు. సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని పెంచేలా పని చేయాలన్నారు. వారానికి రెండు స్కూల్ లలో ట్రాఫిక్ అవేర్నెస్ పై అవగాహన కల్పించాలని సూచించారు. రవాణా శాఖ అధికారులతో సత్సంబంధాలు కొనసాగించాలన్నారు.రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని మొదట హాస్పిటల్ కి తీసుకెళ్లిన వారికి ఇచ్చే 5 వేల పారితోషికం వారికి అందేవిధంగా చొరవ తీసుకోవాలి. మీరు మంచి పేరు తెచ్చుకోవాలి సంస్థ కు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ , జెటిసి లు శివ లింగయ్య , చంద్రశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ స్కూళ్ల పనులను వేగంగా పూర్తి చేయాలి

ప్రతిపాదిత స్థలాలు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు అనువుగా ఉన్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. అనువైన స్థలం లేని చోట ప్రత్యామ్నాయ స్థలాన్ని సేకరించాలని సూచించారు. కలెక్టర్లు ఫీల్డ్ విజిట్ చేసి వీలైనంత త్వరగా స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి స్థలాల గుర్తింపు ప్రక్రియకు సంబంధించి వారం రోజుల్లో రిపోర్ట్ అందించాలని చెప్పారు. ఇప్పటికే స్థల సేకరణ జరిగిన నియోజకవర్గాల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెండేళ్లలో 105 నియోజకవర్గాల్లో అన్ని రకాల మౌలిక వసతులతో వందశాతం పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో ఆ స్థాయి ప్రమాణాలతో సరైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ప్లే గ్రౌండ్, అకాడమిక్ బ్లాక్, ఇతర సౌకర్యాలను భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. యూనివర్సిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముగిసిన స్పష్టం చేశారు.

# సీమాంతర ఉగ్రవాదంపై ఏకపక్ష నిర్ణయం

ఇస్లామాబాద్ : ట్రంప్,మోడీ విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో సీమాంతర ఉగ్రవాదానికి తన భూభాగం వాడుకోకుండా పాక్ చూసుకోవాలని పేర్కొన్నారు. దీనికి పాక్ విదేశాంగ శాఖ ఇది పూర్తిగా ఏకపక్షంగా ఉందని ఆరోపించింది. ముంబై దాడుల కుట్రదారు తహపూర్ రాణా అప్పగింతకు ట్రంప్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ' తహవూర్ రాణా అప్పగింతకు నా కార్యవర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రపంచంలో అత్యంత భయంకరమైన వ్యక్తుల్లో ఒకడైన అతడు భారత్‌లో విచారణ ఎదుర్కోవాలి 'అని ట్రంప్ పేర్కొన్నారు. ఆ తర్వాత సంయుక్త ప్రకటనలో తప్పుపట్టారు. దీనిపై ఇస్లామాబాద్ లోని పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి స్పందించారు. భారత్ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదాన్ని విస్మరించారంటూ ఆరోపించారు. ' ఇది పూర్తిగా ఏకపక్షం. తప్పుదోవ పచ్చించేది. దౌత్య నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. పాక్ త్యాగాలను లెక్కలోకి తీసుకోకుండానే దీనిలో చేర్చారు. ఇలాంటివి భారత ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదాన్ని ఏమాత్రం కప్పిపెట్టలేవు. ' అని పాక్ ప్రతినిధి ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో రక్షణ పరంగా భారత్‌కు టెక్నాలజీ , ఆయుధాల సరఫరాపై కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ప్రాంతీయ సమతుల్యతను దెబ్బతీస్తాయని పేర్కొన్నారు.న భారత్‌కు ఎఫ్ 35 విమానాలు సహా పలు ఆయుధాలు విక్రయించేందుకు ట్రంప్ ఆసక్తిని ప్రకటించిన సంగతి తెలిసిందే.

# రైతులకు కేంద్రం శుభవార్త

అనంతరం భాగల్పూర్‌లో ఏర్పాటు చేసే సభలో పాల్గొని మోడీ ప్రసంగిస్తారు. పీఎం కిసాన్ నిధుల కోసం ఎదురు చూస్తోన్న రైతులకు ఇది ఒక శుభవార్త అనే చెప్పాలి. కాగా, దేశంలో చిన్న, సన్నకారు రైతులకు ఆర్థిక సహాయం చేయడం కోసం 2019లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని ప్రారంభించింది. ఈ స్కీమ్ కింద అర్హులైన ప్రతి రైతుకు రూ.2 వేల చొప్పున మొత్తం మూడు విడతల్లో ఏడాదికి రూ.6 ఆర్థిక సహాయం అందజేస్తోంది. ప్రత్యక్ష నగదు బదిలీ పద్దతిలో రైతులకు ఖాతాల్లో కేంద్రం నిధులు జమ చేస్తోంది. ఇందులో భాగంగానే.. 2024, అక్టోబర్ 5న 18వ విడత పీఎం కిసాన్ నిధులను రైతుల అకౌంట్లో జమ చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 24న 19 విడత నిధులను రైతుల అకౌంట్లలో వేయనుంది.

# వేలకోట్లు ఎగవేస్తున్న వారి నుంచి రికవరీ చేశారా

అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సామాన్యుల పట్ల వ్యవహరిస్తున్న తీరు కారణంగా ప్రజల్లో ఆగ్రహం రాగలదన్నారు. ఇలాంటి చర్యలు సరికావని బ్యాంకర్లకు ఆయన చురకలంటించారు. రుణం తీర్చలేదని రైతు ఇంటి గేటును బ్యాంకర్లు తీసుకెళ్లినట్లు పేపర్లో చూశానని ఆయన పేర్కొన్నారు. అయితే మరి వేలకోట్లు రూపాయిలు బ్యాంకుల్లో అప్పుగా తీసుకొని.. ఆ రుణాన్ని చెల్లించని వారిని ఏం చేస్తున్నారని ప్రజలు తమను నిలదీస్తున్నారని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. అలాంటి వారి వద్ద నుంచి నగదును ఎందుకు రికవరీ చేయలేక పోతున్నారని ఈ వేదిక మీద నుంచి బ్యాంకర్లను సూటిగా తుమ్మల ప్రశ్నించారు. బ్యాంకింగ్ రంగం.. వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే బ్యాంకులకు వచ్చే రైతులను గౌరవించాలని బ్యాంకర్లను ఆయన కోరారు.రైతలంటే అడుక్కునే వారు.. బ్యాంకులంటే ఇచ్చే వారు అనే భావనతో ఉండ వద్దని బ్యాంకర్లకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. రైతులంటే ఈ వ్యవస్థను రక్షించేవారని మంత్రి తుమ్మల అభివర్ణించారు. అయినా రైతులకు బ్యాంకులు ఇచ్చిన లోన్ ఎంత.. అందులో వారు ఎగ్గొట్టింది ఎంత శాతమని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. బ్యాంకులు ఇచ్చిన వ్యవసాయేతర రుణం ఎంత వాళ్లు ఎగ్గొట్టింది ఎంత ఒక్కసారి పరిశీలన చేసుకోవాలని బ్యాంకర్లకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వ్యవసాయ రంగ అభివృద్ధికి బ్యాంకర్లు మరింత సహకరించాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల అన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో మేళాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- వార్డ్ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి
- రాబోయే వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు
- వంద శాతం ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ వసూలు చేయాలి
- పెద్దపల్లి పురపాలక భవనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఎల్.ఆర్.ఎస్, ట్రేడ్ లైసెన్స్ , వివిధ మేళాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని పురపాలక భవనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పురపాలక భాగంలోని ప్రతి సెక్షన్ ను కలెక్టర్ పరిశీలించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్.ఆర్.ఎస్, ట్రేడ్ లైసెన్స్ మేళాలను కలెక్టర్ సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో 100 శాతం ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్స్ వసూలు పూర్తి చేయాలని అన్నారు. వార్డు అధికారులు మున్సిపల్ చట్టాల పై అవగాహన పెంచుకోవాలని క్షేత్ర స్థాయిలో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ప్రజలకు త్రాగు నీటి ఇబ్బందులు లేకుండా మందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మేనేజర్ శివప్రసాద్, ఏ ఈ సతీష్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి, ఫిబ్రవరి 14, (ది క్రైమ్ న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దిశా నిర్దేశం చేశారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని శుక్రవారం ధర్మపురి పట్టణంలోని స్థానిక బ్రాహ్మణ సంఘంలో పట్టభద్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపు పై పార్టీ నాయకులకు కార్యకర్తలకు లక్ష్మణ్ కుమార్ దిశనిర్దేశం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి మన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని, ఎమ్మెల్సీ పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ధర్మపురి నియోజకవర్గ పట్టబద్రులు కాంగ్రెస్ పార్టీ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. మన ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలం లోపే దాదాపు 56 వేల నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించింది సీఎం రేవంత్ రెడ్డి అని మన కాంగ్రెస్ ప్రభుత్వమని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండే ప్రభుత్వమని, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఇంటింటికి గడప గడపకు వెళ్లి పట్టభద్రులను కలిసి మన ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో నాకోసం ఎలా అయితే కష్టపడ్డారో అదే విధంగా ఈరోజు ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కోసం మనందరం కష్టపడి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను నాయకులను ఆయన కోరుతున్నామన్నారు. నరేందర్ రెడ్డి అంటే ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి విద్యా పట్ల ఉద్యోగాల పట్ల అనుభవం ఉన్న వ్యక్తి అని, కరీంనగర్ అదిలాబాద్ నిజాంబాద్ మెదక్ పట్టభద్రులు అందరూ మీ మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డి కి వేసి వారిని భారీ మేజారిటీతో గెలిపించాలని కోరుతున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఊసురు పోసుకుంటున్న కాంగ్రెస్ సర్కారు

- రాష్ట్రాన్ని నాశనం చేసిన కాంగ్రెస్‌కు ఓట్లడిగే అర్హత లేదు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాలను గెలుస్తాం
- బిజెపి అసెంబ్లీ డిప్యూటి ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఆచరణ సాధ్యంకానీ హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఘోరంగా మోసం చేసిందని భారతీయ జనతా పార్టీ ఆదిలాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ డిప్యూటి ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ ధ్వజమెత్తారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం సిరి ఫంక్షన్ హాల్లో జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సన్నాహక సమావేశానికి హాజరైన పాయల్ శంకర్ మాట్లాడుతూ, తెలంగాణా రాష్ట్రంలో జరగబోయే మూడు ఎమ్మెల్సీ స్థానాలను బిజెపి కైవసం చేసుకోనుందని ధీమా వ్యక్తం చేశారు. మూడు నియోజకవర్గాల్లోని ఉపాధ్యాయ, పట్టాభద్రుల ఓటర్లు బిజెపి అభ్యర్థులకు ఏకగ్రీవంగా ఓట్లు వేయడానికి సిద్దంగా ఉన్నారన్నారు. కరింనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు మల్క కొమురయ్య, పట్టాభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయబావుటా ఎగురవేయ బోతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ సర్కారు వివక్ష కొనసాగుతున్నదన్న ఆయన ఉద్యోగులు ఏమి పాపం చేశారని జీతాలు ఇవ్వకుండా, ప్రమోషన్లు, బదిలీలు చేపట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం పదవి విరమణ పొందిన ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లించలేని దురావస్థలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూరుకుపోయిందని నిస్సహాయత వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యల పక్షాన కేవలం బిజెపి కార్యకర్తలు మాత్రమే ఉద్యమాలు చేపట్టారని, అది గిట్టని కాంగ్రెస్ సర్కారు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి జైళ్ళకు పంపిందని గుర్తు చేశారు. మార్పుకోసం కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని మరింత సర్వనాశనం చేశారే తప్పితే లాభం లేదని విమర్శించారు. బిఆర్ఎస్ పాలనకు కాంగ్రెస్ పరిపాలనకు పెద్దగా తేడా లేదని శంకర్ ఆరోపించారు. 14నెలల క్రితం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల సంగతేంటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీశారు. ప్రభుత్వ అసమర్థతను వెల్లడించే అవకాశం ఎన్నికల రూపంలో వచ్చిందని, ఉపాధ్యాయ, పట్టాభద్రులంతా బిజెపికి ఓటు వేసి భారీ మెజారిటీతో విజయాన్ని అందించాలని కోరారు. ఈ సమావేశంలో టీచర్స్ ఎమ్మెల్సీ జిల్లా ఇంచార్జీ అల్లాపురి శ్రీనివాస్, పట్టాభద్రుల ఎమ్మెల్సీ జిల్ల ఇంచార్జీ సురభి నవీన్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, నాయకులు కందుల సంధ్యరాణి, కోమల్ల ఆంజనేయులు, ఆరుముళ్ళ పోషం, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, శిలివేరు ఓదెలు, వెళ్ళంపల్లి శ్రీనివాసరావు, అక్కెపల్లి క్రాంతి కుమార్, బెజ్జంకి దిలీప్ కుమార్, జంగ చక్రధర్ రెడ్డి, రాజం కొమురయ్య, శివంగారి సతీష్, పెంజర్ల రాకేష్, అమరగాని ప్రదీప్ కుమార్, మొలుగూరి రాజవీరు, మోర మనోహర్, ఎండి ఫహీం, పెండ్యాల కుమార్, భూషనవేణ శ్రీనివాస్ గౌడ్, ఉప్పు కిరణ్, కాసనగొట్టు విజయ్, పెండ్యాల కరుణాకర్, రెడపాక క్రిష్ణ, కందుల శ్రీనివాస్, వేల్పుల రమేష్, గాదాసి సతీష్, బండ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.



# అంత్యక్రియలకు ఆర్థికసాయం



**కూకట్ పల్లి ఫిబ్రవరి 14 (ది క్రైమ్ న్యూస్):** కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని ఇంద్రహిల్స్ లో నివసించే వెంకటయ్య(61) అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వెంకట్ నాయక్, పి.వెంకటేష్, రమేష్, కాంతారావు, రంజిత్, నిరంజన్, శ్రీనివాస్, అంజి, కాలనీ వాసులు తదితరులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# నూతన తాహసీల్దార్‌ను సన్మానించిన రత్నాపూర్ గ్రామస్తులు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 14:** రామగిరి తహసీల్దార్ పి. సుమన్ ను శుక్రవారం రత్నాపూర్ గ్రామస్తులు సన్మానించారు. ఆయన ఇటీవల ముత్తారం మండలం నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు. శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు, మాజీ ఎంపీటీసీ ధర్మల రాజసంపత్,మండల బిజెపీ అధ్యక్షులు కొండు లక్ష్మణ్, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు బాద్రాపు ప్రశాంత్, మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి సురేష్, బొంగురాల రవి, గెల్లుచేమంతి కృష్ణ, రైతు నాయకులు బర్ల వెంకన్న, భద్రపు కృష్ణమూర్తి,కొప్పుల రవీందర్ రావు, మండల శంకర్, దాసరి మల్లన్న, జక్కుల సది, సాగర్ల తిరుపతి, మండలి శీను, ఎరుకలి బక్కయ్య,మెడగొండ మధుకర్,ఖండే కొమురయ్య, ఖండే ఓదేలు, తోగరుశ్రీహరి స్వామి,శ్రీనివాస్,జక్కుల శివ, నార్ల వినోద్,బెజ్జల చిన్న రమేష్,కొవ్వూరి బక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముకుంద జువెలరీ వైభవవంతమైన డిజైన్లు, నాణ్యమైన బంగారు మరియు వెండి ఆభరణాలకు పేరుగాంచిన సంస్థ

**- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద..**





**కుత్బుల్లపూర్ ఫిబ్రవరి ,14 (ది క్రైమ్ న్యూస్):** ఈ రోజు 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అంగడిపేటలో ప్రఖ్యాత ఆభరణాల సంస్థ ముకుంద జువెలరీ వారి కొత్త షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “ముకుంద జువెలరీ తన నాణ్యతా ప్రమాణాలతో వినియోగదారులకు విశ్వసనీయ సేవలు అందించి వారి మన్ననలు పొందాలని, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుంటా సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, కాలే నాగేష్, ఎల్లా గౌడ్, బాల మల్లేష్, కాలే గణేష్, పులి మహేష్, కె. జి. విధ్యాధర్ గౌడ్, ముకుంద జువెలరీ యజమాన్యం ఏం.డి. నరసింహారెడ్డి, కృష్ణ, నికితసిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.

# వరుస చోరీలకు పాల్పడుతున్న కాపర్ వైర్ దొంగల అరెస్ట్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 14:** గత కొద్ది రోజులుగా మండలంలోని బేగంపేట్, ఆదివారం పేట, సుందిళ్ల, ముస్త్యాల, మంథని మండలం, అంతర్గాం మండలంలో ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ వైర్ ఎత్తుకెళ్లిన దొంగలను అరెస్టు చేయడం జరిగింది. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన మోటం దేవేందర్, మోటం అజయ్, మోటం రాంబాబు, సజ్జ శిరీష ఒక ముఠాగా ఏర్పడి ట్రాన్స్ఫార్మర్ల నుంచి కాపర్ వైర్ దొంగలించి అమ్మడం మొదలుపెట్టారు. సుమారు తొమ్మిది ట్రాన్స్ఫార్మర్ నుండి కాపర్ వైర్ చోరీకి గురయింది. దుంగిలించిన కాపర్ వైర్ ను అమ్మడానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలానికి చెందిన గంగాధర్, రాములు లను, సంప్రదించి కాపర్ వైర్ అమ్ముతుండగా ముందస్తు సమాచారం మేరకు ఎస్సై చంద్రకుమార్ తన సిబ్బందితో మోటం దేవేందర్ ఇంటి వద్ద పట్టుకొని ఆరుగురు వ్యక్తులను ఆదుపులోకి తీసుకోవడం జరిగింది. వీరి వద్ద నుండి 35 కిలోల కాపర్ వైర్, రెండు బైకులను స్వాధీనం చేసుకుని రిమాండ్ చేయడం జరిగింది.

# సంపాదకీయం

## జనాభాకు తగ్గట్లుగా వస్తూత్పత్తి ఏదీ ?

ద్రవ్యోల్బణం అరికట్టడానికి...దిగుమతులపై సుంకాలు తగ్గేలా చేయడానికి ముందుగా మన విదేశాంగ విధానం సమీక్షించుకోవాలి. దేశంలో వస్తూత్పత్తి పెరిగేలా చేడకోవడంలో మనం చైనా నుంచి నేర్చుకోవాలి. వియత్నాం,క్యూబా, కొరియా లాంటి దేశాలు కూడా ప్రపంచంతో పోటీపడగలిగేలా వస్తూత్పత్తిలో ముందుకు సాగుతున్నాయి. ఇప్పటికీ మనం ఎలక్ట్రానిక్ గూడ్స్ విషయంలో ప్రపంచ దేశాలపైనే ఆధారపడి ఉన్నాం. గూగుల్ సిఇవో, మైక్రోసాఫ్ట్ సిఇవోలు మనవారే ఉన్నా..ఈ రంగంలో మనం అంతగా రాణించడం లేదు. దేశీయంగా మన ఉత్పత్తులను పెంచుకుని మనం సుంకాలు విధించే స్థితిలో ఉంటే..అవి ప్రపంచ దేశాలకు అవసరమైతే మన డిమాండ్ పెరుగుతుంది. మేకిన్ ఇండియా, ఓకల్ ఫర్ లోకల్ వంటి నినాదాలు క్షేత్రస్థాయికి వెళ్లడం లేదు. దేశంలో మానవనరులు విపరీతంగా ఉన్నాయి. జనాభా 140 కోట్లు దాటి చైనాను మించి పోయాం. చైనా లాగా వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో మనం ముందుకు పోవాలి. అందుకు అనుగుణంగా నిర్ణయాలు, ప్రోత్సాహకాలు అసవరం. మనదగ్గర పండే పంటలకు గిట్టుబాటు ధరలతో పాటు, ఎగుమతులు చేసుకునేలా సరళీకరణ విధానాలు రావాలి. అప్పుడే బియ్యం, మిర్చి, పత్తి వంటివి ఎగుమతి కాగలవు. అలా మన వస్తువులకు సుంకాలను మనమే విధించగలం. ఇప్పుడు అమెరికా సుంకాలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మనకు అవసరమున్న వస్తువులనే దిగుమతి చేసుకుంటే సుంకాల బాధతో పాటు, విదేశీమారకం బాధ తప్పుతుంది. కానీ దేశంలో ఇన్నేళ్లయినా ఈ విషయంలో మనం స్పష్టతతో లేమా అన్న అనుమానం కలుగుతోంది. అందుకే విదేశాలు ముఖ్యంగా అమెరికా లాంటి దేశాలు తీసుకునే నిర్ణయాలతో మన ఆర్థిక వ్యవస్థ, మార్కెట్లు ఒడిదుడుకులకు గురవుతున్నాం. చైనాలో అలాంటి పరిస్థితి మాత్రం కానరావడం లేదు. అందుకే అమెరికా అధ్యక్షుడిగా గెలిచిన డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో మన దేశంలోని సామాన్యులందరిపై ప్రభావం పడుతున్నది. సుంకాలు పెంచుతామని హెచ్చరించారు. ఇటీవల ట్రంప్ తీసుకున్న పలు నిర్ణయాలతో డాలర్ క్రమంగాబలపడుతున్నది.అదే క్రమంలో మన రూపాయి మరింత బలహీన పడుతోంది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియా నుంచి వేల కోట్లను యూఎస్‌కు తరలించుకుపోతుండడంతో మన స్టాక్‌మార్కెట్లు కుదేలవుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్రమంగా పతనమై.. మనం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువుల రేట్లు పెరుగు తున్నాయి. దీంతో విదేశీ మరకాల నిల్వలు క్రమంగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా చమురు ధరలు పెరగడం వల్ల నిత్యావసరాల రేట్లు పైకి ఎగబాకుతున్నాయి. ఇలాంటి గందరగోళ పరిస్థితుల్లో ఇన్వెస్టర్లు గోల్డ్ వైపు చూస్తుండడంతో వాటి రేట్లు సైతం అనూహ్యంగా అందనంతగా పెరుగుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే త్వరలోనే డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ.100కు, గోల్డ్‌రేట్‌రూ.లక్షకు చేరుతుందని.. దీని వల్ల మనదేశంలోని సామాన్యులపై మరింత భారం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే బంగారం ధరలు చుక్కలు చూపుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రోజురోజుకూ పతన మవుతున్నది. ఇటీవలి కాలంలో వేగంగా పడిపోతున్న రూపాయి మారకం విలువ ఫిబ్రవరి 5న 87.38 ఆల్ టైమ్ కనిష్టానికి చేరింది. గతేడాది నవంబర్6న అమెరికా ఎన్నికల్లో ట్రంప్‌విజయం సాధించడంతో డాలర్ బలపడ్తూ వస్తున్నది. ఇది రూపాయి విలువపై ప్రభావం చూపుతున్నది. నవంబర్ 5న డాలర్‌తో పోలిస్తే రూ.84.16 గా ఉన్న రూపాయి విలువ క్రమంగా తగ్గుతూ డిసెంబర్19న 85 మార్క్ చేరింది. ట్రంప్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించాక దూకుడుగా తీసుకుంటున్న పలు నిర్ణయాలతో కేవలం నెలన్నర వ్యవధిలో డాలర్‌విలువ 2 రూపాయల మేర పెరిగింది. ఇటీవల ట్రంప్.. కెనడా, మెక్సికో దేశాల వస్తువులపై 25 శాతం, చైనా వస్తువులపై 10 శాతం దిగుమతి సుంకం విధించారు. దీంతో అంతర్జాతీయంగా సంక్షోభ పరిస్థితులు నెలకొని డాలర్ బలపడుతుండగా, డాలర్‌పైనే ఎక్కువగా ఆధారపడి ఉన్న ఆసియా కరెన్సీలు పతనం అవుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ రాణిస్తుండడం, అక్కడ బాండ్లపై మంచి రిటర్న్ వస్తుండటంతో మన దగ్గర విదేశీ పెట్టుబడులు వెనక్కి వెళ్తున్నాయి. మన స్టాక్ మార్కెట్లో విదేశీ ఇన్వెస్టర్లు జనవరి నుంచి ఇప్పటివరకు రూ.68,441 కోట్లకు పైగా వెనక్కి పట్టుకు పోయారు. దీని వల్ల స్టాక్ మార్కెట్లు కుదేలవుతూ లక్షల కోట్ల మేర ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోతోంది. డాలర్లకు డిమాండ్ పెరిగి, రూపాయి బలహీనపడుతోంది. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు దారుణంగా పెరిగిపోతున్నాయి. దీంతో దిగుమతులు ఖరీదవుతున్నాయి. మరోపక్క ద్రవ్యోల్బణం పెరగడంతో కార్పొరేట్ సంస్థల ఆదాయాలు, లాభాలు తగ్గుతున్నాయి. ఆర్థిక కార్యకలాపాలు మందగించి, ఉద్యోగాల్లో కోత, సరకుల సరఫరా తగ్గడం వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. అటు విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు, ఖర్చుల మొత్తం పెరిగి తల్లిదండ్రులు తల పట్టుకుంటున్నారు. ద్రవ్యోల్బణం పెరగడం, ప్రజల కొనుగోలు శక్తి క్షీణించడంతో మున్ముందు నిత్యావసరాల ధరలు మరింత పెరుగుతాయనే భయాందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో దేశీయంగా మానవవనులను ఉపయోగించుకోవాలి. ఏదో ఒకపనిద్వారా ప్రపంచానికి అవసరమైన వస్తువుల ఉత్పత్తిపై దృష్టి సారించాలి. దీంతో నిరుద్యోగం నిర్మూలించడంతో పాటు, వస్తూత్పత్తి పెరిగి, అంతర్జాతీయ మార్కెట్‌లో నిలదొక్కుకోగలం.

# నేడు సంత్ సేవాలాల్ జయంతి



### గిరిజనుల ఆరాధ్యంగా వెలుగొందిన మహానుభావుడు

అనంతపురం : భారతగడ్డపై పలు సందర్భాల్లో కారణ జన్ములు అనేకులు జన్మించారు. అలాంటి వారిలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఒకరు. సేవాలాల్ బంజారాల ఆరాధ్య దైవంగా నిలిచాడు. 1739 ఫిబ్రవరి 15న అనంతపూర్ జిల్లా రాంజీనాయక్ తండాలో భీమా నాయక్, ధర్మిణి భాయి దంపతులకు జన్మించాడు. చిన్నతనం నుంచే ఆయనలో సేవాగుణం ఉండేది. ఆవులు కాయడానికి వెళ్ళేటప్పుడు తల్లి కట్టియిచ్చిన సద్దిని తాను తినకుండా ఆకలితో ఉన్నవాళ్లకు పెట్టేసేవాడు. తాను బంకమట్టితో రొట్టెలు చేసుకొని తినేవాడు. ఈ వింత ప్రవర్తన తల్లిదండ్రులకు, తండాలోని జనాలకు ఆశ్చర్యం కలిగించేది. జాతర్ల సమయంలో జంతుబలిని ఒప్పుకునేవాడు కాదు. 'ఒకవేళ అమ్మవారికి బలి ఇష్టమైతే నేనే బలై పోతాను' అని సేవాలాల్ అమ్మవారి కాళ్ల దగ్గర తన తలను ఉంచుతాడు. 'నా రక్తాన్ని నైవేద్యంగా స్వీకరించి బంజారాలకు వరాలు ఇవ్వమ'ని ప్రార్థిస్తాడు. అమ్మవారు కరుణిస్తుంది. 'నిజమైన భక్తుడు సమాజానికి సేవకుడు. అతని నాయకత్వంలో ప్రయాణించండి' అని జగదాంబ ఆశీర్వదిస్తుంది. అప్పటి నుంచి జగదాంబ మాతనే తన గురువుగా స్వీకరించాడు. ఆయన లిపిలేని బంజారాల భాషను ఒక పద్ధతిగా మార్చాడు. 10 కోట్ల లంబాడా ప్రజలు ఎక్కడైనా ఒకే రకంగా నేడు మాట్లాడుకోగలుగుతున్నారంటే అది ఆచన చలవే అని చెప్పక తప్పదు. స్థిర నివాసం లేకున్నా తమ కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు, విలక్షణమైన దుస్తులు, ఆభరణాలతో బంజారాలు తమ ప్రత్యేకతను నిలుపుకుంటున్నారు. 'సాతీ భవానీ పూజా విధానాలు ఆచరించే బంజారాల జాతికి ఆయనే దార్శనికుడు. రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు బంజారాలు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగించేవారు. ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లిం పాలకుల మత ప్రచారంతో బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురయ్యింది. అలాంటి పరిస్థితులలో బంజారాలను మంచిమార్గంలో నడిపించడానికి సేవాలాల్ అవతరించారు. ఆయన బోధనల ద్వారా బంజారాజాతి నడుచుకుంది. సేవాలాల్ మహారాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారు. వీరిలో 'పెరిఫర్' ఒకటి. ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులు అరికట్టడం, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం మొదలైనవి ముఖ్యమైనవి. అహింస మహా పాపమని, మద్యం , ధూమపానం శాపమని హితవు పలికాడు. ఒకప్పుడు హైదరాబాదులో మశూచి వ్యాధి ప్రబలింది. సంత్ సేవాలాల్ మహారాజ్ ఉన్న బంజారా హిల్స్ ప్రాంతానికి మాత్రం ఆ వ్యాధి సోకలేదు. ఆయన మహిమను గుర్తించిన రాజు.. సేవాలాల్ ఆశీస్సులతో ఆ వ్యాధిని నిర్మూలించాడని చరిత్ర తెలుపుతోంది. సామాన్యునిగా పుట్టి అసామాన్యునిగా ఎలా ఎదగాలో ఆచరించి చూపిన మహానుభావుడు సంత్ శ్రీ సేవాలాల్. మనిషి మనీషిగా ఎలా ఎదగాలో నేర్పినవాడు. ఆదర్శవంతమైన ఆయన జీవితాన్ని అందరూ ఆచరించాలి. మహారాష్ట్రలోని పౌరాగఢ్ లో తుది శ్వాస విడిచారు. ఆయన జయంతి, వర్ధంతులను ఏటా అక్కడ ఘనంగా నిర్వహిస్తారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోంది. లంబాడీలు, బంజారాలు, సుగాలీలు, గ్వార్ భాయ్ అని పిలవబడుతున్న ఈ గిరిజనులు ప్రపంచవ్యాప్తంగా గోర్ బంజారాలుగా పేరుపొందారు. మధ్య యుగంలో మహమ్మద్ ఘోరీకి వ్యతిరేకంగా పృథ్వీరాజ్ చౌహాన్ పక్షాన పోరాడిన వీరోచిత చరిత్ర బంజారాల సొంతం. దక్కన్ పీఠభూమిలో లంబాడీలు కాకతీయుల కంటే ముందే ఉన్నారని, సంచార జాతివారైనా వీరు రజాకార్లతో పోరాడారు. బంజారాలు ఎవరికీ హాని తలపెట్టేవారు కాదని, సహాయ గుణం విరివిగా కలవారని, ధైర్యసాహసాలకు ప్రతీకలనీ చరిత్ర ద్వారా తెలుస్తుంది.

## మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు ఊరట

### షరతులతో కూడిన బెయిల్ మంజూరు



హైదరాబాద్ : సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ డీఎస్పీ ప్రణీత్ రావుకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది నాంపల్లి సెషన్స్ కోర్టు. లక్ష రూపాలతో పాటు రెండు పూచికత్తులు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. అలాగే పోలీసుల విచారణకు సహకరించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. అలాగే ఈ కేసులో సాక్షులను ప్రభావితం చేయవద్దని ఆదేశించింది. ఈ కేసులో ఇప్పటికే ఏఎస్పీలు తిరుపతన్న, భుజంగరావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీజీపీ రాధాకిషన్ రావు బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్ట్ అయిన ప్రణీత్ రావు దాదాపు 11 నెలల పాటు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. బెయిల్ మంజూరు చేయాల్సిందిగా నాంపల్లి కోర్టును ఆశ్రయించారు ఏ2 నిందితుడు ప్రణీత్‌రావు. ఈ పిటిషన్‌పై పలు మార్లు విచారణ జరిపిన న్యాయస్థానం ఎట్టకేలకు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈనెల 11న ప్రణీత్ రావు తరపున న్యాయవాది ఉమామహేశ్వరరావు 1వ అదనపు జిల్లా కోర్టులో వాదనలు పూర్తి చేశారు. అయితే ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి గైర్హాజరు కావడంతో పీపీ వాదనల కోసం విచారణను ఈరోజుకు వాయిదా వేస్తూ జడ్జీ రమాకాంత్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే గత విచారణలో భాగంగా ఈ కేసులో అరెస్ట్ అయిన వారందరూ బెయిల్‌పై విడుదలయ్యారని.. ప్రణీత్ రావు ఒక్కరే జైలులో ఉన్నట్లు కోర్టుకు తెలిపారు. ఇదే కేసులో ఉన్న భుజంగరావు, మాజీ డీసీపీ ప్రభాకర్ రావుకు జగన్ 31న మధ్యంతర బెయిల్ మంజూరు చేసిందని చెప్పారు. అలాగే ఏఎస్పీ తిరుపతన్నకు కూడా సుప్రీంకోర్టు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి.. ప్రణీత్ రావుకు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ తీర్పు ఇచ్చారు. దీంతో ఈరోజు సాయంత్రం లేదా రేపు ఉదయం ప్రణీత్ రావు బెయిల్‌పై జైలు నుంచి బయటకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## పెళ్లిళ్లపై బంగారం ధరల ప్రభావం

### రోజురోజుకూ పెరుగుదలతో ఆందోళన


### ధరలను అందుకోలేక పోతున్న సామాన్యులు

విజయవాడ : అసలే మాఘమాసం కావడంతో తెలుగు రాష్ట్రాల్లో మార్చి 26 దాకా లక్షలాది పెళ్లిళ్లు జరగనున్నాయి. దీంతో పెరిగిన బంగారం రేట్లను చూసి ఆడపిల్లల తల్లిదండ్రులు లబోదిబోమంటున్నారు. క్రమంగా బంగారం ధరలు పెరుగుతూ హడలెత్తిస్తున్నాయి. పుస్తెలు చేయించడాని కే మూర్చ వచ్చేంతగా ధరలు పెరుగుతున్నాయి. 22 క్యారెట్ల బంగారం ధర దాదాపు 80వేలకు చేరువలో ఉంది. వెండి ధర కిలోపై రూ.వెయ్యి పెరిగి రూ. లక్షా7వేలుగా నమోదైంది. ఎన్నడూ లేని విధంగా రూ.86 వేలు దాటిన బంగారం ధరలను చూసి అందరూ షాక్ కు గురవుతున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో జనవరి 1న 24 క్యారెట్ల బంగారం రూ.78వేలు, 22 క్యారెట్ల బంగారం రూ.71,500 పలికింది. నెల వ్యవధిలోనే బంగారం ధర రూ.8వేలకు పైగా పెరగడం గమనార్హం. అమెరికాలో ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక యూఎస్ డాలర్ బలపడ్తున్నది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియాలో తమ పెట్టుబడులను ఉపసంహరిం చుకుంటుండడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల బాటలో పయనిస్తున్నాయి. ఫలితంగా దేశీయ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టుబడులు పెడ్తుండడం వల్లే గోల్డ్ రేట్లు పెరుగుతున్నాయని నిపుణులు చెప్తున్నారు. మున్ముందు 10 గ్రాముల బంగారం ధర రూ.లక్ష దాటడం ఖాయమని అంచనా వేస్తున్నారు. పెళ్లిళ్ల సమయంలో బంగారం రేట్లు అనూహ్యంగా పెరగడంతో సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. నిజానికి జనవరి 30న మాఘమాసం ప్రారంభమైంది. ఫిబ్రవరి 2 నుంచి మార్చి 26 వరకు మంచి ముహూర్తాలు ఉన్నాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది పెళ్లిళ్లు, గృహప్రవేశాలు జరగనున్నాయి. తెలుగిండ్లలో బంగారం లేకుండా పెళ్లిళ్లు జరగవంటే అతిశయోక్తి కాదు. ఆయా కుటుంబాలు తాహతును బట్టి పెళ్లి కూతుర్లకు, ఆడపడుచులకు తులాల కొద్దీ బంగారు ఆభరణాలు కొనడం ఆనవాయితీ. కానీ పెరిగిన బంగారం ధరలతో వధువుల తల్లిదండ్రులు బెంబేలెత్తుతున్నారు. అలాగే పట్టుచీరలు, ఆహార పదార్థాలతో పాటు అన్ని వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.



## నీ ఉన్నతి నీ చేతిలోనే

ప్రపంచంలో ప్రతివ్యక్తీ తనను తానే ఉద్ధరించుకోవాలే కానీ పతనావస్థను పొందకూడదు. ప్రపంచంలో తనకు తానే బంధువు.. తానే శత్రువు అంటున్నాడు కృష్ణపరమాత్మ. 'మనయేవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః' సాంసారిక బంధాలకు లేదా విముక్తికి కారణమైన మనసు వలలో చిక్కితే బంధనాలు.. దానిని జయిస్తే.. విముక్తి. ప్రపంచంలో ప్రతివ్యక్తీ తనను తానే ఉద్ధరించుకోవాలే కానీ పతనావస్థను పొందకూడదు. ప్రపంచంలో తనకు తానే బంధువు.. తానే శత్రువు అంటున్నాడు కృష్ణపరమాత్మ. 'మనయేవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః' సాంసారిక బంధాలకు లేదా విముక్తికి కారణమైన మనసు వలలో చిక్కితే బంధనాలు.. దానిని జయిస్తే.. విముక్తి. మనసును జయించినవాడే ఆత్మవంతుడు, ప్రశాంతుడు, విజయసాధకుడు. గురువులు, శాస్త్రాలు, దేవుడు.. ఇవన్నీ మార్గాన్ని చూపుతాయే కాని నడవవలసింది మాత్రం మనమే! పంచభక్షపరమాన్నాలను బల్లపై ఉంచినా.. మనకాళ్లతోనే అక్కడికి నడవాలి. మన కండ్లతోనే చూడాలి. మన చేతులతోనే తినాలి. వందమంది అనుభవజ్ఞులైన వైద్యులు తనచుట్టూ ఉన్నా క్షయరోగి తన దగ్గు తానే దగ్గాలి. ఉన్నస్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదగాలనే తపన అణువణువునా రగిలిపోయే వ్యక్తి ఉన్నత శిఖరాలకు చేరగలుగుతాడు. సోమరులై, ఇంద్రియలోలురై, ప్రవాహాన్ని అనుసరించి నడిచేవారిని ఏ దేవుడూ ఉద్ధరించడు. అనుక్షణం మన మనసు ధర్మాధర్మ విచికిత్స చేస్తూనే ఉంటుంది.. యుక్తమైన దానిని ఆదరిస్తే.. జీవితలక్ష్యం నెరవేరుతుంది. ఎవరైనా సహాయం చేస్తారు లేదా భగవంతుడే ఉద్ధరిస్తాడనే భావన పనికిరాదు. ఆరుపాళ్లు నువ్వు ప్రయత్నిస్తే.. ఒకపాలు భగవంతుడు సాయపడతాడు. తనను తాను ఉన్నతీకరించు కునే వ్యక్తికే భగవంతుడు కూడా సహాయకారిగా ఉంటాడనే సామెత ఉన్నది.



ఆధ్యాత్మికం

# ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

- ఎం.సి.సి నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలి
- 36 పోలింగ్ కేంద్రాలలో పట్టభద్రుల ఎన్నికల, 14 పోలింగ్ కేంద్రాలలో ఉపాధ్యాయ ఎన్నికల నిర్వహణ
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు
- ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి స్థానాలకు ఎన్నికలు పెద్దపల్లి జిల్లాలో పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. ఈ నెల 27న జిల్లాలో నిర్వహించనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్ల పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, ఎక్కడా తేలికగా తీసుకోకుండా ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఉపాధ్యాయుల కోసం 14 పోలింగ్ కేంద్రాలు, పట్టభద్రుల కోసం 36 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని, నిబంధనలు పాటిస్తూ పోలింగ్ సజావుగా జరపాలని అన్నారు. నామినేషన్లు ఉపసంహరణ ముగిసిన తర్వాత ఉపాధ్యాయ పోటీలో 19 మంది అభ్యర్థులు, పట్టభద్రుల స్థానానికి 56 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, వీటికి సంబంధించి బ్యాలెట్ పేపర్లు అవసరమైన మేర మనకు అందుబాటులోకి వస్తాయని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ అధికారులకు అవసరమైన మొదటి దశ శిక్షణ అందించామని, శిక్షణకు గైర్హాజరైన సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, రెండవ దశ శిక్షణ కార్యక్రమంలో అందరూ పాల్గొనేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఓటర్ల జాబితా ప్రకారం బ్యాలెట్ బాక్స్ లో కేటాయించాలని, అవసరమైన మేర బ్యాలెట్ బాక్సులు అందుబాటులోకి పెట్టుకోవాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు విధులు నిర్వహించే రెవెన్యూ, పోలీసు, ఇతర శాఖ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అవకాశం కల్పించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూచా తప్పకుండా పాటించాలని, ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరు డబ్బు మద్యం, ఆభరణాలు ,ఎలక్ట్రానిక్ పరికరాలు, గ్రైండర్లు, ఇస్త్రీ పెట్టెలు, ఇతర పరికరాల పంపిణీ చేయకుండా గట్టి నిఘా పెట్టాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన మేర మైక్రో అబ్జర్వర్లను కేటాయించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ కు సూచించారు. పెద్దపల్లి అమర్ నగర్ లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అక్కడ అవసరమైన టేబుల్స్, సిబ్బంది భోజనం, పబ్లిక్ అడ్రస్ సిస్టం, కుర్చీలు, టెంట్, త్రాగు నీరు ఇతర వసతులను రెవెన్యూ డివిజన్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం సంబంధించి బృందానికి పూర్తిస్థాయి ఎన్నికల సామాగ్రి అప్పగించాలని, ముందుగానే చెక్ లిస్ట్ తయారు చేసుకుని అవసరమైన ప్రతి ఒక్కటి అందిందో లేదో ఒకటికి రెండుసార్లు క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. శాసనమండలి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ రవాణాశాఖ అధికారికి సూచించారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శాసనమండలి ఎన్నికల పోలింగ్ జరుగనున్నందని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద దివ్యాంగులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పోలింగ్ కేంద్రాల వద్ద వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు ఒకసారి అంటే 10 గంటలకు, 12 గంటలకు, 2 గంటలకు, పోలింగ్ ముగిసిన తరువాత 4 గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని అన్నారు. సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటర్ స్లిప్పులు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని, 3.55 గంటలకు 4 గంటలకు పోలింగ్ ముగుస్తుందని ప్రకటించాలని అన్నారు. బ్యాలెట్ బాక్స్ లో తరలింపుకు పోలీస్ ఎస్కార్ట్ ఉండాలని తెలిపారు. ఎన్నికల విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా అటవీ అధికారి శివయ్య, కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, రవాణా శాఖ అధికారి రంగారావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశంకోసం అమరులైన వీరుల బలిదానాలను వృధా కానివ్వం

- బజరంగదళ్ నగర సంయోజక్ మణిదీప్..



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** దేశంకోసం అమరులైన వీరుల బలి దానాలను వృధా కానివ్వమని, భరతమాత సేవలో సదా బజరంగదళ్ కార్యకర్తలు కార్యోన్ముఖులై ముందుకు సాగుతారని బజరంగదల్ నగర సంయోజక్ బొలవేణి మణిదీప్ అన్నారు. జమ్మూకాశ్మీర్ పుల్వామాలో 2019లో ఇస్లామిక్ ఉగ్రవాదుల దాడిలో మరణించిన భారత సైనికులకు శు క్రవారం నివాళులర్పించిన అనంతరం మణిదీప్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 14అనగానే ప్రతీ ఒక్కరికి ప్రేమికుల దినోత్సవం మాత్రమే గుర్తుకు వస్తుందని కానీ, ఉగ్రవాదుల దొంగదెబ్బకు అసువులుబాసిన 40మంది సైనికుల త్యాగం నేటి యువతకు గుర్తు లేకపోవడం దురదృష్టకరమన్నారు. దేశాన్ని ప్రేమించలేని వాడు దేనిని ప్రేమించలేడన్న ఆయన, దేశం బాగుంటేనే సాటి మనుషుల పట్ల ప్రేమను పంచడం సాధ్యం అవుతుందన్న విషయాన్ని యువత గ్రహించాలని పిలుపునిచ్చారు. ఇస్లామిక్ టెర్రరిస్టులకు మద్దతుగా నిలిచే దేశద్రోహులకు తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షుడు విజయ్, సత్సంగ ప్రముఖ్ బొమ్మకంటి రవి, చందు, రమేష్, రవితేజ, సిద్దు, వంశీ, మణీ, మనోజ్, శివ, సన్నీ, మహేష్, అవినాష్, టిల్లు, రాకేష్, అభినయ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మచెరువు సుందరీకరణ పనులను పరిశీలించిన

## - కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి ఫిబ్రవరి 14 (ది క్రైమ్ న్యూస్):** చెరువులను కాపాడి, నీటి వనరులను సంరక్షించడంతో పాటు పరిసర ప్రాంతాలను ఆహ్లాదకరంగా మార్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు కూకట్పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు.

కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు సుందరికరణ పనులలో భాగంగా చేపడుతున్న గుర్రపు డెక్క తొలగింపు పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శు క్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లమ్మ చెరువు సుందరికరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, గుర్రపు డెక్క తొలగింపు పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. చెరువు సుందరికరణలో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ, మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం, అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం, పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని తెలిపారు.

కార్యక్రమంలో భాగంగా ఎంటమాలజీ సిబ్బందితో కలిసి దోమల నివారణ కొరకు ఎంఎల్ఓ ఆయిల్ బాల్స్ ను చెరువులో వేయడం జరిగిందని, ఆయిల్ బాల్స్ ను చెరువులో వేయడం వల్ల లార్వ దశలోనే దోమలు మృతి చెందుతాయి కాబట్టి వ్యాప్తి జరగకుండా నియంత్రించవచ్చని అన్నారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, పాండుగౌడ్, పోశెట్టిగౌడ్, మురళి, ఎంటమాలజి సూపర్వైజర్ డి.నరసింహులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వర్గీకరణ తీర్మానానికి వ్యతిరేకంగా శుక్రవారం భూపాలపల్లి బంద్



**భూపాలపల్లి (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన ఎస్సీ వర్గీకరణ తీర్మానానికి వ్యతిరేకంగా శుక్రవారం భూపాలపల్లి జిల్లా బంద్ చేయడం జరిగిందని తెలంగాణ మాల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొనగంటి మధుకర్ జేఏసీ జిల్లా నాయకులు జోగుల సమ్మయ్య పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు జస్టిస్ చంద్ర చూడు గారు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని ఏ అర్హతతో సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేశాడో చెప్పాలని నేషనల్ ఎస్సీ కమిషన్ సంప్రదించకుండా తీర్మానం ఎలా చేస్తారో చెప్పాలని రాష్ట్రంలో చేసిన కులగనన ఎస్టి, ఎస్సి, బిసి, షమీం అత్తర్ కమిషన్ ఇచ్చినటువంటి సర్వే పూర్తిగా తప్పులు తడకని ఎక్కువ జనాభా ఉన్న కులాలను తక్కువ చేసి చూపించడం జరిగిందని రాజ్యాంగానికి లోబడి చేయకుండా విరుద్ధంగా చేస్తున్నటువంటి తీర్మానాలను తిప్పి కొట్టవలసిన సమయం ఆసన్నమైందని వారు పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా భారత రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నం చేస్తున్న మనువాద బిజెపి పార్టీకి బుద్ధి చెప్పడం జరుగుతుందని ఈ రాష్ట్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ఎస్సీ వర్గీకరణ జరగదని వారు చెప్పారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

- ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ ను జయప్రదం చేయండి
- సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఏ. వెంకన్న






**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 14:** రామగిరి మండలం సెంటనరీ కాలనిలో సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈనెల 20న జరిగే చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 వాగ్దానాలను, 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 20న హైదరాబాదులో నిర్వహించే భారీ నిరసన ప్రదర్శన,సభకు ప్రజలు భారీ ఎత్తున కదిలి జయప్రదం చేయాలని సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఏ వెంకన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏ వెంకన్న పాల్గొని మాట్లాడుతూ... కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పేదలందరికీ పక్కా గృహాలు,వ్వాలని, మహిళలకు 2500/-రూపాయలు ఇవ్వాలని అర్హులందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని,నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని,వైద్య సమస్య పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు హై పవర్ వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టీ యు నాయకులు కే రాములు, సిహెచ్ చంద్రమౌళి, డి రవి, హెచ్ రాజు నాయక్ , ఎం లక్ష్మి , కే లక్ష్మి, యూ స్వప్న, కే స్వామి, ఏ లక్ష్మి, రుక్మిణి. తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఫీజులతో పీడించే వారు మనకు వద్దన్న విషయం గమనించాలి

- యువజన సంఘాల సమితి జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి కిరణ్



**హుజురాబాద్ ఫిబ్రవరి 14 (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణకేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుడు కరీంనగర్ కు చెందిన సర్దార్ రవీందర్ సింగ్ ను పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరుతూ తెలంగాణ యువజన సంఘాల సమితి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు రాయికంటి కిరణ్ ఆద్వర్యంలో శు క్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాయికంటి కిరణ్ మాట్లాడుతూ... విద్యార్థులను ఫీజుల పేరిట పీడిస్తూ విద్యను వ్యాపారం చేసేవారు వద్దనే విషయాన్నీ గమనించి ప్రజా సేవకై కృషించే నిజమైన నాయకుడిని ఎంపిక చేసుకోవడం మనందరి బాధ్యతని సూచించారు. మన ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది కాబట్టి ఎవరు కూడా మోసపోకుండా ప్రజల కోసం నిరంతరం శ్రమించే సర్దార్ రవీందర్ సింగ్ కి పూర్తి మద్దతు ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల అధ్యక్షులు పూసాల రాకేష్,పత్యం ప్రశాంత్,ఇల్లందకుంట మండల అధ్యక్షుడు విద్యాసాగర్. హుజురాబాద్ మండల అధ్యక్షులు గుండెల్లి వినయ్,కుమార్. వీణవంక మండలాధ్యక్షులు రావుల సురేందర్ ముదిరాజ్, తిమ్మాపూర్ మండలాధ్యక్షులు సాయికృష్ణ,సతీష్,చెన్నూరు ప్రణీత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ కోసం ప్రాణాలర్పించిన

# వీర జవాన్లకు ఘన నివాళులు




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 14:** రామగిరి మండలం సెంటనరీ కాలనీలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 2019 ఫిబ్రవరి 14న జమ్ముకశ్మీర్ లోని పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన 40 మంది సిఆర్పిఎఫ్ వీరజవాన్లకు ఘన నివాళులర్పించడం జరిగింది,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన "తెలంగాణ చిన్నమ్మ" కేంద్ర మాజీ మంత్రి, సుష్మా స్వరాజ్ జయంతి సందర్భంగా వారికి వినమ్ర నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ ల ఫోరం జిల్లా అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్లకు స్వర్గ ప్రాప్తి కలగాలని వాళ్ళ కుటుంబాలు మనోధైర్యంతో ఉండాలని దేశ ప్రజలను భయాందోళనకు గురిచేయడానికి ఉగ్రవాదులు ఈ దాడిని చేశారు కానీ దేశంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ అనతి కాలంలోనే ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పారు ఇప్పుడు ఈ దేశాన్ని ముట్టుకోవాలంటేనే ఉగ్రవాదులకు దడ పుడుతుంది బంగ్లాదేశ్, పాకిస్తాన్ కావాలని భారతదేశం మీద ఎన్నో కుట్రలు చేస్తున్నాయి కానీ దేశ ప్రధాని అయిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ఉన్నంతకాలం వారి ఆటలు కొనసాగవని దేశం కోసం పని చేసే నాయకులు ఉన్నంత సేపు ఉగ్రవాదుల ఆటలు చెల్లవని అన్నారు, మొన్న జరిగిన ఎన్నికల్లో ఢిల్లీ రాష్ట్రాన్ని కైవసం చేసుకున్న బీజేపీ మళ్లీ రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కూడా బిజెపి అధికారంలోకి వస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షులు తీగల శ్రీధర్, బిజెపి సీనియర్ నాయకులు మేరుగు శ్రీకాంత్, గుజ్జుల రవీందర్ రెడ్డి, ముత్యాల రాకేష్ ముత్యాల ప్రభాకర్, హరీష్, ఉప్పు చారి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు

- తస్మాత్ జాగ్రత్త అధిక యూరియా వాడకం వలన అగ్గి తెగులు
- రైతులకు జిల్లా వ్యవసాయ అధికారి ఆది రెడ్డి విజ్ఞప్తి




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో యూరియా నిల్వలు సరిపడా అందుబాటులో ఉన్నాయని, తస్మాత్ జాగ్రత్త అధిక యూరియా వాడకంతో అగ్గి తెగులు వచ్చే అవకాశాలు ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు. యాసంగి సీజన్లో సాగువిస్తీర్ణం రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 37000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమగుతుందని ప్రణాళికలు తాయారు చేయడం జరిగిందిని, సరఫరాకోసం అన్నిమండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్కెఫెడ్ ద్వారా యూరియా నిల్వలను పిఎసిఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ఏ ఆర్ ఎస్ కె (వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు), డిసి ఎమ్మెస్ (జిల్లా కోపెరేటివ్మార్కెటింగ్సొసైటీస్) మరియు రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ద్వారా రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందిని తెలిపారు. జిల్లాలో నిన్నటి అమ్మకాలు పూర్తవగా మండలాల వారీగా జిల్లాలోయూరియా నిల్వలు మొత్తంగా 3323 మెట్రిక్ల యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన పడవద్దని యూరియా వాడకం ఎక్కువైతే అగ్గితీగెలు సోకె ప్రమాదం ఉందని కావున జాగ్రత్తగా వాడవలిసిందిగా కోరారు. ప్రతి మండలంలో సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులోఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా కొనసాగించేందుకు జిల్లా యంత్రాగం కూడా తరచుగా జిల్లాకు యూరియా కేటాయింపుల కోసం వ్యవసాయ శాఖా డైరెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, ఈ యాసంగి అనగా 01.10.2024 నుండి 14.02.2025 వరకు 30201 యూరియా మన జిల్లాకు రావడం జరిగిందిని తెలిపారు.యూరియా సరఫరా అనేది నెల సప్లై ప్లాన్ ప్రకారం ప్రతి రోజు సరఫరా ఉంటుందని క్రిబ్కో, ఆర్ ఎఫ్ సి ఎల్, ఎన్ బి సి ఎల్ యూరియా మొత్తం 2500 టన్నులు యూరియా ఈ వారంలో జిల్లాకు రావడం జరిగిందిని రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరంలేదని, జిల్లా యంత్రాగం జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మీ మండల వ్యవసాయ అధికారిని సంప్రదించవచ్చని యూరియా నిల్వలు అవసరాలకు పూర్తిగా సరిపడే విధంగా సన్నద్ధంగా ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి తెలియజేశారు.

# మేము భూములు ఇవ్వలేం...తేల్చి చెప్పిన రైతులు

- గ్రామ దేవత బొడ్రాయికి, మండల తహసీల్దార్‌కు వినతిపత్రం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 14:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధి రామగిరి జిల్లా మేడిపల్లి శివారులోని భూములను ఇండస్ట్రియల్ పార్కు ఇవ్వలేమని రైతులు తేల్చి చెప్పారు. ఈ మేరకు రత్నాపూర్ గ్రామంలో శుక్రవారం రైతులు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. 2008వ సంవత్సరంలో 150 ఎకరాల భూమి ప్రభుత్వం తీసుకుందని, మరల 250 ఎకరాలు తీసుకోవడానికి నిర్ణయించిందని దీనిని రైతులందరూ వ్యతిరేకిస్తున్నామని వారు తెలిపారు. ఇప్పటికే మా భూముల నుండి రైల్వే లైన్,గ్యాస్ పైప్ లైన్, పెద్ద టవర్ల లైన్, ఎల్లంపల్లి పైప్ లైన్ పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ భూములు కూడా పోతే మాకు తినడానికి తిండి కూడా కరువవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పటికీ ఇదే ఒక గ్రామాన్ని ఎందుకు ఎంచుకుంటున్నారని మండల బిజేపీ అధ్యక్షులు కొండు లక్ష్మణ్, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు బాద్రాపు ప్రశాంత్ ఆరోపించారు. ఈ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినప్పుడే మా భూములపై కన్ను వేశారని అర్థమైందని వారన్నారు. ఏది ఏమైనా రైతుల భూములు గుంజుకుంటే ఊరుకోమని హెచ్చరించారు. గ్రామ సభ ఏర్పాటు చేయకుండా భూములకు అధికారులు తీర్మానం చేస్తే కోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్న సందర్భంలో భూములు తీసుకుంటున్నట్టు పబ్లికేషన్ ఎలా చేశారని అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా గ్రామ దేవత అయిన బొడ్రాయి విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. తదనంతరం రామగిరి తాహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి.సుమన్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు, మాజీ ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి సురేష్, బొంగురాల రవి, గెల్లుచేమంతి కృష్ణ, రైతు నాయకులు బర్ల వెంకన్న, భద్రపు కృష్ణమూర్తి,కొప్పుల రవీందర్ రావు, మండల శంకర్, దాసరి మల్లన్న, జక్కుల సది, సాగర్ల తిరుపతి, మండలి శీను, ఎరుకలి బక్కయ్య, మెడగొండ మధుకర్,ఖండే కొమురయ్య, ఖండే ఓదేలు, తోగరు శ్రీహరి స్వామి, శ్రీనివాస్, జక్కుల శివ, నార్ల వినోద్,బెజ్జల చిన్న రమేష్, కొవ్వూరి బక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంపిఎఫ్ కమిషనర్‌కు కార్మిక సంఘం వినతి



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** ఉద్యోగ విరమణ పొందిన సింగరేణి కార్మికులకు 11వ వేతన సవరణలో పెరిగిన పెన్షన్లను చెల్లించాలని కోరుతూ..శుక్రవారం సిఎంపీఎఫ్ కమిషనర్ కు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఉదయం కార్యాలయంలో కమిషనర్ ను కలిసిన సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పెరిగిన పెన్షన్ల చెల్లింపు జులై 2021 సరైన కాలంలో అమలు కాకపోవడం వల్ల, సుమారు 3000 మంది ఉద్యోగ విరమణ పొందిన కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. వేతన సవరణ కాలంలో పెరిగిన జీతానికి అనుగుణంగా పెన్షన్లను వెంటనే అమలు చేయాలని, అలాగే వారికి రావలసిన 44 నెలల ఏరియర్స్ ని కూడా చెల్లించాలన్నారు. దీనివల్ల ఒక్కొక్క కార్మికునికి మూడు వేల నుండి ఆరు వేల రూపాయల పెన్షన్ పెరగడమే కాకుండా, 1, 20,000 నుంచి 2, 30 లక్షల వరకు ఏరియర్స్ లభించే అవకాశం ఉందని, తద్వారా కార్మిక కుటుంబాలు కొంత ఉపశమనాన్ని పొందుతారని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పెరిగిన పెన్షన్లను వెంటనే చెల్లించేందుకు తగు ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సీఎం పిఎఫ్ వర్గాలు పెరిగిన పెన్షన్లను త్వరితగతిన చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నట్లు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ తెలిపారు. ఇంకా వినతి పత్రం అందించిన వారిలో నాయకులు బేతి చంద్రయ్య, నరేష్, శంకర్ పాల్గొన్నారు.

## బాధిత జర్నలిస్టు బందేల రాజశేఖర్‌కు పరామర్శ

**- రూ.10 వేలు సహాయం చేసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నాయకుడు, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటి సభ్యుడు బందెల రాజశేఖర్ ను పలువురు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజే ఎఫ్) రాష్ట్ర నాయకులు పరామర్శించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు తదితరులు శుక్రవారం పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండంలోని ఆయన స్వగ్రామం చిన్న రాతుపల్లికి వెళ్ళి రాజశేఖర్ ను పరామర్శించారు. ప్రమాదానికి గురైన రాజశేఖర్ కుడి కాలుకు బలమైన గాయం కావడంతో వైద్యులు శస్త్ర చికిత్స చేసి కుడి కాలును 70 శాతం తొలగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు 15 సంవత్సరాలకు పైగా ప్రజాశక్తి, నవతెలంగాణ పత్రికల్లో పూర్తికాలం రిపోర్టర్ గా పని చేసిన బందెల రాజశేఖర్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలును కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. అత్యంత పేదరికంలో ఉన్న రాజశేఖర్ ప్రస్తుతం పని చేయలేని స్థితిలో ఉన్నాడని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆయనను ఆర్థికంగా ఆదుకోవాలని సోమయ్య కోరారు. ఈ సందర్భంగా పలువురు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు,కరీంనగర్ జిల్లా నాయకులు కలిసి ఇచ్చిన పదివేల రూపాయలను రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య బాధిత జర్నలిస్టు రాజశేఖర్‌కు అందజేశారు.

## రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేశాం

**- పదవి విరమణ కాలం ముగుస్తున్న సందర్భంగా ప్యాక్స్ పాలకవర్గాన్ని సన్మానించిన దుద్దిల్ల శ్రీను బాబు**





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 14:** మంథని పట్టణంలోని మంత్రి శ్రీధర్ బాబు నివాసంలో మంథని వ్యవసాయ సహకార సంఘం పదవి కాలం ముగుస్తున్న తరుణంలో పాలకవర్గ సభ్యులను చైర్మన్, డైరక్టర్ లకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరులు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు శాలువాతో సన్మానించారు.శ్రీను బాబు మాట్లాడుతూ రానున్న రోజులలో రైతులకు, సలహాలు సూచనలు ఇస్తూ ముందుకు వెళ్ళాలని పాలకవర్గ సభ్యులకు సూచించారు.ఇన్ని రోజులు పదవి కాలం లో ఉండి రైతులకు అండగా నిలిచిన మీకు కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే రైతులకు ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ చేశాం,సన్న వడ్లకు బోనస్ అంద అందజేశమని అన్నారు.రైతు సోదరుల ముఖం లో ఆనందం చూడటమే మా కర్తవ్యం అని శ్రీను బాబు అన్నారు.రేపు జరుగబోయే పాలకవర్గ సన్మాన కార్యక్రమం ఈరోజు చేయడం జరిగింది. హాజరు కాని వారు ఎవరు కూడా కాంగ్రెస్ నాయకులు రైతులు బాధపడొద్దు అని అన్నారు.

## అక్రమ ఇసుక రవాణా నియంత్రించేందుకు

# చెక్ పోస్ట్ ఏర్పాటు





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 14:** అక్రమ ఇసుక రవాణాను నియత్రించడము కొరకు జిల్లా కలెక్టర్, పెద్దపల్లి ఉత్తర్వుల క్రమంలో రామగిరి మండలము కల్వచర్ల ప్రధాన రహదారి వద్ద రెవెన్యూ, పోలీస్, మైనింగ్ సిబ్బంది యుక్తముగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేయటము జరిగినది. ఇట్టి చెక్ పోస్ట్ ని కే. సురేష్, రెవెన్యూ డివిజన్ అధికారి, మంథని గారు తనికి చేసి పరిశీలించడము జరిగినది. ఈ కార్యక్రమములో రామగిరి తహశీల్దార్ పి. సుమన్, రామగిరి ఎస్సై పి. చంద్ర కుమార్ , రామగిరి సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను విస్మరించవద్దు

## • ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి



**కరీంనగర్ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 14 (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం విస్మరించవద్దని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయక తప్పదని అన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కులకు గడ్డు పరిస్థితులు ఏర్పడే ప్రమాదముందని,ఈ విషయంలో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. సమస్యలపై పోరాటాలు చేయడానికి ఫెడరేషన్ నాయకత్వం సిద్ధం కావాలని సూచించారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో గానీ,దేశంలో గానీ జర్నలిస్టుల హక్కులు హరింపబడు తున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత టీ ఆర్ ఎస్,బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు, వెంకట్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు పెన్షన్ స్కీం అమలుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని డిమాండ్ చేశారు. పెన్షన్ స్కీంతో పాటు జర్నలిస్టుల రక్షణ చట్టం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టులకున్న రైల్వే రాయితీ పాస్ సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం తీసేయడం అన్యాయమని, ఈ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు మాట్లాడుతూ, జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫెడరేషన్ పోరాడుతుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరేందుల ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదె కరుణాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొండ సత్తయ్య, సురేష్, సహాయ కార్యదర్శి కిరణ్, కొమ్ము గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక, ప్రజా వ్యతిరేక బడ్జెట్ను నిరసించండి!

- బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ పోరాడండి
- సీఐటీయూ, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కమిటీలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్), ఫిబ్రవరి 14:** సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర పార్లమెంట్ సమావేశాలలో 2025 ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక వైఖరిని నిరసిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ లు మాట్లాడుతూ. దేశంలో సామాన్య ప్రజలపై భారాలను మోపుతూ, కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసే మోడీ సర్కార్ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక బడ్జెట్ను నిరసిస్తూ పోరాడాలని అన్నారు.వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యత అంటూనే రైతు రుణమాఫీ పథకం, ధరల స్థిరీకరణ చట్టానికి ప్రాధాన్యత ఇవ్వలేదు. ఉపాధి హామీ పథకానికి నిధుల కోత పెట్టింది. ఉద్యోగాల భర్తీకి ప్రణాళికలు లేవు. ఆర్థిక సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకే కేంద్రం ఆర్థికంగా సహకరిస్తుందని బాహాటంగా బడ్జెట్లో ప్రకటించడం ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం తప్ప మరొకటి కాదని అన్నారు.కేంద్ర బడ్జెట్లో పారిశ్రామిక రంగానికి రూ.5,300 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయం. 2024–25 బడ్జెట్లో రూ.5,624 కోట్లు కేటాయించగా ఈసారి రూ.324 కోట్లు భారీ కోత విధించింది. అదే సమయంలో పారిశ్రామికవేత్తల రాయితీల కోసం మాత్రం రూ.13,145 కోట్లు కేటాయించారు. ప్రభుత్వరంగ సంస్థలు, నవ రత్నాలు, దేశంలో ఉన్న 78 మినీ రత్నాలను ప్రైవేటీకరించడం, అమ్మివేయడం, కార్మిక సంస్కరణలను వేగవంతం చేసే చర్యలు చేపట్టారు. ప్రభుత్వరంగ సంస్థలను, పారిశ్రామిక రంగాన్ని ధ్వంసం చేసేదిగా బడ్జెట్ ఉన్నది. తీవ్రమైన నిరుద్యోగం, వేతనాల్లో కోత, ప్రజల్లో కొనుగోలు శక్తి కుచించుకుపోవడం వల్ల ఆర్థిక వ్యవస్థ డిమాండ్ తగ్గింది. దీన్ని పరిష్కరించడానికి బదులు మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు, సంపన్నులకు మరిన్ని రాయితీలిచ్చి ప్రోత్సహించడం దుర్మార్గం. సంపన్నులపై, బడా కార్పొరేట్ శక్తులపై పన్ను విధించాలని, ఉపాధి కల్పనకు నిధులు కేటాయించాలని, కనీస వేతనాలకు గ్యారంటీ ఇచ్చి కార్మికుల, ప్రజల కొనుగోలు శక్తిని పెంచాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. మరోవైపు ధరలు పెరగడంతో కార్మికుల కొనుగోలు శక్తి మరింత సన్నగిల్లింది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను రూ.26,000/- లకు పెంచాలని దేశవ్యాప్తంగా కార్మికవర్గం చేస్తున్న డిమాండ్ ను కేంద్ర ప్రభుత్వం బేఖాతరు చేస్తుంది.ఈ నేపథ్యంలో 2025–26 ప్రజా, కార్మిక,రైతు,వ్యతిరేక కేంద్ర బడ్జెట్ను రాష్ట్ర కార్మికవర్గం అంతా తీవ్రంగా వ్యతిరేకించాలని, బడ్జెట్ ప్రతిపాదనలను సవరించి కార్మిక, రైతు, ప్రజా అనుకూల బడ్జెట్గా మార్చాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో లితెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాపెల్లి తిరుపతి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఇరుగురాల ప్రసాద్,సాంబయ్య ,శ్రీనివాస్,రఘునాథ్,రఘుపతి రైతులు,కార్మికులులి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు సక్రమంగా జరగట్లేదు: సర్దార్ రవీందర్ సింగ్



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి14(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తారక్ హోటల్లో మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ , కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ గారు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహిస్తున్నారని, స్క్రూటినీ లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరు వుట్కూరి నరేందర్ రెడ్డి గా ప్రకటించిన రిటర్నింగ్ అధికారి తర్వాత అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గా పేరును మార్చేయడం ఏమిటని ప్రశ్నించారు. కేవలం తన పేరు సీరియల్ నెంబర్లో ముందు వరుసలో రావాలని కుట్రలు చేసి నరేందర్ రెడ్డి పేరును అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గా మార్పులు చేశారని అన్నారు.అల్ఫోర్స్ అనేది ఒక సైంటిస్ట్ కి సంబంధించిన పేరు అని ఎన్నికల క్రమ సంఖ్యలో ఎలా పరిగణించారాని ప్రశ్నించారు.స్క్రిటీని జరిపిన తర్వాత జిల్లా కలెక్టర్ నరేందర్ రెడ్డి పేరును ఎలా మార్చాలని సర్దార్ రవీందర్ సింగ్ ప్రశ్నించారు.మేము ముందు నుండే మీడియా సాక్షిగా చెప్తూనే ఉన్నాం మాపై కుట్రలు చేస్తున్నారని నా పేరు క్రమసంఖ్యలో కిందికి తీసుకువెళ్లని ఉద్దేశంతోనే చేస్తున్నారని ధ్వజమెత్తారు. అన్ని పార్టీలతో కలిపి మొత్తం ఎమ్మెల్సీ ఎన్నికల బీఫామ్ లు పది మాత్రమే వచ్చియి , కానీ రాత్రికి రాత్రి 11వ బి ఫామ్ శ్రీకాంత్ అనే ఇండిపెండెంట్ అభ్యర్థికి ఇచ్చారు.ఇండిపెండెంట్గా డిక్లేర్ చేసిన అభ్యర్థికి బి ఫాం ఎలా వచ్చిందో చెప్పాలని, నామినేషన్ సమయంలో కూడా మా వాహనాలను అడ్డగించి మంత్రుల వాహనాలను లోపలికి అనుమతించడం ఎన్నికల నిబంధనలు పాటించని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేసిన ఇంతవరకు పట్టించుకోలేదని అన్నారు.సెక్షన్ 15 ప్రకారం పోటీ చేస్తున్న అభ్యర్థి పేరు మార్చు కోవాలను కుంటే ఫామ్ నంబర్ 4 సమర్పించక ముందే మార్చుకోవాలి. ఈ విషయంపై అధికారులను ప్రశ్నిస్తే క్లారిఫికేషన్ తప్పులని చెప్తున్నారని అన్నారు. గాంధి భవన్ ఎన్నికల లేక భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎన్నికల అంటూ మండిపడ్డారు. నేడు రాష్ట్ర కేంద్ర ఎన్నికల కమిషన్ కు దరఖాస్తులు సమర్పించిన సర్దార్ రవీందర్ సింగ్ దీనిపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో న్యాయవాది తేజ్ దీప్ రెడ్డి కోమటిరెడ్డి, పెంద్యాల మహేష్, కెంసరం తిరుపతి, రామ్ యాదవ్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# కామన్ మ్యాన్ వర్సెస్ కార్పొరేట్ మ్యాన్ మధ్య జరుగుతున్న పోటీ...





**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి14(ది క్రైమ్ న్యూస్):** మెదక్ ,అదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ ,పట్టభద్రుల ఎన్నికల ప్రచారం సందర్భంగా ధర్మారం, వెల్గటూర్,జన్నారం, ఆదిలాబాద్,జైనూర్ లో ప్రచారం చేసారు ఆదిలాబాద్ లోని లిటిల్ ఫ్లవర్స్ లో ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడరు కామన్ మ్యాన్ వర్సెస్ కార్పొరేట్ మ్యాన్ మధ్య జరుగుతున్న పోటీ గమనించండి కార్పొరేట్ మ్యాన్ ఎప్పటికీ కూడా బిజినెస్ బిజినెస్ వ్యాపారం తన కుటుంబం తన దగ్గర బంధువులు తనకు సంబంధించిన వ్యక్తుల గురించి మాత్రమే ఆలోచిస్తాడు వ్యాపారస్తులు తన కుటుంబం గురించి ఆలోచించే వ్యక్తి అందుకే తనని వ్యాపారంలో వ్యాపారస్తులు దిట్ట అంటారు తన కేవలం వాళ్లంతా కూడా వ్యాపారానికి మాత్రం పని చేస్తారు సేవ చేయడానికి కాదు అన్నారు. నేను సర్వీస్ మాన్ సేవ చేయడానికి వచ్చిన కాబట్టి వ్యాపారస్తులకి మధ్య సేవకుడికి మధ్య పారస్తునికి మధ్య పోటీ జరుగుతుంది కాబట్టి అర్థం చేసుకొని తనదైన శైలిలో వాళ్ళందరికీ కూడా సమస్యలను సాధించి సమస్యలను తీర్చి మీ అందరిని కూడా సంతృప్తి చెందే విధంగా పనిచేస్తానని తెలియజేస్తున్నాను అందుకే నాకు మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని మీ అందరిని మనవి చేస్తున్నాను అన్నారు. నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రజాబంధులతో వచ్చే జీతం ఏదైతే ఉందో దానిని పట్టభద్రులకే ఖర్చు చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో రంగినేని పవన్ రావు ట్రస్మా జిల్లా అధ్యక్షులు, పురుషోత్తం రెడ్డి ఉపాధ్యక్షులు, అమీరొద్దీన్, పటాస్కర్, రాజేశ్వర్ గురూజీ, షబ్బీర్ ట్రస్మా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.ం

# చెడు కొలెస్ట్రాల్ ఎందుకు పెరుగుతోంది? దీని వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయి?

గత కొన్ని సంవత్సరాలుగా అనేక వ్యాధుల పరిధి పెరిగిపోతోంది. చెడు కొలెస్ట్రాల్ పెరగడం అనే సమస్య ఎదురవుతున్నాయి. చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. ఈ రెండు వ్యాధులు ప్రాణాంతకం. ఇప్పుడు కొలెస్ట్రాల్ పెరిగే సమస్య చిన్నవయసులోనే కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. దీంతో గుండెపోటు కేసులు కూడా పెరుగుతున్నాయి. అంతకుముందు పెద్దవాళ్లు చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుందనే సమస్యతో తమ వద్దకు వచ్చేవారని, అయితే గత కొన్నేళ్లుగా 20 నుంచి 30 ఏళ్లలోపు వారిలో కూడా ఈ సమస్య కనిపిస్తోందని వైద్యులు చెబుతున్నారు. ఇంతలో చెడు కొలెస్ట్రాల్ను పెంచే సమస్యకు ప్రజలు ఎందుకు బలి అవుతున్నారనే ప్రశ్న తలెత్తుతుంది. ఈ విషయమై కార్డియాలజిస్ట్ డా.అజిత్ జైన్ మాట్లాడుతూ.. చెడు కొలెస్ట్రాల్ పెరగడానికి ప్రజల అనారోగ్య జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం లేకపోవడం ప్రధాన కారణాలని చెప్పారు. చాలా సందర్భాలలో, పెరిగిన చెడు కొలెస్ట్రాల్ లక్షణాలు చాలా ఆలస్యంగా గుర్తిస్తున్నారు. అటువంటి పరిస్థితిలో ఈ పెరిగిన కొలెస్ట్రాల్ కూడా గుండెపోటుకు కారణం అవుతుంది. శరీరంలో కొలెస్ట్రాల్ ఎంత మోతాదులో ఉండాలి? కొలెస్ట్రాల్లో చాలా రకాలు ఉన్నాయని డాక్టర్ జైన్ వివరించారు. ఇందులో అధిక సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ అంటే మంచి కొలెస్ట్రాల్ మరియు తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ అంటే చెడు కొలెస్ట్రాల్ ఉంటాయి. శరీరంలో మంచి కొలెస్ట్రాల్ 50 లేదా అంతకంటే ఎక్కువ ఉండాలి. అయితే చెడు కొలెస్ట్రాల్ ఎల్లప్పుడూ 100 కంటే తక్కువగా ఉండాలి. అంతకంటే ఎక్కువ ఉంటే వైద్యులను సంప్రదించాలి. చెడు కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు ఏమి జరుగుతుంది? చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల అది గుండెలోని సిరల్లో పేరుకుపోతూనే ఉంటుందని, దాని వల్ల గుండె రక్తాన్ని సరిగ్గా పంప్ చేయలేకపోయి గుండెపోటు వస్తుందని డాక్టర్ జైన్ వివరిస్తున్నారు. అయితే సరైన సమయంలో పరీక్షలు చేయించుకోవడం, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా దీన్ని అదుపులో ఉంచుకోవచ్చు. చెడు కొలెస్ట్రాల్ను ఎలా తగ్గించాలి. జంక్ ఫుడ్ మానుకోండి పరిమిత పరిమాణంలో మాత్రమే స్వీట్లు తినండి శారీరకంగా చురుకుగా ఉండండి తగినంత నిద్ర పొందండి ధూమపానం, మద్యపానం తగ్గించండి.

# తిన్న వెంటనే నిద్రపోవడం ఎంత ప్రమాదమో తెలుసా?

రాత్రి భోజనం చేసిన తర్వాత నేరుగా పడుకునే అలవాటు ఉంటే ఈరోజు నుంచి దీన్ని ఆపేయాలని నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే ఇది జీర్ణవ్యవస్థకు చాలా ఇబ్బందిని కలిగిస్తుంది. తిన్న వెంటనే నిద్రపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు . అందుకే భోజనం చేసిన వెంటనే నిద్రపోకూడదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. తిన్న తర్వాత 2 నుంచి 3 గంటల గ్యాప్ ఉండాలంటున్నారు. తిన్న వెంటనే నిద్రపోవడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు: రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం మధుమేహం వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందని చెబుతున్నారు నిపుణులు. ఈ అలవాటు శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచుతుంది. అందుకే తిన్న వెంటనే నిద్రపోకండి. ఇలా చేయడం వల్ల మధుమేహం, ఊబకాయం వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది జీర్ణ సమస్యలు: రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం వల్ల అనేక జీర్ణ సమస్యలు వస్తాయి. తిన్న వెంటనే నిద్రపోవడం జీర్ణవ్యవస్థపై చెడు ప్రభావం చూపుతుంది. అదే సమయంలో జీర్ణక్రియ నెమ్మదిగా ఉంటుంది. ఆహారం సరిగ్గా జీర్ణం కాక పొట్ట ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. గుండెల్లో మంట: తిన్న వెంటనే నిద్రపోవడం వల్ల గుండెల్లో మంట వస్తుంది. ఎసిడిటీ, గుండెల్లో మంట, గుండెల్లో మంట వంటి సమస్యలు కూడా వస్తాయి. మీరు ఇప్పటికే ఎసిడిటీతో బాధపడుతున్నట్లయితే మీరు తిన్న వెంటనే నిద్రపోకూడదు. జీవక్రియ సమస్యలు ఉండవచ్చు:తిన్నవెంటనే నిద్రపోవడం వల్ల జీవక్రియ సమస్యలు తలెత్తుతాయి. అలాగే, ఇది ఊబకాయం, నిద్ర మరియు ఆరోగ్య సంబంధిత సమస్యలను కలిగిస్తుంది.



# మహిళలు ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభాలు

## • భారత సంస్కృతికి విశేష కృషిచేసిన అహల్యా బాయి హెూల్కర్



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి14(ది క్రైమ్ న్యూస్):** ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మహిళలు మూల స్తంభాలాంటివారని, నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని , గృహిణిగా బాధ్యతలను నిర్వర్తిస్తూనే పలు వ్యాపారాలు, వృత్తులు, ఉద్యోగాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతూ విజయాల బాటలో పయనిస్తున్నారని మహిళా సాధికారత , వ్యాపార వ్యవస్థాపకత కమిటీ చైర్మన్ బెల్లం మాధవి తెలిపారు. స్వదేశీ మేళా ప్రోగ్రాం లో భాగంగా శుక్రవారం రోజున మహిళా ఆర్థిక స్వాలంబన, అభివృద్ధి అంశంపై స్వశక్తి మహిళలకు సెమినార్ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆమె మాట్లాడుతూ మహిళలు చిన్న తరహా, కుటీర పరిశ్రమల వంటివి స్థాపించి తాము స్వయం ఉపాధి పొందడమే కాకుండా ఇతరులకు ఉపాధి కల్పిస్తున్నారన్నారు. మహిళలకు ఆసక్తి ఉన్న రంగంలో ఉపాధి అవకాశాలను వెతుక్కుని స్థిరపడుతున్నారన్నారు. ముఖ్యంగా మహిళలను శక్తివంతం చేయడమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని, వివిధ రంగాల్లో అనేక మహిళా సాధికారత కార్యక్రమాలువిజయవంతంగాకొనసాగుతున్నాయన్నారు. ప్రధానంగా సాధికారత అంటే బాధ్యత తీసుకునే సామర్థ్యమని , జీవితంలో తమ ఎంపికలను తామే నిర్ణయించుకునే హక్కు మహిళలకు ఉందన్నారు. అలాగే లింగ సమానత్వం, లైంగిక వేధింపులు, గృహహింస, చట్టపరమైన హక్కుల వంటి అంశాలపై అవగాహన పెంచడానికి , సాంప్రదాయ నైపుణ్యాలను అప్ గ్రేడ్ చేయడానికి, అదే సమయంలో కొత్త నైపుణ్యాలను ప్రోత్సహించడానికి వివిధ నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలలో మహిళలు తప్పకుండా పాల్గొనాలన్నారు. ఇవన్నీ కూడా మహిళలకు సాధికారత కల్పించే అంశాలేనన్నారు.

ముఖ్యంగా మహిళలు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని, జీవనోపాధిని మెరుగుపరచుకోవాలన్నారు. అనంతర కాలాంశంలో లోకమాత , ధీరవనిత అహల్యబాయి హెూల్కర్ గురించి కేశవ మెమోరియల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్, స్వదేశీ జాగరణ్ మంచ్ తెలంగాణ ప్రాంత మహిళా ప్రాంత మహిళా ప్రముఖ్,డా. కళ్లెం స్వప్న మాట్లాడారు. భారతదేశ సంస్కృతికి అహల్య భాయి విశేష కృషి చేశారని, ఆమె చేసిన కృషికి గుర్తింపుగా ఆమె పేరిట శ్రీ శక్తి పురస్కారాన్ని నెలకొల్పారని చెప్పారు. పరిపాలన సమయంలో అహల్య భాయి సేవకు, దానధర్మాలకు మారుపేరుగా నిలిచారన్నారు. మమ్మదీయుల దాడుల్లో శిథిలమైన అనేక దేవాలయాలను పునర్నిర్మించారన్నారు. హిందూ ధర్మ పునరుత్తేజ్జానికి ఆమె విశేష కృషి చేశారన్నారు. శుక్రవారం మధ్యాహ్నం పాడిపంట, రైతు ఆర్థిక స్వాలంబన సెమినార్ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఎన్నారై సామ ఎల్లారెడ్డి హాజరై మాట్లాడారు. వ్యవసాయం అనేక విషయాల సమ్మిళితమని , ప్రధానంగా వ్యవసాయభివృద్ధి, గ్రామీణభివృద్ధితో దగ్గరి సంబంధం కలిగి ఉందన్నారు. గ్రామీణ జనాభాలో ఎక్కువమంది ఏదో రూపంలో వ్యవసాయంలో నిమగ్నమై ఉన్నారని తెలిపారు. అత్యధిక వ్యవసాయ ఉత్పత్తి గ్రామీణ ప్రాంతాల్లోనే జరుగుతుందన్నారు. రసాయన వ్యవసాయం కంటే ప్రకృతి వ్యవసాయమే సంపూర్ణ వ్యవసాయ విధానమే శ్రేయస్కరమన్నారు. ప్రకృతి వ్యవసాయం నేల పునరుత్పత్తి , నీరు, గాలి నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుందని, పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని ఉత్పత్తి చేస్తుందన్నారు. సమగ్ర వ్యవసాయంతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, పంటలతో అనుసంధానానికి ఎన్నో రంగాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా రైతులు వారి ప్రాంతంలో ఉన్న వనరులను అనుసరించి వ్యవసాయంపై శ్రద్ధ చూపితే మన సాంప్రదాయ వృత్తిగా ఉన్న వ్యవసాయంలో అంటూనే కుటుంబానికి అదనపు ఆదాయం , ఉపాధి కలిగించు కోవచ్చన్నారు. పాడి పశు వులు , సేంద్రియ ఎరువుల ఉత్పత్తి , కూరగాయల సాగు వంటివి సమగ్ర వ్యవసాయ విధానంలో రైతులకు అనుకూలమైనవన్నారు. సమగ్ర వ్యవసాయ విధానంతో రైతుకి ఆర్థిక అభివృద్ధి, వ్యవసాయానికి ప్రగతి అన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్వదేశీ జాగరన్ మంచ్ తెలంగాణ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ బల్ల స్వప్న, రాష్ట్ర సేవికాసమితి జిల్లా కార్యవాహిక బూర్ల విజయలక్ష్మి, సహ కార్య వాహిక కామారపు మంజుల, నగర కార్యవాహిక కళ్లెం కవిత, పాక సంధ్య రేఖా, రమ, స్వరూపరాణి, ప్రముఖ న్యూట్రిషనిస్ట్ కాచం దీప్తి లతో పాటు కరీంనగర్ డైరీ చైర్మన్, స్వదేశీ మేళ కన్వీనర్ రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో బిజిగిర్ షరీఫ్ గ్రామంలో షబేబరాత్ వేడుకలు



**జమ్మికుంట ఫిబ్రవరి 14 (ది క్రైమ్ న్యూస్):** ముస్లింల పవిత్ర మాసమైన షాబాన్ సందర్భంగా జమ్మికుంట మండలం బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని జామే మస్జిద్ మరియు హజ్రత్ సయ్యద్ ఇంకుషావలీ రహమతుల్లాహ్ అలై దర్గాలో గురువారం రాత్రి భక్తి పారవశ్యంతో ముస్లిం సోదరులు షబేబరాత్ వేడుకలు జరుపుకున్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మానవులందరి భవిష్యత్తుకు షబ్ ఎ-బరాత్ రాత్రి మార్గనిర్దేశనం చేస్తాడని ముస్లింల విశ్వాసం, ఈరోజు అల్లాహ్ తన భక్తుల 'రిజక్ (జీవనోపాధి)ని తదుపరి సంవత్సరానికి నిర్ణయిస్తాడు. రాబోయే ఏడాదికి ఎవరు ఏమి సాధిస్తారు? ఎవరికి ఎంత జీవనోపాధి లభిస్తుంది? ఇలా ప్రతి ముస్లిం యొక్క విధిరాత ఈరాత్రి నిర్ణయించబడుతుంది. అల్లాహ్ అందరి పాపాలు క్షమించడమే కాకుండా, ఏడాది పొడవునా చేయవలసిన కార్యాలను కూడా తన సేవకులలో ప్రతి ఒక్కరికీ పంచిపెడతాడు.ప్రతి వ్యక్తి ఏడాదిలో చేసిన పాప పుణ్యాల లెక్కలు కూడా ఈ రాత్రికి అల్లాహ్ ఎదుట ప్రవేశపెట్టబడుతాయి అని ప్రతి ముస్లింల విశ్వాసం. షబ్ ఎ-బరాత్ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేసినారు. పవిత్ర ఖురాన్ ను పఠించినారు. మానవజాతి శ్రేయస్సు కోసం దువా చేసినారు. జామే మస్జిద్ లో మత గురువులు మౌలానా నియాజ్ రజా గారు, మౌలానా యాసీన్ గారు మరియు ఖాజా పాషా గారు అల్లాహ్ సందేశాలను, ఖురాన్ లోని సూక్తులను వివరించారు. ప్రత్యేక నమాజు చదివించినారు. అనంతరం మౌలానా యాసీన్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త (స) సతీమణి హజ్రత్ అయిషా ఒకసారి అర్ధరాత్రి నిద్రలేచి చూసేసరికి మొహమ్మద్ ప్రవక్త కనిపించలేదు. ఆమె వెతుక్కుంటూ బయటికి వెళ్లింది. జన్నతుల్ బఖీ అనే ఖనన వాటికలో సమాధుల మధ్య (ప్రవక్త (స) కనిపించారు. హుటాహుటిన ఆయన దగ్గరికి వెళ్లింది. భార్యను చూసిన ప్రవక్త (స) 'అయిషా! నన్నే అనుమానిస్తున్నావా? అల్లాహ్ మన్నింపు, కారుణ్యం కురిసే చేయి ఇది, అందుకే ఈ సమాధుల్లో శాశ్వతంగా నిద్రిస్తున్న వారి మన్నింపు కోసం అల్లాహ్ ను వేడుకుంటున్నాను' అని తన సతీమణికి వివరణ ఇచ్చారు ముహమ్మద్ ప్రవక్త (స).షాబాన్ నెల 15వ తేదీ అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన ఇస్లామీయ చరిత్రలో నిలిచిపోయింది. రంజాన్ నెలకు 15 రోజుల ముందు జరిగిన ఈ ఘటనను "షబే బరాత్"గా జరుపుకొంటారు అని చెప్పినారు.ఈ రోజు రాత్రంతా ముస్లింలు జాగారం చేస్తూ మసీదుల్లో నమాజులు ఆచరించారు.షాబాన్ మాసంలో మృతి చెందిన తమ పూర్వీకుల ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి యొక్క సమాధుల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేసినారు.తమ పూర్వీకుల సమాధులను సందర్శించినారు. వారి మగ్ఫిరత్ (మన్నింపు)కోసం దువా చేసినారు. దువా అంటే వేడుకోలు షాబాన్ నెల తొలి పదిహేను రోజులు ప్రవక్త (స) ఉపవాసాలు పాటించి రమజాన్ కు సంసిద్ధులయ్యే వారు. శుభాలు సమృద్ధిగా వర్షించే షాబాన్ నెలలో నిర్లక్ష్యానికి తావివ్వకుండ రంజాన్ నెలను స్వాగతించే విధంగా ఎవరికి వారు సన్నద్ధం కావాలి. వీలైనన్ని ఎక్కువ ప్రార్ధనలు చేసి దైవ సాన్నిధ్యాన్ని పొందాలి' అంటారు అబ్దుల్ ఖాదిర్ జిలాని రహ్మతుల్లా అలైహ్. సమాధులను సందర్శించడం వల్ల కనువిప్పు కలుగుతుందని ఉలేమాలు షబే బరాత్ సందేశాన్ని వివరించినారు. ఖబరస్తాన్ (ఖనన వాటిక)లో ప్రవేశించేటప్పుడు అస్సలాము అలైకుం 'యా ఆహలల్ ఖుబూర్' అని చెబుతూ లోనికి ప్రవేశించారు. 'సమాదుల్లో నిద్రిస్తున్న మీపై శాంతి శుభాలు కురియుగాక అన్నది దాని అర్థం. ముస్లిం సోదరులు అందరు కలిసి దర్గాలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ ముర్తుజాషావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలి రహమతుల్లాహ్ ఆలై సమాధులకు దర్శించుకునీ చాదర్లు సమర్పించారు. ముస్లిం సోదరులు రాత్రంతా జాగరము చేసినారు.ఈ వేడుకల్లో జమ్మికుంట మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్. అంకుషావలి గారుబీ దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్,దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం,దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌపిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు గౌసుద్దీన్బీజలీల్, ఇమ్రాన్ హుస్సేన్ ,అల్తాఫ్ ఇమ్రాన్ ,తాజ్, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య గిరీంద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి



**శంకరపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టులో నిర్వహిస్తున్న శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు శుక్రవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి పట్టు వస్త్రాలు, పూలమాల సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు పూర్ణకుంభం స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ.....దేశంలో మరెక్కడా లేని మత్స్య గిరీంద్ర స్వామి ఆలయం తన నియోజకవర్గం పరిధిలో ఉండడం ఆ స్వామివారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. కొత్తగట్టు గ్రామ ప్రజలే కాకుండా నియోజకవర్గ ప్రజలంతా మత్స్య గిరింద్రుని కరుణాకటాక్షాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ కొండపైన ఆలయ పరిసరాలు అహ్లాదకరమైన వాతావరణాన్ని కలిగి ఉండడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటుందని కొనియాడారు. తాను ఎమ్మెల్యేగా ఆలయాభివృద్ధికి కృషి చేస్తూ ప్రత్యేక దృష్టి సారించి ఆలయానికి కొత్త హంగులు కల్పిస్తుండడంతో ఆలయం దశలవారీగా అభివృద్ధి చెందుతోందని ఆలయంలో భక్తుల సౌకర్యాలను మెరుగుపరచేందుకు మరింత కృషి చేస్తానని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కొత్తగట్టు దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, టిపీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శులు గట్టు తిరుపతి,బండారు తిరుపతి, మహిళా కాంగ్రెస్ మండలాధ్యక్షురాలు పద్మ, కొత్తగట్టు గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుపతి, ఆలయ పూజారి మురళీధర చారితోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వల్లంపట్లలో ఉచిత పశువైద్య శిబిరం



**ఇల్లంతకుంట (ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో కరీంనగర్ పశుగణావృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పశువులకు గర్భకోశ వ్యాధి, చూడి పరిక్షలు నిర్వహించి దూడలకు నట్టల మందులు తాగించారు. కార్యక్రమంలో మండల పశువైద్య సహాయకులు లచ్చయ్య, గోపాలమిత్ర సూపర్వైజర్ రాములు, గొపాలమిత్రులు రమేష్, రాజయ్య, రంజాన్, పశు వైద్య సిబ్బంది, డైరీ చైర్మన్ మల్లేశం పాడి రైతులు పాల్గొన్నారు.

## చలో గాంధీభవన్‌కు తరలిన శంకరపట్నం యువజన కాంగ్రెస్ నాయకులు



**శంకరపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలానికి చెందిన మహమ్మద్ షారుక్,అజయ్,రాజు, రంజిత్ శ్రీనివాస్ తో పాటు పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షుడిగా జక్కిడి శివచరణ్ ఎన్నికైన సందర్భంగా హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన యువజన కాంగ్రెస్ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తరలివెళ్లారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత....ఒకరు రిమాండ్



**ఇల్లంతకుంట (ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం నరసక్కపేట శివారులోని వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను శుక్రవారం సాయంత్రం పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గన్నేరువరం మండలం చొక్కారావుపల్లికి చెందిన కాంపల్లి రవి(32)అనే వ్యక్తి వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా ఇసుకతో సహా ట్రాక్టర్ ను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి పట్టబడిన నిందితుడిని రిమాండ్ చేసినట్లు ఇల్లంతకుంట ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

## కాటమయ్య రక్షణ కిట్టుపై అవగాహన





**ముత్తారం.ఫిబ్రవరి.14.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్, ఓడేడు గ్రామాల్లోని గీత కార్మికులకు అడవి శ్రీరాంపూర్లోని ఎల్లమ్మ ఆలయం వద్ద శుక్రవారం మంథని ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్ కాటమయ్య రక్షణ కిట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కే సమయంలో ప్రమాదాలు జరుగకుండా కాటమయ్య రక్షణ కిట్ ఉపయోగించే విధానం గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్ మాట్లాడుతూ గీత కార్మికులు కాటమయ్య రక్షణ కిట్లపై అవగాహన పెంచుకోవాలని తద్వారా కల్లు గీసే సమయంలో ప్రమాదాల నుండి రక్షణ పొందుతారని తెలిపాడు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది రఘురాం,రాజ్ కుమార్, శ్రీనివాస్, శిక్షకులు, గీత కార్మికులు, తదితరులున్నారు.

# ఈడెన్ గార్డెన్స్‌లో 2025 ఐపీఎల్ ఫైనల్?


### త్వరలోనే ఐపీఎల్ 2025 పూర్తి షెడ్యూల్ విడుదల

### మార్చి 21న ఇండియన్ ప్రీమియర్ లీగ్ మొదలు



క్రికెట్ ఫ్యాన్స్‌కు కిక్ ఇచ్చే టోర్నమెంట్లు వరుసగా వస్తున్నాయి. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ, ఆ తర్వాత ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఒకదాని తర్వాత ఒకటి జరగనున్నాయి. దీంతో ఈ ఫిబ్రవరి నుంచి దాదాపు మే వరకు ఫ్యాన్స్‌కి అన్‌లిమిటెడ్ క్రికెట్ ఎంటర్‌టైన్‌మెంట్ లభించనుంది. ఈ నెల 19న ప్రారంభమయ్యే ఛాంపియన్స్ ట్రోఫీ మార్చి 9న ముగుస్తుంది. ఆ వెంటనే మార్చి 21న 2025 ఇండియన్ ప్రీమియర్ లీగ్2025 సీజన్ ప్రారంభమవుతుందని భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు స్పష్టం చేసింది. అయితే ఐపీఎల్ 18వ ఎడిషన్ మొత్తం షెడ్యూల్ ఇంకా విడుదల కాలేదు. కేవలం 38 రోజుల్లో టోర్నమెంట్ ప్రారంభం కానుంది. దీంతో త్వరలోనే బీసీసీఐ ఐపీఎల్ పూర్తి షెడ్యూల్ విడుదల చేస్తుందని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. స్పోర్ట్స్ టాక్ రిపోర్ట్ ప్రకారం, ఒక వారంలో, బీసీసీఐ 2025 సీజన్ పూర్తి షెడ్యూల్‌ను ప్రకటించనుంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభమయ్యే ముందే ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)తో ఎవరు తలపడుతారో తెలిసిపోతుంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఈవెంట్‌ను ప్రారంభించడం ఐపీఎల్ ట్రెడిషన్. కాబట్టి మార్చి 21న కేకేఆర్‌తో మొదటి మ్యాచ్ ఎవరు ఆడతారో వేచి చూడాలి. ఈసారి ఈడెన్ గార్డెన్స్ ఐపీఎల్ 18వ ఎడిషన్ చివరి మ్యాచ్‌కి ఆతిథ్యం ఇస్తుందని భావిస్తున్నారు. ప్లేఆఫ్ 2 కూడా కోల్‌కతాలో ఆడే అవకాశాలు ఉన్నట్లు భావిస్తున్నారు. ప్లేఆఫ్ 1, ఎలిమినేటర్ మ్యాచ్‌ల విషయానికొస్తే, అవి సన్‌రైజర్స్ హైదరాబాద్ హోమ్ గ్రౌండ్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతాయని సమాచారం. ఈ సీజన్‌లో మొత్తం 74 మ్యాచ్‌లకు 10 జట్లకు 11 వేదికలను ఉపయోగించనున్నట్లు గతంలో నిర్ధారించారు. దీంతో రాజస్థాన్ రాయల్స్ న్యూట్రల్ వెన్యూలో రెండు హోమ్ మ్యాచ్‌లు ఆడుతుంది. అంటే రాజస్థాన్ జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో ఐదు మ్యాచ్‌లు, అస్సాంలోని బర్సాపరా క్రికెట్ స్టేడియంలో రెండు మ్యాచ్‌లు ఆడనుంది. అలానే ఢిల్లీ క్యాపిటల్స్ , గత సంవత్సరం మాదిరిగానే, వైజాగ్ స్టేడియంలో తమ రెండు హోమ్ మ్యాచ్‌లను ఆడనుంది. మిగిలిన హోమ్ గేమ్‌లు (ఐదు) ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరుగుతాయి. పిచ్ క్వాలిటీని మెయింటైన్ చేయడానికి.. లోకల్ మ్యాచ్‌లు, ప్రాక్టీస్ సెషన్లు లేదా సీజన్‌కు ముందు ఏదైనా అనధికారిక ఈవెంట్లకు ఐపీఎల్ వెన్యూలను ఉపయోగించకూడదని స్టేట్ అసోసియేషన్లకు బీసీసీఐ స్పష్టం చేసింది. అలానే మొదటి సారి 2025లో ఐసీసీ ప్లేయర్స్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చేస్తున్నారు. క్రికెటర్లు చేసే తప్పులకు ఐసీసీ రూల్స్ ప్రకారం చర్యలు ఉంటాయి. ఈ నిబంధనలతో, స్లో ఓవర్ రేట్ల కారణంగా కెప్టెన్లు, జట్లపై భారీ జరిమానాలు ఉండవచ్చు. కొన్ని గత ఎడిషన్ల మాదిరిగా, 2025లో మిడ్-సీజన్ ట్రాన్స్‌ఫర్ విండో ఉండదు. దీని వలన జట్లు తమ స్క్వాడ్‌లను ప్రారంభం నుంచి కచ్చితంగా ప్లాన్ చేసుకోవాలి. మార్చి 21కి ముందే తమ స్క్వాడ్‌లతో ఆయా ఫ్రాంచైజీలు ప్రీ-సీజన్ శిక్షణా శిబిరాలకు సిద్ధమవుతున్నాయి. గతంలో కొన్ని ఐపీఎల్ మ్యాచ్‌లను నిర్వహించిన గౌహతి, ధర్మశాలకు మళ్లీ అవకాశం ఇవ్వనున్నారు. గత సీజన్‌లో వివాదాస్పదంగా మారిన ఇంపాక్ట్ ప్లేయర్ రూల్, 2025 లో కూడా అమల్లో ఉంది.

## స్పోర్ట్స్




## ఛాంపియన్‌గా నిలిచిన జట్టుకు 20కోట్లు

### 53 శాతం పెరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ప్రైజ్ మనీ

### ప్రకటించిన ప్రైజ్ మనీ మొత్తాన్ని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్

2025 ఛాంపియన్స్ ట్రోఫీకి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా, అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ప్రైజ్ మనీని ప్రకటించింది. 8 జట్ల మధ్య జరిగే ఈ టోర్నమెంట్ కోసం ఐసీసీ భారీ ప్రైజ్ మనీని అందించనుంది. విశేషమేమిటంటే, గత ఛాంపియన్స్ ట్రోఫీతో పోలిస్తే ప్రైజ్ మనీని 53% పెంచారు. అదే సమయంలో, గ్రూప్ దశలో మ్యాచ్‌లు గెలిచినందుకు జట్లకు ప్రత్యేకంగా డబ్బు అందనుంది. టోర్నమెంట్‌లో చివరి స్థానంలో నిలిచిన జట్టు కూడా ఖాళీ చేతులతో తిరిగి రాదన్నమాట. 8 సంవత్సరాల తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ తిరిగి రాబోతోంది. ఈ టోర్నమెంట్ ఇంతకు ముందు 2017 సంవత్సరంలో జరిగింది. ఈసారి ప్రైజ్ మనీ మునుపటి ఎడిషన్‌తో పోలిస్తే 53% పెంచారు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ మొత్తం ప్రైజ్ మనీ %ఖువి%6.9 మిలియన్లు. ఈసారి ఛాంపియన్‌గా నిలిచిన జట్టుకు 2.24 మిలియన్ అమెరికన్ డాలర్లు అంటే దాదాపు 20 కోట్ల రూపాయలు అందనున్నాయి. అదే సమయంలో, రన్నరప్ జట్టుకు 1.12 మిలియన్ డాలర్లు అంటే దాదాపు 10 కోట్ల రూపాయలు లభిస్తాయి. దీనితో పాటు, సెమీ-ఫైనల్లో ఓడిన రెండు జట్లకు కూడా దాదాపు రూ.5 కోట్ల ప్రైజ్ మనీ దక్కనున్నాయి. ప్రత్యేకత ఏమిటంటే గ్రూప్ దశలో ఎలిమినేట్ అయ్యే జట్లు కూడా ఖాళీ చేతులతో వెళ్లవు. ఐదవ లేదా ఆరవ స్థానంలో నిలిచిన జట్లకు 3.5 లక్షల డాలర్లు, అంటే దాదాపు 3 కోట్ల రూపాయలు లభిస్తాయి. అదే సమయంలో, 7వ, 8వ స్థానాల్లో నిలిచిన జట్లకు 1 లక్ష 40 వేల డాలర్లు అంటే 1 కోటి 20 లక్షల రూపాయలు అందనున్నాయి. ఇది కాకుండా, గ్రూప్ దశలో ప్రతి విజయానికి 34 వేల డాలర్లు అంటే సుమారు 30 లక్షల రూపాయలు దక్కనున్నాయి. మరోవైపు, ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నందుకు ఎనిమిది జట్లకు %వి%125,000 అంటే విడివిడిగా సుమారు రూ.1 కోటి ఇవ్వనున్నారు.

## బుమ్రా అత్యుత్తమ బౌలర్లలో ఒకడు

### బుమ్రా లేకుండా గెలవడం నేర్చుకోండి

### ఛాంపియన్స్? ట్రోఫీలో టీమ్ఇండియానే ఫేవరెట్

### టీమ్ఇండియా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్

2025 ఛాంపియన్స్? ట్రోఫీకి భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా దూరం అవ్వడం అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది. పలువురు మాజీలు కూడా బుమ్రా లేకపోతే భారత్ కష్టపడాల్సి వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో టీమ్ఇండియా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ ఇంట్రెస్టింగ్ స్టేట్?మెంట్ ఇచ్చాడు. బుమ్రా లేకపోయినా కూడా టీమ్ఇండియా మ్యాచ్ ఆడడం నేర్చుకోవాలని అన్నాడు. 'ఛాంపియన్స్? ట్రోఫీలో ఇప్పటికీ టీమ్ఇండియానే ఫేవరెట్ అని నమ్ముతున్నాను. బుమ్రా అత్యుత్తమ బౌలర్లలో ఒకడు. మ్యాచ్?ను గెలిపించగల సత్తా అతడికి ఉంది. అయితే బుమ్రా లేకపోయినా, జట్టులో జడేజా, షమీ, అర్షదీప్, కుల్దీప్?లాంటి అనుభవజ్ఞులు ఉన్నారు. టీమ్ఇండియా ఫేవరెటే, అందుకే ఫేవరెట్?లాగే మాదిరిగానే ఆడాల్సి ఉంటుంది. మనం టోర్నీ గెలవాలని అనుకుంటే, బుమ్రా లేకపోయినా సరే మ్యాచ్? ఆడడం నేర్చుకోవాలి' అని హర్భజన్ తన యూట్యూబ్? ఛానెల్? చిట్?చాట్?లో అభిప్రాయపడ్డాడు. 'భారత్ జట్టు సామర్థ్యం చూసి తర్వాతే టీమ్ఇండియా ఫేవరెట్ అని అంటున్నా. రోహిత్, విరాట్ ఫామ్?లోకి వచ్చారు. శుభ్?మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ నిలకడగా పరుగులు సాధిస్తున్నారు. ఓవరాల్?గా బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాల్లో మనోళ్లు అద్భుతంగా రాణిస్తున్నారు. అయితే డెత్ ఓవర్లలో ప్రత్యర్థి జట్లకు స్వల్ప పరుగులు అవసరమైనప్పుడు మాత్రం బుమ్రా గుర్తొస్తాడు' అని భజ్జీ పేర్కొన్నాడు.గతనెల ఆస్ట్రేలియా పర్యటనలో సిడ్నీలో జరిగిన చివరి టెస్ట్ సందర్భంగా బుమ్రాకు వెన్నునొప్పి వచ్చింది. ఆ టెస్టు రెండో ఇన్నింగ్స్?లో బౌలింగ్ చేయలేదు. అప్పటి నుంచి బుమ్రా ఆటకు దూరంగా ఉన్నాడు. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్?సీఏ)లో వైద్య బృందం పర్యవేక్షణలో ఉన్నాడు. ప్రస్తుతం అతడి మెడికల్ రిపోర్ట్? బాగానే ఉన్నా, రిస్క్ తీసుకోవడం ఇష్టం లేని సెలక్షన్ టీమ్ బుమ్రాకు రెస్ట్ ఇచ్చింది.




## భారత జట్టులో ఐదుగురు స్పిన్నర్లు

### స్పిన్ బలగంతో చాంపియన్స్ ట్రోఫీ బరిలోకి భారత్

ఈనెల 19 నుంచి ప్రారంభమయ్యే ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి భారత్ స్పిన్ బలగంతో సిద్ధమైంది. ఎన్నడూ లేని విధంగా జట్టులో ఐదుగురు స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా రూపంలో అందుబాటులో ఉన్నారు. ఈసారి టోర్నీలో భారత్ ముందడుగు వేయాలంటే స్పిన్నర్లు అంచనాలను అందుకోవాలిసిందే. మెగాటోర్నీ పాకిస్థాన్ లో జరుగుతున్నప్పటికీ, భారత్ ఆడే మ్యాచ్ లు మాత్రం దుబాయ్ లో జరుగుతాయి. అయితే దుబాయ్ పిచ్ స్పిన్ కు మరీ అంతగా సహకరించక పోయినా ఓ మోస్తరుగా యూజ్ అవుతాయి. ఇటీవలే ఐఎల్ టీ20 టోర్నీ జరగడంతో పిచ్ కాస్త స్పిన్ కు అనుకూలించే అవకాశముందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. మూడు లీగ్ మ్యాచ్ లతో పాటు అన్నీ అనుకున్నట్లు జరిగితే సెమీస్, ఫైనల్ లాంటి మరో రెండు నాకౌట్ మ్యాచ్ లు ఇక్కడ జరిగే అవకాశముంది. ఈ పిచ్ ను అంచనా వేసే ఐదుగురు స్పిన్నర్లను స్క్వాడ్ లోకి తీసుకున్నారని తెలుస్తోంది. హెడ్ కోచ్ గా బాధ్యతలు స్వీకరించాక, వీలైనంత ఎక్కువ మంది ఆల్ రౌండర్లను తుది జట్టులో ఆడించేందుకే గౌతం గంభీర్ మొగ్గు చూపుతున్నాడు. తాను బాధ్యతలు స్వీకరించిన కొత్తలో స్పెషలిస్టు బ్యాటర్లను కూడా బౌలింగ్ నేర్చుకోమని సూచించాడు. తాజాగా ఎదురైన ఓటముల నేపథ్యంలో తన దూకుడు కాస్త తగ్గింది. అయితే జట్టులో ఆల్ రౌండర్లు ఉండాలనే తన విధానానికే సై అంటున్నాడు. అటు బ్యాటింగ్ లోనూ, ఇటు బౌలింగ్ లోనూ భారత్ కు అనేక ప్రయోజనాలు ఆల్ రౌండర్ల వల్ల సిద్ధిస్తాయి. డీప్ బ్యాటింగ్ లైనప్ తోపాటు అనేక బౌలింగ్ ఆప్షన్లు కనిపిస్తాయి. ఇంగ్లాండ్ తో ఇటీవల జరిగిన రెండు వైట్ బాల్ సిరీస్ ల్లోనూ మనం ఈ తేడాను గమనించవచ్చు. సీమ్ ఆల్ రౌండర్ల కొరత ఉండటంతోనే స్పిన్ ఆల్ రౌండర్ల వైపు గంభీర మొగ్గు చూపాడని తెలుస్తోంది. నిజానికి నాన్ ట్రావెలింగ్ రిజర్వ్ కేటగిరీలో సీమ్ ఆల్ రౌండర్ శివమ్ దూబేను కూడా రెడీ చేసినట్లు సమాచారం. తురుపు ముక్క జస్ ప్రీత్ బుమ్రా గాయంతో టోర్నీకి దూరం కావడం, గాయం నుంచి కోలుకున్న మహ్మద్ షమీ అంతగా ప్రభావం చూపించకపోవడంతో కొత్త పేసర్లు హర్షిత్ రానా, అర్షదీప్ లను కూడా స్క్వాడ్ లోకి తీసుకున్నారు. ఒకవేళ షమీ గాయం తిరగబెడితే వీరిద్దరే పేస్ భారాన్ని మోయాలి. దీంతో అనుభవజ్ఞులైన స్పిన్నర్లకు పెద్ద పీట వేశారని తెలుస్తోంది. పిచ్, ప్రత్యర్థిని బట్టి ఇద్దరు ఫ్రంట్ లైన్ స్పిన్నర్లు వరుణ్ యాదవ్, కుల్దీప్ యాదవ్ లకు తుదిజట్టులో చోటు కల్పించే అవకాశం ఉంది. వీరితోపాటు అక్షర్ పటేల్, రవీంద్ర జడేజాలకు తుదిజట్టులో చోటు ఖాయమని చెప్పవచ్చు. న్యూజిలాండ్ వంటి జట్టుపై వాషింగ్టన్ సుందర్ ఎఫెక్టివ్ గా పని చేస్తాడు. ఇలా పలు ప్రత్యామ్నాయాలను టీమ్ మేనేజ్మెంట్ పరిశీలిస్తోంది. ఇక దుబాయ్ లో పిచ్ పొడి బారి క్రాక్స్ రాకుండా గడ్డితో కప్పి ఉంచడంతో స్పిన్నర్లకు ఏ మేరకు సహకరిస్తుందోనని పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఏదేమైనా టీమిండియా నాకౌట్ చేరుకోవడం స్పిన్నర్లపైనే ఆధారపడి ఉందని చెప్పుకోవచ్చు.

## విరాట్ కోహ్లీ రికార్డ్‌ను బ్రేక్..

### అత్యంత వేగంగా 6 వేల పరుగుల మైలురాయి

### చరిత్ర సృష్టించిన బాబర్ ఆజామ్

పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజామ్ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ వన్డేల్లో అత్యంత వేగంగా 6 వేల పరుగుల మైలురాయి అందుకున్న బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. ఈ క్రమంలో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రికార్డ్‌ను బ్రేక్ చేశాడు. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో జరుగుతున్న ముక్కోణపు వన్డే సిరీస్ ఫైనల్లో బాబర్ ఆజామ్ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఫకార్ జమాన్‌తో ఇన్నింగ్స్ ప్రారంభించిన బాబర్ ఆజామ్.. జాకోబ్ డఫ్ఫీ వేసిన ఏడో ఓవర్‌లో ఓవర్‌పిచ్‌డ్ డెలివరీని కవర్స్ వైపు ఆడి 6000 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. 123వ ఇన్నింగ్స్‌లోనే బాబర్ ఆజామ్ ఈ ఫీట్ సాధించి.. హషిమ్ ఆమ్లాను సమం చేశాడు. ఈ క్రమంలో విరాట్ కోహ్లీని వెనక్కి నెట్టాడు. భారత మాజీ కెప్టెన్ 136 ఇన్నింగ్స్‌ల్లో 6వేల పరుగులు పూర్తి చేశాడు. కేన్ విలియమ్సన్, డేవిడ్ వార్నర్ 139 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించగా.. శిఖర్ ధావన్ 140 ఇన్నింగ్స్‌ల్లో 6 వేల పరుగులను పూర్తి చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో బాబర్ ఆజామ్ 26 ఏళ్ల పాత రికార్డ్‌ను అధిగమించాడు. 1992 వరల్డ్ ఛాంపియన్స్‌లో పాకిస్థాన్ మాజీ ఓపెనర్ సయిూద్ అన్వర్ 150 ఇన్నింగ్స్‌ల్లో 6000 పరుగుల చేసి ఆ దేశం తరఫున అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన బ్యాటర్‌గా నిలిచాడు. తాజా బాబర్ ఆజామ్ అతన్ని అధిగమించాడు. బాబర్ ఆజామ్ ఇప్పటికే వన్డేల్లో అత్యంత వేగంగా 5వేల పరుగులు చేసిన బ్యాటర్‌గా రికార్డు సాధించాడు. 2023లో 97 మ్యాచ్‌ల్లో అతను ఈ ఘనతను అందుకున్నాడు. వన్డే ప్రపంచకప్ 2023 అనంతరం బాబర్ ఆజామ్ పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. గత ఏడు ఇన్నింగ్స్‌ల్లో 2 హాఫ్ సెంచరీలు మాత్రమే చేశాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు వామప్‌గా జరుగుతున్న తాజా సిరీస్‌లోనూ బాబర్ ఆజామ్ దారుణంగా విఫలమయ్యాడు. తాజా మ్యాచ్‌లోనూ 29 పరుగులే చేసి వెనుదిరిగాడు. ఔటైన ఫ్రస్టేషన్‌లో బ్యాట్‌ను కిందపడేసాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. సౌతాఫ్రికాతో జరిగిన గత మ్యాచ్‌లో 23 పరుగులే చేసిన బాబర్ ఆజామ్.. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 10 పరుగులే చేసి విఫలమయ్యాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు అతని పేలవ ఫామ్ పాకిస్థాన్ జట్టును ఆందోళనకు గురిచేస్తోంది.

## మార్చి 23న రాజస్థాన్‌తో తలపడనున్న హైదరాబాద్!?

### తొలి మ్యాచ్‌ను సొంత మైదానంలో ఆడే అవకాశం!

క్రికెట్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 మరికొన్ని రోజులు ప్రారంభంకానుంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ముగిసిన కొద్ది రోజుల్లోనే ఈ క్రేజీ టీ20 లీగ్ స్టార్ట్ అవ్వనుంది. అయితే, ఇంకా కిక్ ఇచ్చే వార్త ఏంటంటే.. ముందుగా షెడ్యూల్ చేసిన తేదీ (మార్చి 23) కంటే ఒకరోజు ముందే సీజన్ స్టార్ట్ కానుంది. మార్చి 22న 18వ ఎడిషన్ ఐపీఎల్ ప్రారంభంకానుంది. ఈ మేరకు క్రిక్‌బజ్ వర్గాలు పేర్కొన్నాయి. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరగనుంది. ఇక గత సీజన్‌లో ఫైనల్‌కు చేరిన సన్‌రైజర్స్ హైదరాబాద్ తన తొలి మ్యాచ్‌ను సొంత మైదానం ఉప్పల్ స్టేడియంలో ఆడనుంది. రాజస్థాన్ రాయల్స్‌తో మార్చి 23న తలపడనున్నట్లు కథనాలు పేర్కొన్నాయి. ఐపీఎల్ 2025 సీజన్ ఫైనల్ మ్యాచ్ మే 25న జరిగే అవకాశం ఉంది. అయితే, ఐపీఎల్ వర్గాల నుంచి మాత్రం అధికారికంగా దీనిపై ఎలాంటి ప్రకటన వెలువడలేదు. షెడ్యూల్‌కు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. మొత్తం మ్యాచ్‌లు 12 మైదానాల్లో జరగనున్నాయి. అహ్మదాబాద్, ముంబయి, చెన్నై, బెంగళూరు, లఖ్‌నవూ, ముల్లాన్‌పుర్, దిల్లీ, జైపుర్, కోల్‌కతా, హైదరాబాద్ స్టేడియాలతోపాటు గువాహటి, ధర్మశాల కొన్ని మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. రాజస్థాన్ రాయల్స్‌కు గువాహటి రెండో హోం గ్రౌండ్‌గా.. పంజాబ్ కింగ్స్‌కు ధర్మశాల రెండో సొంత మైదానంగా ఉండనున్నాయి. మొత్తం 10 టీమ్స్ ఐపీఎల్ 2025 సీజన్‌లో పోటీ పడనున్నాయి. ఆర్సీబీ కొత్త కెప్టెన్‌గా రజత్ పటీదార్ నియమితులైన సంగతి తెలిసిందే. ఇప్పటికే ముంబయికి హార్దిక్, చెన్నైకి రుతురాజ్ గైక్వాడ్, హైదరాబాద్‌కు పాట్ కమిన్స్, గుజరాత్‌కు గిల్, లఖ్‌నవూకు రిషభ్ పంత్, రాజస్థాన్‌కు సంజుశాంసన్, పంజాబ్ కింగ్స్‌కు శ్రేయస్ అయ్యర్ ఉన్నారు. ఐతే, కోల్‌కతా నైట్‌రైడర్స్, దిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్లను నియమించాల్సిఉంది. దిల్లీకి కేఎల్ రాహుల్ లేదా అక్షర్ పటేల్ సారథ్యం వహించే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది.

## ఆర్‌సీబీ అభిమానులు డైహార్డ్ ఫ్యాన్స్

### వారికి ప్రేమ, కోపం రెండు ఎక్కువే

### ఆర్‌సీబీ మహిళా టీమ్ కెప్టెన్ స్మృతి మంధాన




రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) అభిమానులను ఉద్దేశించి ఆ ఫ్రాంచైజీ మహిళా టీమ్ కెప్టెన్ స్మృతి మంధాన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆర్‌సీబీ అభిమానులు డైహార్డ్ ఫ్యాన్స్ అని, వారికి ప్రేమ, కోపం రెండు ఎక్కువేనని తెలిపారు. బాగా ఆడితే వారే ప్రశంసిస్తారని, విఫలమైతే మాత్రం గట్టిగానే విమర్శిస్తారని అభిప్రాయపడ్డారు. వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) 2025 సీజన్‌కు రంగం సిద్ధమైంది. శుక్రవారం ఈ క్యాష్ రిచ్ లీగ్‌కు తెరలేవనుండగా.. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఆర్‌సీబీ, గుజరాత్ జెయింట్స్ తలపడుతున్నాయి. ఈ మ్యాచ్ నేపథ్యంలో మాట్లాడిన స్మృతి మంధాన ఆర్‌సీబీ ఫ్యాన్ బేస్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'బయట ఏం జరుగుతుందనేది మాకు అనవసరం. టీమ్‌గా క్వాలిటీ క్రికెట్ ఆడేందుకు ప్రయత్నిస్తాం. ఆర్‌సీబీకి ఫ్యాన్స్ బేస్ భారీ స్థాయిలో ఉంటుంది. మిగతా జట్లతో పోల్చితే మాపై వచ్చే ప్రశంసలు, విమర్శలు కాస్త ఎక్కువగానే ఉంటాయి. ఇలా ఉండటం వల్ల మైదానంలో సమష్టిగా పోరాడుతాం. ఎక్కడికెళ్లినా అభిమానులు ఆర్‌సీబీ అంటూ గట్టిగా నినాదాలు చేయడం బాగుంటుంది. వారి స్లోగన్స్‌ను మేం పాజిటీవ్‌గా తీసుకుంటాం. డబ్ల్యూపీఎల్ వేలం తర్వాత మా జట్టులోని ఆటగాళ్లు చాలా మంది గాయపడ్డారు. దాంతోనే గత సీజన్ విన్నింగ్ టీమ్‌లోని చాలా మంది ఆటగాళ్లు అందుబాటులో లేకుండా పోయారు. మా ఆల్‌రౌండర్ సోఫీ డివైన్ లేకపోవడం మాకు తీవ్రమైన లోటే. గత పదేళ్లుగా ఆమె అంతర్జాతీయ క్రికెట్‌లో అద్భుతంగా రాణించింది. అయితే ఆమె నిర్ణయాన్ని మేం గౌరవిస్తాం. ఆటగాళ్లకు గాయాలు కావడంపై ఇప్పటికే జట్టులో చర్చించాం. అయినా, మా బ్రాండ్ క్రికెట్‌ను ఆడేందుకు ప్రయత్నిస్తాం. మెరుగైన ప్రదర్శన చేసి టైటిల్ నిలబెట్టుకునేందుకు పోరాడుతాం.'అని స్మృతి మంధాన చెప్పుకొచ్చింది.



## బరువు త్వరగా తగ్గాలంటే నిద్రకు ముందు ఈ పనులు తప్పక చేయండి!

ఇప్పుడు సమాజంలో అతిపెద్ద సమస్యగా మారింది. జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఒత్తిడి కారణంగా చాలామంది విపరీతంగా బరువు పెరుగుతున్నారు. శారీరక వ్యాయామం లేకపోవడం ఒబేసిటీకి ఒక కారణంగా మారింది. అయితే విపరీతంగా బరువు పెరిగినవారు బరువు తగ్గాలంటే నిద్రపోయే ముందు కొన్ని పనులు చేస్తే మంచిదని చెబుతున్నారు వైద్యనిపుణులు. బరువు తగ్గాలంటే నిద్రపోయే ముందు కొన్ని పనులు చేయండి బరువు తగ్గాలని ప్రయత్నించేవారు సహజంగా ఉదయం పూట వ్యాయామం చేయడాన్ని ఇష్టపడతారు. అయితే రాత్రి వేళల్లో కూడా బరువు తగ్గాలంటే నిద్రపోయే ముందు కొన్ని పనులు చేస్తే మంచిదని, నిద్రపోయేటప్పుడు క్యాలరీలను బర్న్ చేయడంలో ఈ పనులు ఎంతో సహాయపడతాయని చెబుతున్నారు. ఇక రాత్రివేళ నిద్రపోయే ముందు ఉదయం ఏ విధంగా అయితే వ్యాయామం చేస్తామో అదే విధంగా వ్యాయామం చేయడం మంచిదని సూచిస్తున్నారు. ప్యాకేజీలో శ్రీశైలం రాత్రి డిన్నర్ ఇలా చేస్తే బరువు తగ్గుతారు రాత్రిపూట నిద్రపోయే ముందు వ్యాయామం చేయడం వల్ల ఇది శరీరానికి విశ్రాంతిని, మంచి నిద్రను ఇస్తుందని చెబుతున్నారు. ఇక బరువు తగ్గాలని భావించేవారు రాత్రి నిద్రపోయే ముందు డిన్నర్ త్వరగా తినాలి. ఆలస్యంగా డిన్నర్ చేస్తే అది బరువును పెంచుతుందని, పడుకోవడానికి రెండు మూడు గంటల ముందు డిన్నర్ పూర్తి చేస్తే మంచిదని చెబుతున్నారు. డిన్నర్ సమయం ప్రకారం చేస్తే శరీరం క్యాలరీలను బర్న్ చేయడం ఈజీ అవుతుందని చెబుతున్నారు. నిద్రకు ముందు ఈ పని చేస్తే మంచి ఫలితం చాలామంది రాత్రి భోజనం తర్వాత వెంటనే పడుకుంటూ ఉంటారు. ఇది ఏమాత్రం మంచిది కాదు. తిన్న తర్వాత కాసేపు నడవడం మంచిది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి, కడుపు ఉబ్బరాన్ని నివారించడానికి సహాయం దుతుంది. ఇది మీ శరీరం అదనపు కేలరీలను బర్న్ చేయడానికి సహాయపడుతుంది. ఇక బరువు తగ్గాలనుకునేవారు మీ స్క్రీన్ సమయాన్ని కూడా తగ్గించాలి. నిద్రకు ఉపక్రమించే ముందు ఫోన్లు, కంప్యూటర్లు చూడడం, టీవీ చూడడం మానుకోవాలి. నిద్రపోయే ముందు ఇవి మానుకోండి బరువు తగ్గాలన్నా, శరీరానికి కావలసిన విశ్రాంతి పొందాలన్నా ఈ అలవాట్ల నుండి దూరంగా ఉండాలి. ఇక బరువు తగ్గాలనుకునే వారు నిద్రపోయే ముందు స్నాక్స్ తినడం మానుకోవాలి. బరువు తగ్గాలంటే ప్రతి రోజు ఏడు నుంచి ఎనిమిది గంటలు ప్రశాంతమైన నిద్రపోవాలి. నిద్రపోయినప్పుడే శరీరంలోని హార్మోన్ల సమతుల్యం అవుతుంది. మన శరీరంలోని ఫ్యాట్ బర్న్ అవుతుంది. జుట్టు రాలడానికి అసలు కారణం ఇదే? వారంలో ఎన్ని సార్లు తలస్నానం చేయాలో తెలుసా?" నిద్రకు ముందు ధ్యానం .. బరువుకు చెక్ ఇక నిద్రపోయే ముందు ధ్యానం చేస్తే కూడా మంచి ఫలితం ఉంటుంది. ధ్యానం మన శరీరాన్ని, మనసుని కంట్రోల్లో ఉంచి మనకు డీప్ స్లీప్ ను ఇస్తుంది. దీనివల్ల బరువు తగ్గే అవకాశం ఉంటుంది. కాబట్టి నిద్రపోయే ముందు ఈ పనులు చేసి ఈజీగా బరువు తగ్గండి.

## ఈ బ్లడ్ గ్రూప్స్ ఉన్నవారికి మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువ... జాగ్రత్త!



ఇప్పుడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న దీర్ఘకాలిక వ్యాధి డయాబెటిస్. ప్రపంచంలోనే ఎక్కువ జనాభా ఉన్న భారతదేశంలో కూడా డయాబెటిస్ కేసులు రోజురోజుకీ పెరుగుతున్నాయి. సరైన జీవన శైలి లేకపోవడం, మంచి ఆహారపు అలవాట్లు లేకపోవడం, ఒత్తిడి వంటి అనేక కారణాలు చాలా మందిని డయాబెటిస్ బాధితులుగా మారుస్తున్నాయి. మన దేశంలో దాదాపు ఏడు కోట్ల మంది డయాబెటిస్ బాధితులు ఉన్నట్టు ఒక అంచనా. డయాబెటిస్‌కు బ్లడ్ గ్రూప్స్ కు సంబంధం.. అధ్యయనం డయాబెటిస్ ఎందుకు వస్తుంది? ముఖ్యంగా ఏ బ్లడ్ గ్రూప్స్ వారికి ఎక్కువగా వస్తుంది? అంటే..డయాబెటిస్ రావడానికి క్రమబద్ధమైన జీవన శైలి లేకపోవడం కారణమని ఇంతకుముందే చెప్పుకున్నాం. అయితే యూరోపియన్ అసోసియేషన్ ఫర్ ది స్టడీ ఆఫ్ డయాబెటిస్ కు చెందిన డయాబెటాలోజియా అనే జర్నల్లో దీనిపైన నిర్వహించిన ఒక అధ్యయనం వెలుగులోకి వచ్చింది. ఈ బ్లడ్ గ్రూప్స్ వారికే డయాబెటిస్ ఎక్కువ వచ్చే అవకాశం కొన్ని రకాల బ్లడ్ గ్రూప్స్ కు టైప్ టు డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని ఈ అధ్యయనంలో తేలింది. బ్లడ్ గ్రూప్ కు టైప్ టు డయాబెటిస్ కు మధ్య ఉన్న సంబంధాన్ని నిశితంగా వెల్లడించారు. మొత్తం 80వేల మంది మహిళలను పరిశీలించిన తర్వాత ఈ విషయాన్ని వెల్లడించారు. బ్లడ్ గ్రూపులలో ఏ, బి, ఏబి బ్లడ్ గ్రూప్స్ ఉన్నవారికి డయాబెటిస్ వచ్చే ముప్పు ఎక్కువగా ఉంటుందని తేల్చారు. ఇతర బ్లడ్ గ్రూపులకు డయాబెటిస్ చాన్స్ ఎంతంటే అయితే మిగతా బ్లడ్ గ్రూప్స్ ఉన్నవారికి డయాబెటిస్ రాదని మాత్రం చెప్పలేదు. ఇతర బ్లడ్ గ్రూప్స్ వారికి కూడా డయాబెటిస్ వచ్చే అవకాశం ఉందని కానీ ఎక్కువగా డయాబెటిస్ ముప్పు పైన పేర్కొన్న బ్లడ్ గ్రూప్స్ వారికి మాత్రమే ఉందని అధ్యయనంలో వెల్లడించారు. ముఖ్యంగా బి బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి మరీ ఎక్కువగా డయాబెటిస్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మహిళలలకు డయాబెటిస్ రిస్క్ ఎంత ఎక్కువంటే ఈ రీసెర్చ్ రిపోర్టు ప్రకారం ఈ రిస్క్ మహిళలకు 21 శాతం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే 'బ్లడ్ గ్రూప్ తో కంపేర్ చేస్తే ఏ గ్రూప్ వారికి టైప్ టు డయాబెటిస్ వచ్చే ప్రమాదం 10% ఎక్కువ అని, ఇక నెగటివ్ బ్లడ్ గ్రూప్ తో పోలిస్తే బి పాజిటివ్ బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి రిస్క్ ఎక్కువగా ఉందని అధ్యయనం ద్వారా తెలిపారు. వృద్ధాప్యాన్ని కూడా దరికి చేరనివ్వని చిట్కా.. ఈ రెండు తీసుకుంటే మార్పు పక్కా!" నాన్ %శీ% బ్లడ్ గ్రూప్ వ్యక్తుల్లో డయాబెటిస్ రిస్క్ ఇక బ్లడ్ గ్రూప్ కు డయాబెటిస్ కు మధ్య ఉన్న సంబంధం ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అధ్యయనం చేయలేదు. నాన్ విల్లే బ్రాండ్ ఫ్యాక్టర్ అనే ప్రోటీన్ నాన్ బ్లడ్ గ్రూప్ వ్యక్తుల్లో ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు. ఇక ఇదే డయాబెటిస్ కు దారి తీసే బ్లడ్ షుగర్ లెవెల్స్ ను పెంచుతుందని అంచనా వేస్తున్నారు. అయితే బ్లడ్ గ్రూపు కూడా డయాబెటిస్ కు మధ్య ఉన్న సంబంధాన్ని కనుగొనేందుకు అధ్యయనం జరుగుతుంది.

## వృద్ధాప్యాన్ని కూడా దరికి చేరనివ్వని చిట్కా..



### ఈ రెండు తీసుకుంటే మార్పు పక్కా!

ప్రకృతి మనకు అత్యంత శక్తివంతమైన ఔషధ గుణాలున్న ఆహార పదార్థాలను అందించింది. అందులో తేనె , వెల్లుల్లి అనేవి అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. వీటిని రోజువారి వంట్లో ఉపయోగిస్తాం. వీటిని కలిపి తింటే శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఆయుర్వేదం , నేచురోపతీ ప్రకారం, ఈ రెండు పదార్థాలు శరీరాన్ని డిటాక్స్ చేయడంతో పాటు రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. రక్తంలో కొలెస్ట్రాల్ తగ్గుతుంది: తేనె – వెల్లుల్లి రెండు కూడా నేచురల్ యాంటీబయాటిక్స్. వెల్లుల్లిలో అలిసిన్ (%నాశ్రీశ్రీఅఅఅ%) అనే రసాయనం ఉంటుంది, ఇది బ్యాక్టీరియా, వైరస్‌లను నాశనం చేయగలదు తేనెలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడతాయి. నిత్యం ఖాళీ కడుపుతో తేనె-వెల్లుల్లి తీసుకుంటే రోగనిరోధక వ్యవస్థ మరింత బలపడుతుంది. వెల్లుల్లి రక్తాన్ని పలుచని చేయడంతో పాటు, హృదయ సంబంధిత వ్యాధుల ముప్పును తగ్గిస్తుంది. తేనె హెచ్చిన గుండె జబ్బులను నివారించేందుకు సహాయపడుతుంది. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంతో పాటు, బీపీని కంట్రోల్ చేస్తుంది. నిత్యం తీసుకుంటే గుండె సంబంధిత సమస్యలు రాకుండా ఉండటానికి సహాయపడుతుంది. వృద్ధాప్యం ఆలస్యమయ్యేలా చేస్తుంది: వెల్లుల్లి పేగులలో ఉన్న హానికరమైన బ్యాక్టీరియాను నాశనం చేసి, మంచి బ్యాక్టీరియా పెరిగేలా చేస్తుంది. తేనె కూడా జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరిచి, గ్యాస్, అజీర్ణం, మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. పేగుల్లో గల హెలికోబాక్టర్ పైలోరి వంటి హానికరమైన బ్యాక్టీరియాను తగ్గించే శక్తి వెల్లుల్లికి ఉంది. తేనెలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటంతో ముప్పు తగ్గించి తొలుచూపులు, ముడతలు ఆలస్యంగా రావడానికి సహాయపడుతుంది. వెల్లుల్లి శరీర కణాల్లో జరిగే ఆక్సిడేటివ్ డ్యామేజిని తగ్గిస్తుంది. కొవ్వును కరిగిస్తుంది: వెల్లుల్లి కొవ్వు కణాల శక్తిని పెంచి, వాటిని వేగంగా కరిగించేలా చేస్తుంది. తేనెలో ఉండే నేచురల్ ఎంజైములు శరీరంలోని మెటబాలిజాన్ని పెంచి, కొవ్వును కరిగించడానికి సహాయపడతాయి. తేనె, వెల్లుల్లి కలిపిన మిశ్రమాన్ని గోరువెచ్చని నీటితో తీసుకుంటే బరువు త్వరగా తగ్గుతుంది. వెల్లుల్లిలోని సల్ఫర్ సమ్మేళనాలు శరీరంలోని హానికరమైన టాక్సిన్లను బయటకు పంపడానికి సహాయపడతాయి. లివర్ పనితీరును మెరుగుపరిచే శక్తి తేనెకు ఉంది. రోజుకు ఒక వెల్లుల్లి రెబ్బను తేనెతో కలిపి తింటే, శరీరంలోని హానికరమైన రసాయనాలు త్వరగా బయటకు పోతాయి. చర్మ ఆరోగ్యం మెరుగుపరిచే గుణం: తేనె మాయిశ్చరైజర్ లా పని చేస్తుంది, చర్మాన్ని మృదువుగా, కాంతివంతంగా మారుస్తుంది. వెల్లుల్లి లోని యాంటీబ్యాక్టీరియల్ గుణాలు మొటిమలు, చర్మ సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి. ఈ మిశ్రమాన్ని చర్మంపై ప్యాక్‌లా వేసుకుంటే కూడా మంచి ఫలితాలు కనిపిస్తాయి. తేనె ప్రాణాయామం, ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే గుణాన్ని కలిగి ఉంటుంది. వెల్లుల్లి గొంతు ఇన్‌ఫెక్షన్, దగ్గు, గుండెపోటు సమస్యలను తగ్గిస్తుంది. గోరువెచ్చని నీటితో తేనె, వెల్లుల్లి తీసుకుంటే ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి సమస్యలు తగ్గుతాయి. %=వఘశీఎవఅఎవఅ ఖీశీతీ శీబ% "మహిళలకు వైట్ డిశ్చార్జ్ ఎందుకు అవుతుంది? ఇది ప్రమాదమా ?" డయాబెటిస్ నియంత్రణ: తేనె రక్తంలో చక్కెర స్థాయిని సమతుల్యం చేస్తుంది. వెల్లుల్లి ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రేరేపించి రక్తంలో షుగర్ లెవెల్స్‌ను నియంత్రించగలదు. అయితే, తక్కువ మోతాదులో మాత్రమే తీసుకోవడం మంచిది. వెల్లుల్లి మెదడుకు ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరిచి, మతిమరుపును తగ్గించడానికి సహాయపడుతుంది. తేనె మెదడు నరాలను శక్తివంతం చేసి ఊహాశక్తి పెంచుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గించి మెదడును ప్రశాంతంగా ఉంచుతుంది. తీసుకునే విధానం: ఉదయం ఖాళీ కడుపుతో ఒక వెల్లుల్లి రెబ్బను బాగా ముద్ద చేసి, ఒక చెంచా తేనెతో కలిపి తినాలి. దీన్ని తీసుకున్న 30 నిమిషాల తర్వాత మాత్రమే అల్పాహారం చేయాలి. మంచి ఫలితాల కోసం కనీసం 30 రోజులు కొనసాగించాలి. అయితే, ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ముందుగా వైద్యుల సలహా తీసుకోవడం మంచిది.

# మార్కెట్

## క్వాలిటీ పవర్ ఐపిఓ ఓపెన్: షేరు ధర రూ.400 పైనే.. కొనేసేయండి బాస్..

హై వోల్టేజ్ ఎలక్ట్రిక్ డివైజెస్ అండ్ పవర్ సొల్యూషన్స్ సంబంధిత ఉత్పత్తులను తయారు చేసే క్వాలిటీ పవర్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్స్ ఐపిఓ ఈరోజు సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభమైంది, వచ్చే వారం ఫిబ్రవరి 18న మూసివేయబడుతుంది. ఈ రూ.858.70 కోట్ల ఐపీఓలో రూ.225 కోట్ల విలువైన కొత్త షేర్లు జారీ చేస్తుంది. అదనంగా ఇప్పటికే ఉన్న 1.49 కోట్ల షేర్లు కూడా అమ్మకానికి అందుబాటులో ఉంటాయి డబ్బు ఎక్కడ ఉపయోగిస్తుంది ? ఐపీఓ ద్వారా సేకరించిన డబ్బును వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తామని క్వాలిటీ పవర్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ భరణీధరన్ పాండియన్ తెలిపారు. కొంత డబ్బు మెహ్రూ ఎలక్ట్రికల్ %డ% మెకానికల్ ఇంజనీర్స్ కంపెనీని కొనుగోలు చేయడానికి ఉపయోగించనుంది. కొంత మొత్తాన్ని కొత్త ప్లాంట్ అలాగే మెషినరీ కొనుగోలు చేయడానికి ఉపయోగిస్తారు. ఆ కంపెనీ మరికొన్ని కంపెనీలను కొనుగోలు చేసి కొత్త వర్క్ ప్రారంభించాలని కూడా యోచిస్తోందని, అయితే ఈ డబ్బును అందులో కూడా పెట్టుబడి పెట్టడం గమనార్హం. కంపెనీ షేరు ధరను రూ.401 నుండి రూ.425 వరకు నిర్ణయించింది. పెట్టుబడిదారులు కనీసం 26 షేర్లకు బిడ్ చేయవచ్చు. గ్రే మార్కెట్ ప్రీమియం ఎంత? శు క్రవారం ఐపిఓ ప్రారంభానికి ముందు క్వాలిటీ పవర్ %గ్రూ% గ్రే మార్కెట్ ప్రీమియం ఐపిఓ దాదాపు రూ. 14 కోట్ చేసింది. ఇది ఐపిఓ ధర కంటే 3.29% ఎక్కువ. ఈ ఐపిఓలో పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలి కంగా ప్రయోజనకరంగా ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు. కంపెనీ గురించి క్వాలిటీ పవర్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్స్ 2001లో స్థాపించ బడింది. ఈ కంపెనీ అధిక-వోల్టేజ్ విద్యుత్ ఉత్పత్తులు, విద్యుత్ నాణ్యత వ్యవస్థలను తయారు చేస్తుంది. దీనికి ప్రపంచవ్యాప్తంగా కస్టమర్లు ఉన్నారు. ప్రస్తుతం కంపెనీ ప్రపంచంలోని 100కి పైగా దేశాలకు ఎగుమతి చేస్తుందని పాండియన్ చెప్పారు. వీటిలో అమెరికా, చైనా వంటి దేశాలు కూడా ఉన్నాయి. నిజానికి ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కస్టమర్లకు ఇంధన రంగంలో కీలకమైన పరికరాలు, సాంకేతికతను అందించే భారతీయ కంపెనీ. ఈ కంపెనీ విద్యుత్ గ్రిడ్ కనెక్టివిటీ అండ్ ఎనర్జీ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం అధిక వోల్టేజ్ విద్యుత్ పరికరాలు ఇంకా పరిష్కారాలను అందిస్తుంది.

## భారీ నష్టాల్లో ముగిసిన దేశీయ మార్కెట్లు




ట్రంప్ రెసీప్రోకల్ ప్రకటనతో ఒడిదుడుకులు

ముంబై,ఫిబ్రవరి14(ఆర్ఎన్ఎ):దేశీయ స్టాక్ మార్కెట్ ఈ వారమంతా భారీ నష్టాలను చవిచూసింది. లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోయింది. అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు.. దానికి తోడుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన మార్కెట్‌ను తీవ్రంగా దెబ్బకొట్టింది. మొత్తంగా దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిశాయి. భారత్ సహా ఇతర దేశాలపై రెసీప్రోకల్ టారిఫ్‌లను విధిస్తాననే నిర్ణయాన్ని ట్రంప్ సమర్థించుకోవడం మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో వాణిజ్య యుద్ధ భయాల నేపథ్యంలో సూచీలు భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. ఓ దశలో దాదాపు 700 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ సైతం 22,774.85 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఆఖర్లో రెండు బెంచ్ మార్క్ సూచీలు కోలుకున్నాయి. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. సెన్సెక్స్ ఉదయం 76,388.99 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,138.97 ) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 75,439.64 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 199 పాయింట్ల నష్టంతో 75,939.21 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 102.15 పాయింట్ల నష్టంతో 22,929.25 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 9 పైసలు బలపడి 86.84 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎన్టీపీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. నెస్లే ఇండియా, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 75.44 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు మరింత పెరిగి 2960 డాలర్ల వద్ద గరిష్ఠ స్థాయికి చేరింది. 3 వేల డాలర్ల మార్కుకు కాస్త దూరంలో నిలిచింది. భారత్ మిత్ర దేశమైనా పరస్పర పన్నుల విషయంలో వెనక్కి తగ్గబోనని ట్రంప్ సున్నితంగా తేల్చి చెప్పారు. భారత్ సహా ఇతర దేశాలపై పరస్పర పన్నులు తప్పవని ఆయన చేసిన వ్యాఖ్యలు మార్కెట్లపై గట్టి ప్రభావమే చూపాయి. అటు విదేశీ సంస్థాగత మదుపర్లు విక్రయాలు కొనసాగుతుండడం మార్కెట్ల పతనానికి కారణమవుతున్నాయి. డాలర్ విలువ, అమెరికా బాండ్ రాబడులు తగ్గితేనే ఈ విక్రయాలు తగ్గే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ప్రధాన కంపెనీలు సైతం మూడో త్రైమాసికంలో మెరుగైన ఫలితాలను ప్రకటించకలేక పోవడం మార్కెట్ల నష్టాలకు మరో కారణంగా నిపుణులు భావిస్తున్నారు. స్టీల్, అల్యూమినియం దిగుమతులపై 25 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. తాజాగా ప్రధాని మోదీ పర్యటన తర్వాత కూడా ట్రంప్ ఆలోచనలో మార్పు కనిపించలేదు. టారిఫ్‌లు తగ్గించే ప్రసక్తేలేదని ట్రంప్ తేల్చిచెప్పారు. దీంతో శుక్రవారం ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు.. చివరి దాకా రెడ్‌లోనే కొనసాగాయి. ఇక ముగింపులో సెన్సెక్స్ 199 పాయింట్లు నష్టపోయి 75, 939 దగ్గర ముగియగా.. నిఫ్టీ 102 పాయింట్లు నష్టపోయి 22, 929 దగ్గర ముగిసింది. ఇక రూపాయి మారకం విలువ డాలర్‌తో పోలిస్తే 86.83 దగ్గర ముగిసింది.నిఫ్టీలో భారత్ ఎలక్ట్రానిక్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, సన్ ఫార్మా, ట్రెంట్ అత్యధికంగా నష్టపోగా బ్రిటానియా ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, టీసీఎస్ లాభపడ్డాయి. మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2 శాతానికి పైగా క్షీణించగా, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 3 శాతానికి పైగా క్షీణించింది. మీడియా, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, ఫార్మా, పీఎస్‌యు బ్యాంక్, రియాల్టీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎనర్జీ 1-3 శాతం క్షీణించడంతో అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి.

## వరుసగా షాకిస్తున్న బంగారం, వెండి.. రూ.1000 పెరిగిన ధరలు..

సామాన్యుడి నుండి సంపన్నుడు వరకు కూడా ఎలాంటి శుభకార్యానికైన బంగారం ముందుగా కొనుగోళ్లు చేస్తుంటారు. కానీ రాకెట్ల దూసుకెళ్తున్న పసిడి వెండి ధరలు మాత్రం ప్రజలకు ఆందోళన కలిగిస్తుంది. అయితే బంగారం ధర పెరగడానికి కారణాలు చూస్తే చాలా ఉన్నాయి. ఈ ఏడాది జనవరి నెలలోనే పసిడి ధర 10% పెరిగిందంటే మీరు ఊహించుకోవచ్చు. ఒక విధంగా చూస్తే బంగారం ధరల పెంపు ట్రెండ్ ఇప్పట్లో ఆగేలా లేదని తెలుస్తుంది. నేడు 22క్యారెట్ల ఒక గ్రాము ధర రూ.100 పెరిగి రూ.7990, 24క్యారెట్ల ధర రూ.110 పెరిగి రూ.8,716, 18క్యారెట్ల ఒక గ్రాము ధర రూ.90 పెరిగి రూ.6,538. 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.79,900 నిన్నటి ధర చూస్తే రూ.79,800 అంటే సుమారు రూ.100 పెరిగింది. 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.87,160, నిన్నటి ధర చూస్తే రూ.87,050, దీంతో రూ.110 పెరిగింది. ఇక 10 గ్రాముల 18 క్యారెట్ల ధర రూ.65,380, నిన్నటి ధర చూస్తే రూ.65,290 నిన్నటితో పోల్చితే రూ.90 ఎగిసింది.



# యువతిపై యాసిడ్ దాడి కేసు

### మెరుగైన వైద్యం అదించాలని సిఎం ఆదేశం
### నిందితుడిని కఠినంగా శిక్షించాలని సూచన
### ఇలాంటి ఘటనలు సహించబోమన్న మంత్రులు



అమరావతి : అన్నమయ్య జిల్లాలో యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాడి ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. నిందితునిపై కఠిన చర్యలకు ఆదేశించారు. ఘటన వివరాలు తెలుసుకుని తగిన ఆదేశాలు ఇచ్చారు. ఇలాంటి వారిపట్ల ప్రభుత్వం కఠినంగా ఉంటుందని హెచ్చరించారు. అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం ప్యారంపల్లె గ్రామంలో యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాడి చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే బాధిత యువతికి, ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు.అలాగే యాసిడ్ దాడి ఘటనపై మంత్రి లోకేష్ స్పందించారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించి అండగా నిలుస్తామని తెలిపారు. యాసిడ్ దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని అన్నారు. యాసిడ్ బాధితురాలి తండ్రి జనార్ధన్‌కు మంత్రి లోకేష్ ఫోన్ చేశారు. బాధితురాలి ఆరోగ్యంపై వాకబు చేశారు. 'చెల్లి కోలుకోవడానికి అత్యంత మెరుగైన వైద్యం అందిస్తాం. ఆమెను నా సొంత చెల్లిగా భావించి అండగా నిలుస్తా. యాసిడ్ దాడి ఘటన నన్ను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. దాడి చేసిన ఉన్మాదిని కఠినంగా శిక్షిస్తాం. అలాంటి సైకోలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం. అధైర్య పడొద్దు, మీ వెంట నేనున్నాను' అని మంత్రి భరోసా ఇచ్చారు. అక్కడే ఉన్న మంత్రి మండుపల్లి రాంప్రసాద్‌తో కూడా లోకేష్ మాట్లాడారు. గౌతమి కోలుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఆమె వైద్యానికి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించాల్సిందిగా మంత్రి రాంప్రసాద్‌కు మంత్రి లోకేష్ సూచనలు చేశారు. యువతిపై యాసిడ్ దాడి ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. ప్యారంపల్లెకు చెందిన బాధితురాలి ఆరోగ్యపరిస్థితిపై ఆరా తీశారు. యువతి కుటుంబసభ్యులతో వీడియో కాల్‌లో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. యాసిడ్ దాడికి పాల్పడిన ఉన్మాదిని వెంటనే అరెస్టు చేయాలని పోలీసు అధికారులకు హోంమంత్రి అనిత ఆదేశించారు. కాగా..ప్రేమించలేదనే కారణంగా యువతిపై ప్రేమోన్మాది యాసిడ్‌తో దాడికి పాల్పడటం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. బ్యూటిషియన్‌గా చేస్తున్న గౌతమి అనే యువతిపై యాసిడ్‌తో దాడి చేశాడు. ముందుగా యువతికి బలవంతంగా యాసిడ్ తాగించిన ప్రేమోన్మాది.. ఆపై ఆమె మొహంపై యాసిడ్ పోశాడు. తీవ్రంగా గాయపడిన యువతిని మదనపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమంగా ఉండటంతో బెంగూరుకు తరలిస్తున్నారు. యువతిపై యాసిడ్ దాడి చేసిన యువకుడు ప్రీప్లాన్డ్‌గా పురుగులు మందు తాగి మదనపల్లి ఆస్పత్రికిలో చేరాడు. దీంతో నిందితుడు తప్పించుకోకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# ఎవరిపైనా ప్రభుత్వానికి కక్షసాధింపు లేదు

### మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి



ఒంగోలు : కూటమి ప్రభుత్వం అక్రమ అరెస్టులు, కక్ష సాధింపులకు పాల్పడటం లేదని మంత్రి బాలవీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. ఒంగోలు కలెక్టరేట్ ఎదుట మాజీ సీఎం దామోదరం సంజీవయ్య జయంతి వేడుకల్లో మంత్రి బాలవీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ... విచారణలో నిజమని నిర్ధారణ అయితేనే అరెస్టులు చేస్తున్నామని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా వైసీపీ నేత వల్లభనేని వంశీ దుశ్చర్యల గురించి మాట్లాడామని చెప్పుకొచ్చారు. పార్టీ కార్యాలయాలను కూడా వంశీ, వైసీపీ నేతలు తగులబెట్టారని ఆరోపించారు. ఫిర్యాదు చేసిన వ్యక్తిని కూడా కిడ్నాప్ చేసి తప్పుడు వాంగ్మూలాలు ఇప్పించారని మండిపడ్డారు. హామీలు ఇచ్చిన మేరకు ఏపీలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పినా నాయకుల పరిస్థితి మారలేదని అన్నారు. రేపు కందుకూరులో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని మంత్రి బాలవీరాంజనేయ స్వామి తెలిపారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధిపైనే దృష్టి

### ప్రైవేటీకరణ ఆలోచన కేంద్రానికి లేదు
### మరోమారు స్పష్టం చేసిన కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ

ఒంగోలు : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేసే ఆలోచన కేంద్రానికి లేదని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ మరోమారు స్పష్టం చేశారు. దీనిని పునరుద్ధరించేందుకే నిధులు విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. శుక్రవారం ప్రకాశం జిల్లాలో పర్యటించిన సందర్భంగా మాట్లాడుతూ.. విశాఖ స్టీల్ ప్లాంట్ కొన్ని కారణాల వల్ల నష్టాల్లో ఉందన్నారు. దేశంలో అత్యున్నతమైనది విశాఖ స్టీల్ ప్లాంట్ అని ఆయన అభివర్ణించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణపై ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని విశాఖ స్టీల్ ప్లాంట్‌కి రూ.11,400 కోట్లు ఆర్థిక ప్యాకేజీని కేంద్రం కేటాయించిందని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితోనే ప్రత్యేక ప్యాకేజీ వచ్చిందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో విశాఖ స్టీల్ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని చెప్పారు. స్టీల్ ప్లాంట్‌ని నష్టాల్లో నుంచి లాభాల్లోకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వివరించారు. మరోవైపు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామి ఇటీవల విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో పర్యటించారు. ఆ క్రమంలో సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఈ సంస్థ ప్రైవేటీ కరణ జరగదని ఆయన ఈ సందర్భంగా సిబ్బందికి భరోసా ఇచ్చారు. కేంద్ర మంత్రి హెచ్ డి కుమారస్వామి విశాఖపట్నం పర్యటనలో ఆయన వెంట శ్రీనివాస వర్మ ఉన్నారు. అలాగే ఈ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం భారీగా నిధులు సైతం కేటాయిస్తుందన్న సంగతి తెలిసిందే. గత వైకాపా ప్రభుత్వం సంస్థ ప్రైవేటీకరణను అడ్డుకోలేకపోయింది. అంతేకాకుండా.. కేంద్రంతో ఈ అంశంపై వైసీపీ ఎంపీలు సైతం కనీసం ఎప్పుడు చర్చించలేదు. ఇటువంటి పరిస్థితుల్లో స్టీల్ ఉద్యోగులు ఆందోళనలకు దిగారు. చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరాక కూటమిలో బీజేపీ సైతం భాగస్వామ్యం కావడంతో.. ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించింది. అందులోభాగంగా రాజధాని అమరావతి నిర్మాణం, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి భారీగా కేటాయింపులు జరుపుతోంది. ఆ క్రమంలో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలుపుదల చేసేందుకు కేంద్రం ముందుకు వచ్చింది. ఈ క్రమంలో మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇకపై ప్లాంట్ ప్రైవేటీకరణ అన్నది ఉండదని అన్నారు.

# చేసిన తప్పులకు శిక్ష అనుభవిచాల్సిందే

### వైసీపీ మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్ట్‌పై మంత్రుల వ్యాఖ్య

అమరావతి : చట్టం తనపని తాను చేసుకుపోతుందంటూ వైసీపీ మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్ట్‌పై మంత్రి సవిత,హోంమంత్రి అనితలు స్పందించారు. ఎవరు చేసిన తప్పులకు వారు శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు. టీడీపీ పార్టీ ఆఫీసుపై దాడి చేయడం, కేసుపెట్టిన వారిని బెదిరించడం వంటి చర్యలు దారుణం అని మండిపడ్డారు. దేవాలయం లాంటి అసెంబ్లీలో నందమూరి తారక రామారావు కూతురు, అప్పటి మాజీ ముఖ్యమంత్రి భార్యను ఘోరంగా అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ట్రస్టు ద్వారా ఎంతో మందికి విద్యాదానం చేస్తూ, ఉపాధి చూపుతూ, వైద్యం అందిస్తూన్న భవనమ్మను నానా మాటలు అన్నారని ఫైర్ అయ్యారు. ఎక్కడయినా కరవు వస్తే చాలు ముందుండి ఆదుకునే భవనమ్మను అసెంబ్లీ సాక్షిగా అసభ్యకరంగా మాట్లాడారని, రాజకీయ భవిష్యత్తు ఇచ్చారనే కనీస కృతజ్ఞత లేకుండా, అలాంటి వారి కుటుంభంలోని మహిళలను వంశీ ఎంతో అవమానించారని, టీవీ చూస్తుంటే వారి అరాచకాలు ఇప్పుడు ఒక్కోక్కటిగా బయటకు వస్తున్నాయని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని విషయాలు కూడా బయటపడతాయన్నారు. అసెంబ్లీలో నాటి సీఎం పైసాచిక ఆనందం పోందారని, మహిళలను అవమానించిన రాజ్యాలు కూలిపోయాయని.. దీనికి మన పురాణాలే సాక్ష్యం అని చెప్పుకొచ్చారు. చెల్లిని, తల్లిని ఎన్నికల్లో వాడుకోని వదిలేసాడు, బాబాయికి గొడ్డలి వేటు వేశారని కామెంట్స్ చేశారు. అమరావతి మహిళలకు సైతం నాడు అన్యాయం చేశారన్నారు. వంశీ అరెస్ట్ విషయంలో కర్మ సిద్ధాంతం కనిపిస్తోందన్నారు హోం మంత్రి వంగలపూడి అనిత. వంశీ అరెస్ట్ అక్రమం అంటూ వైసీపీ నేతలు ఆందోళన చేస్తున్నారని, అయితే వంశీ అరెస్ట్ సక్రమమేని కామెంట్స్ చేశారు. అందుకు అన్ని ఆధారాలు ఉన్నాయని వివరించారు. అన్ని ఆధారాలు ఉన్నాకే కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నట్లు తెలిపారు. కాగా, మంత్రి గుమ్మడి సంధ్యారాణి పీఎస్ఓ బ్యాగ్ మిస్ అవ్వడం దురదృష్టకరమని, నిర్లక్ష్యం వల్లనే బ్యాగ్ పోయిందని అన్నారు. అయినప్పటికీ ఈ అంశంపై ఎంక్వయిరీ జరుగుతుందని స్పష్టం చేశారు. బ్జడెట్‌కు సంబంధించి కేటాయింపు లపై ఆర్థిక శాఖకు నివేదికను ఇచ్చామని, పోలిస్ శాఖలో వివిధ కేటాయింపు లపై ఆర్థిక మంత్రితో చర్చ జరిగిందని, ఇలాంటి మీటింగ్ లు గత ప్రభుత్వంలో ఎప్పుడూ జరగలేదని పేర్కొన్నారు.

# అన్నమయ్య జిల్లాలో విషాదం

### మృగాడి ఘాతుకం..యువతిపై యాసిడ్ దాడి
### తీవ్ర గాయాలైన యువతి ఆస్పత్రికి తరలింపు

మదనపల్లె : అన్నమయ్య జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ప్రేమికుల దినోత్సవాన ఓ యువతి యాసిడ్ దాడికి గురైంది. ప్రేమపేరుతో వేధించిన యువకుడే మృగంలా వ్యవహరించాడు. గుర్రంకొండ మండలం ప్యారంపల్లెలో యువతిపై యాసిడ్ దాడి జరిగింది. ఓ యువకుడు యువతి తలపై కత్తితో గాయపరిచి ముఖంపై యాసిడ్ పోశాడు. గాయాలపాలైన బాధితురాలిని మదనపల్లె ప్రభుత్వాసు పత్రికి తరలించారు. ప్యారంపల్లెకు చెందిన యువతి డిగ్రీ వరకు చదువుకుని మదనపల్లెలోని ఓ బ్యూటీ పార్లర్‌లో పనిచేస్తోంది. పట్టణంలోని అమ్మచెరువుమెట్టకు చెందిన గణేశ్ అనే యువకుడు ఆమెను ప్రేమ పేరుతో తరచూ వేధింపులకు గురిచేసేవాడు. యువతికి ఈనెల 7న బంధువుల అబ్బాయితో నిశ్చితార్థం జరిగింది. ఏప్రిల్ 29న ఆమె పెళ్లి జరగనున్నట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న గణేశ్.. శుక్రవారం ఉదయం 6 గంటలకు గ్రామానికి చేరుకున్నాడు. యువతి తల్లిదండ్రులు పొలానికి వెళ్లిన సమయంలో ఆమె వద్దకు వెళ్లి ముఖంపై యాసిడ్ పోసి కత్తితో దాడి చేశాడు. యువతి కేకలు వేయడంతో చుట్టు పక్కలవాళ్లు వచ్చారు. అప్పటికే నిందితుడు పరారయ్యాడు. కుటుంబ సభ్యులు యువతిని 108 వాహనంలో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. యాసిడ్ దాడి వల్ల బాధితురాలి ముఖంపై గాయాలయ్యాయి. నిందితుడు కూడా యాసిడ్ తాగినట్లు.. వేరే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. గుర్రంకొండ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. యాసిడ్ దాడి ఘటనపై రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీతో మాట్లాడిన మంత్రి.. ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబసభ్యులతోనూ మంత్రి ఫోన్‌లో మాట్లాడారు. మెరుగైన వైద్యం కోసం అవసరమైతే బెంగళూరుకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు. నిందితుడిని ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించరాదని పోలీసులను ఆదేశించారు. యవతిపై యాసిడ్ దాడి తనను తీవ్ర ఆందోళనకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. యువతికి మెరుగైన వైద్య సాయం అందించి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

# వంటమనిషితో అసభ్య ప్రవర్తన

### స్తంభానికి కట్టేసి చితకబాదిన గ్రామస్థులు

ఒంగోలు : వంట మనిషితో అసభ్యంగా ప్రవర్తించి, ఆమెపై చెప్పుతో దాడి చేసిన ఓ ఉపాధ్యాయుడికి శాస్తి చెప్పారు. అదే గ్రామానికి చెందిన కొందరు పట్టుకుని దేహశుద్ధి చేశారు. విద్యుత్ స్తంభానికి కట్టేసి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన ప్రకాశం జిల్లా కురిచేడు మండలం పడమర నాయుడుపాలెం పంచాయతీలోని వీవై కాలనీలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వేముల వెంకట రవికుమార్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. అదే పాఠశాలలో వంట మనిషిగా పనిచేస్తున్న మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా చెప్పుతో కొట్టాడు. విషయం తెలుసుకున్న ఆ గ్రామ పెద్దలు ఉపాధ్యాయుడిని నిలదీయగా.. 'మీరేంటి నాకు చెప్పేది..' అంటూ వారిపై ఎదురుదాడికి దిగాడు. రవికుమార్ ఎంతకూ వినకపోవడంతో స్థానికులు విద్యుత్ స్తంభానికి కట్టేసి దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఉపాధ్యాయుడిని పీఎస్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి నాయక్ పాఠశాలకు వెళ్లి ఘటనపై ఆరా తీశారు. ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు.

# వంశీ చరిత్ర మొత్తం అరాచకమే

### మాజీమంత్రి జవహర్ విమర్శలు

అమరావతి : వైసీపీ నేత వల్లభనేని వంశీ చరిత్ర మొత్తం అరాచకమయమని మాజీమంత్రి జవహర్ ఆరోపించారు. గన్నవరం పార్టీ కార్యాలయం దాడి ఘటనలో 71వ నిందితుడిగా ఉన్న వంశీ తానంతట తానే వచ్చి కిడ్నాప్ కేసులో ఏ1గా ఇరుక్కున్నారని అన్నారు. కేవలం తాడేపల్లి ప్యాలెస్ పెద్ద సైకో జగన్‌ను సంతృప్తి పరిచేందుకు ఇష్టానుసారం విధ్వంసం సృష్టించారని అన్నారు. కేసు నుంచి తప్పించుకునేందుకు ఎస్సీ యువకుడు సత్యవర్ధన్‌ను బలిపశువును చేద్దామని చూసి అడ్డంగా దొరికాడని అన్నారు. తన అహంకార ప్రదర్శనకు ఎస్సీ యువకుడిని తక్కువ చులకన చేయాలనుకున్నారని చెప్పారు. వంశీ లాంటి దుర్మార్గులను సంఘ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. వంశీ లాంటి వారు జైల్లో ఉంటేనే సమాజానికి మంచిదని జవహర్ తెలిపారు.

# పార్టీ మారిన వారు ఇప్పుడు బాధపడుతున్నారు

### తలసాని శ్రీనివాస్‌యాదవ్

హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్‌లో చేరిన వారి పరిస్థితి దారుణంగా ఉందని, వారు ఎందుకు మారామని ఇప్పుడు బాధపడుతున్నారని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. అప్పటి పరిస్థితులను బట్టి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారారని చెప్పారు. ప్రస్తుతం బీఆర్ఎస్ కేడర్ చాలా హుషారుగా ఉందని చెప్పుకొచ్చారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. కులగణన సర్వే చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. కుట్ర పూరితంగా కులగణన సర్వే చేశారని ఆరోపించారు. హైదరాబాద్‌తో సహా.. గ్రామాల్లో కూడా సర్వే సక్రమంగా జరుగలేదని చెప్పుకొచ్చారు. 60లక్షల మంది ఎక్కడకు పోయారో రేవంత్ ప్రభుత్వం చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన లెక్కలు చూస్తే కూడా...మిగితా వాళ్లు ఎక్కడకు పోయారనేది క్లారిటీ లేదని అన్నారు. కులగణనపై చట్టం చేయాలని డిమాండ్ చేశారు. తీర్మానం చేసి కేంద్రానికి పంపితే లాభం లేదని అన్నారు. జనాభా ప్రాతిపదికన ఫైనాన్స్ కమిషన్ నుంచి కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇస్తుందని తెలిపారు. 57శాతం బీసీ జనాభా ఉంటుందని.. ముస్లింల లెక్క తేలకుండా హడావుడిగా స్థానిక సంస్థల ఎన్నికలకు పోవద్దని చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవాలని.. కానీ తమ మీద పడి ఏడవడం ఏంటి..? అని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు.

# బిసీ విద్యార్థుల డైట్ బకాయిలు చెల్లించండి

### రెసిడెన్షియల్ కాలేజీలుగా రెండు బీసీ సంక్షేమ బాలికల పాఠశాలలు
### అప్‌గ్రేడ్‌సబ్ కమిటీ నివేదిక రాగానే బీసీ రక్షణ చట్టం
### అవసరమైన మేర మరిన్ని దోభీఘాట్ల నిర్మాణం
### బీసీ సంక్షేమ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి : బీసీ విద్యార్థుల కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలతో స్పష్టమైన మార్పులు రావాలని, ప్రభుత్వం చేసే ఖర్చుకు జవాబుదారీతనం కనిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సచివాలయంలో శుక్రవారం బీసీ సంక్షేమ శాఖపై సీఎం సమీక్ష చేశారు. రాష్ట్రంలోని 660 గవర్నమెంట్ హాస్టల్స్‌లో రూ.13.10 కోట్లతో చేపట్టిన మరమ్మతులు మరో ఆరు వారాల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు గత ప్రభుత్వం ట్రంక్ పె÷-టటెలు, ప్లేట్లు, గ్లాసులు, కిచెన్ ఐటెమ్స్ అందించలేదని, రూ.18 కోట్లతో వాటి పంపిణీకి చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించగా, ఈ ప్రక్రియ కూడా మార్చి మూడవ వారం నాటికి పూర్తవ్వాలన్నారు. బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్‌పెండింగ్ ట్యూటర్స్ హానరోరియంకు సంబంధించి 485 హాస్టళ్లలో 2024 మార్చి వరకు గత ప్రభుత్వం పెట్టిన రూ.2.02 కోట్ల బకాయిలు, ఈ ఏడాది ఫిబ్రవరి వరకు చెల్లించాల్సి ఉన్న రూ.2.33 కోట్ల బకాయిలు మొత్తం కలిపి రూ.4.35 కోట్లు చెల్లించాల్సి ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకురాగా, వెంటనే చెల్లించేందుకు అనుమతి ఇచ్చారు. డైట్ ఛా÷-జ్గ÷స్‌కు సంబంధించి రూ.185.27 కోట్లు పెండింగులో ఉన్నాయని అధికారులు వివరించగా ప్రస్తుతం రూ.110.52 కోట్ల చెల్లింపునకు సీఎం అంగీకారం తెలిపారు. అదే విధంగా కాస్మోటిక్ బిల్లులు రూ.29 కోట్లు చెల్లించాలని ఆదేశించారు. అలాగే హాస్టళ్ల విద్యుత్ సరఫరాకు సంబంధించిన పెండింగ్ బిల్లులు కూడా వెంటనే చెల్లించాలని సూచించారు. సత్యసాయి జిల్లాలోని నసనకోట, ఆత్మకూరు బీసీ సంక్షేమ బాలికల పాఠశాలలను రెసిడెన్షియల్ బీసీ గర్ల్స్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు సీఎం సుముఖత వ్యక్తం చేశారు. కుప్పంలోనూ బీసీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దామాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధులుబీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కేబినెట్లో కూడా ఆమోదం తెలిపామని, ఈ మేరకు అవసరమైతే న్యాయపోరాటం చేయాల్సి ఉందని తెలిపారు. అలాగే ప్రతి కార్పొరేషన్‌కు దామాషా ప్రకారం నిధులు కేటాయించాలన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని, దీనిపై ఇప్పటికే విధివిధానాలు రూపొందించామని తెలిపారు. రజకులకు మేలు చేకూరేలా రాష్ట్రంలో 2014-19 మధ్య నిర్మించిన దోబీ ఘాట్ల మరమ్మతులు, అవసరమైన చోట కొత్తవి నిర్మించడంపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు. రానున్న బ్జడెట్ లో కేటాయించే నిధులతో రాష్ట్రంలో బీసీ భవనాలు పూర్తి చేయాలని ఆదేశించారు. 2014 నుంచి బీసీ కార్పొరేషన్ ద్వారా లబ్దిపొందిన వారి సమాచారాన్ని సేకరించాలని, వృత్తి ప్రామాణికంగా రుణాలు తీసుకున్న వారు ప్రస్తుతం ఎంతమంది కొనసాగిస్తున్నారో ఆడిట్ చేయాలని ఆదేశించారు. బీసీలను హత్య చేసిన వారికి శిక్ష పడాలివైసీపీ హయాంలో బీసీలను ఊచకోత కోశారని, వారి హత్యలపైనా విచారణ వేగవంతం చేసి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశం మేనిఫెస్టోలో కూడా పొందుపరిచామని, అవసరమైతే ప్రత్యేక కమిషన్ ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. బీసీ రక్షణ చట్టాన్ని సబ్ కమిటీ నివేదిక రాగానే అమల్లోకి తెస్తామన్నారు. రాష్ట్రంలో 2014-19 మధ్య నాటి టీడీపీ ప్రభుత్వం జిల్లా కేంద్రాల్లో 13 కాపు భవనాలను మంజూరు చేసింది. అందులో 5 భవనాల నిర్మాణాలను ప్రారంభించగా, గత ప్రభుత్వం నిలిపేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిర్మాణాలను పూర్తి చేసేందుకు నిధులు విడుదల చేసింది. అవి త్వరలోనే వినియోగంలోకి రానున్నాయని అధికారులు వివరించారు. నిర్మాణంలో ఉన్న 42 కాపు కమ్యూనిటీ హాళ్లు కూడా వేగంగా పూర్తి చేయాలని చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ సమీక్షలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, అధికారులు పాల్గొన్నారు.

# కొన్ని కండీషన్స్ ఎంతో కోల్పోయా : మృనాల్‌ఠాగూర్



మొదటి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకుని ఇండస్ట్రీలోనే సెన్సేషన్ అయ్యింది. అయితే కెరీర్ తొలినాళ్లల్లో తన తల్లిదండ్రులు పెట్టిన కండిషన్ వల్ల ఎన్నో సినిమా ఆఫర్స్ కోల్పోయానని తెలిపింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా? హీరోయిన్ మృణాల్ ఠాకూర్. సీతారామం సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. 2022లో విడుదలైన ఈ మూవీ భారీ విజయాన్ని సాధించింది. ఈ సినిమాతో పాన్ ఇండియా లెవల్లో గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ వంటి చిత్రాల్లో నటించింది. కాలేజీ రోజుల్లోనే మరాఠీ సీరియల్లో నటించింది మృణాల్. ఆ తర్వాత హిందీలో మరిన్ని ఆఫర్స్ అందుకుంది. ఆ తర్వాత హాలో నందన్ సినిమాతో వెండితెరకు పరిచయమైంది. రాహుల్ జాదవ్ దర్శకత్వం వహించిన మరాఠీ భాషా చిత్రంలో ఆమె కథానాయికగా అరంగేట్రం చేసింది. ఈ సినిమా తర్వాత మరిన్ని ఆఫర్స్ అందుకుంది. ఈ క్రమంలోనే కెరీర్ తొలినాళ్లల్లో ఎన్నో ఆఫర్స్ కోల్పోయిందట. గతంలో ఓ ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ.. తాను ఎన్నో హిట్ మూవీస్ కోల్పోయానని తెలిపింది. కెరీర్ తొలినాళ్లల్లో తాను రొమాంటిక్ సీన్లలో నటించనని తన తల్లిదండ్రులు షరతు పెట్టారని.. దీంతో తాను చాలా హిట్ మూవీస్ కోల్పోయానని తెలిపింది. నటి కావాలనే తన కల చెదిరిపోతుందనే భయంతో ఆమె తన తల్లిదండ్రులతో మాట్లాడి.. రొమాంటిక్ చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపింది. ప్రస్తుతం మృణాల్ పూజా మేరీ జాన్, హై జవానీ తో ఇష్క్ హెూనా హై, సర్దార్ సన్ 2, తుమ్ హై తో , డకోయిట్: ఎ లవ్ స్టోరీ వంటి చిత్రాల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఆమె 'డగోయిట్: ఎ లవ్ స్టోరీ' చిత్రంలో యాక్షన్ హీరోయిన్‌గా నటిస్తోంది. మొదట్లో ఈ సినిమాలో నటి శ్రుతి హాసన్ నటించాల్సి ఉంది. కానీ కొన్ని సమస్యల కారణంగా ఆమె ఆ ప్రాజెక్ట్ నుండి తప్పుకుంది. అడివి శేష్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాను నూతన దర్శకుడు షానిల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు.





# హీరోయిన్ సంధ్య ఇలా మారిపోయిందా..?

వాలెంటైన్స్ డే.. ఈ సందర్భంగా థియేటర్లలో ఒకప్పటి ప్రేమకథలు చిత్రాలు మరోసారి సందడి చేస్తున్నాయి. అలాగే సినీప్రియుల మదిలో నిలిచిన అద్భుతమైన లవ్ స్టోరీ చిత్రాల్లో ప్రేమిస్తే ఒకటి. 2004లో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనం. నిజ జీవితం ఆధారంగా తెరకెక్కించిన ఈ ప్రేమకథ అప్పట్లో భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమా కథ ప్రతి ఒక్కరిని హత్తుకుంది. అలాగే ఈ చిత్రంలోని సాంగ్స్ ఇప్పటికీ ఎక్కడో ఒకచోట వినిపిస్తూనే ఉంటాయి. ముఖ్యంగా ఈ సినిమా లవ్ ఫెయిల్యూర్ కుర్రాళ్లకు ఎక్కువగా కనెక్ట్ అయ్యింది. ఈ చిత్రంలో కోలీవుడ్ హీరో భరత్, సంధ్య హీరోహీరోయిన్లుగా నటించి మెప్పించారు. వీరిద్దరి యాక్టింగ్ ప్రేక్షకులను కన్నీళ్లు పెట్టించింది. ఇక ఈ సినిమాతోనే వెండితెరకు కథానాయికగా పరిచయమయ్యింది సంధ్య. మొదటి సినిమాతోనే తెలుగులో ఆమెకు మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఆ తర్వాత సౌత్ ఇండస్ట్రీలో ఆమెకు వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. ప్రేమిస్తే సినిమాతో వచ్చిన స్టార్‌డమ్ ఆ తర్వాత కాపాడుకోలేకపోయింది సంధ్య. హీరోయిన్ గానే కాకుండా సహాయ నటిగా కనిపించింది. తెలుగు, తమిళంలో పలు చిత్రాల్లో కీలకపాత్రలు పోషించింది. పవ్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన అన్నవరం సినిమాలో పవన్ చెల్లిగా కనిపించింది. అందం, అభినయంతో వెండితెరపై సందడి చేసిన సంధ్యకు అనుకున్నంతగా అవకాశాలు మాత్రం రాలేదు. ఆ తర్వాత కొన్నాళ్లకే ఆమె సినిమాలకు దూరమయ్యింది. 2015లో చెన్నైకు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అర్జున్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. వీరిద్దరి వివాహం గురువాయూర్ ఆలయంలో జరిగింది. వీరికి ఒక పాప జన్మించింది. ప్రస్తుతం సంధ్య తన ఫ్యామిలీ తో లైఫ్ ఎంజాయ్ చేస్తుంది. ప్రస్తుతం సంధ్య లేటెస్ట్ ఫోటోస్ నెట్టింట వైరలవుతుండగా.. అందులో సంధ్య లుక్ చూసి ఆశ్చర్యపోతున్నారు నెటిజన్స్.



# ఆకట్టుకుంటున్న హరిహరవిరమల్లు పోస్టర్

హరి హర వీరమల్లు నుంచి వాలెంటైన్స్ డే సందర్భంగా ఓ కూల్ పోస్టర్‌ను వదిలారు. పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్ ఈ పోస్టర్‌లో ఎంతో చూడముచ్చటగా కనిపిస్తున్నారు. ఈ ఇద్దరికి మంచి రొమాంటిక్ సాంగ్ కూడా ఉన్నట్టుగా కనిపిస్తోంది. కొల్లగొట్టినాదిరో అంటూ సాగే రెండో పాటను ఫిబ్రవరి 24న రిలీజ్ చేస్తున్నట్టుగా ప్రకటించారు. ఈ రెండో పాటకు సంబంధించిన అప్డేట్ ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది. మాట వినాలి అంటూ వదిలిన ఫస్ట్ సింగిల్‌కు మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు ఆలస్యం అవుతూనే వస్తోంది. మార్చి 28న ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తారని యూనిట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. మధ్యలో ఈ మూవీని వాయిదా వేస్తారని అన్నారు. రెండు పార్టులుగా సినిమాను విడగొట్టిన సంగతి తెలిసిందే. మొదటి పార్టుని చాలా వరకు క్రిష్ కంప్లీట్ చేశాడు. కానీ ఇప్పుడు ఈ ప్యాచ్ వర్క్‌లు మిగతా పనుల్ని ఏఎం రత్నం కొడుకు జ్యోతి కృష్ణ కంప్లీట్ చేస్తున్నాడు. హరి హర వీరమల్లు రెండో పార్ట్ మొత్తాన్ని కూడా జ్యోతి కృష్ణ తెరకెక్కిస్తాడు. అసలు ఈ మొదటి పార్ట్ షూటింగ్ ఎప్పుడు ఫినిష్ అవుతుందా? అని అంతా ఎదురుచూస్తున్నారు. చెప్పిన టైంకి సినిమాను డెలివరీ చేస్తారా? అనే అనుమానం అందరిలోనూ ఉంది.




# యూత్ ఆడియెన్స్‌కు కిక్కిచ్చేలా బ్యూటీ పోస్టర్

ఆయ్, మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం వంటి హిట్ చిత్రాల్లో తనదైన మార్క్ క్రియేట్ చేసుకున్న అంకిత్ కొయ్య ఇందులో హీరోగా నటిస్తున్న చిత్రం 'బ్యూటీ'. 'త్రిబాణదారి బార్బరిక్' అంటూ ఓ మైథలాజికల్ థ్రిల్లర్ మూవీతో వానరా సెల్యూలాయిడ్ ఆడియెన్స్‌ను మెప్పించేందుకు ఈ చిత్రంతో రెడీ అవుతోంది. వానరా సెల్యూలాయిడ్, మారుతీ టీం ప్రొడక్ట్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న 'బ్యూటీ' చిత్రానికి సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. 'గీతా సుబ్రమణ్యం', 'హలో వరల్డ్', 'భలే ఉన్నాడే' ఫేమ్ వర్ధన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కె ఆర్ బన్సాల్ నిర్మించారు. నీలఖి హీరోయిన్ గా నటించారు. తాజాగా 'బ్యూటీ' అనే టైటిల్‌ను ప్రకటించడంతోపాటు ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. మోషన్ పోస్టర్‌లో చూపించిన బీచ్, రోడ్డు, ఇళ్లు..ఆ తరువాత చివర్లో హీరో హీరోయిన్లను రొమాంటిక్‌గా చూపిస్తూ టైటిల్‌ను చూపించిన తీరు అద్భుతంగా ఉంది. యూత్ ఆడియెన్స్‌కు కిక్కిచ్చేలా ఉంది పోస్టర్. నరేష్, వాసుకి, నంద గోపాల్, సోనియా చౌదరి, నితిన్ ప్రసన్న, మురళీ గౌడ్, ప్రసాద్ బెహరా కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్‌గా శ్రీ సాయి కుమార్ దారా పని చేస్తున్నారు. విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు.



# ప్రేమికుల రోజు సందర్భంగా ఇన్‌స్టాలో ఫొటోలు షేర్ చేసిన ఆ ముగ్గురు హీరోయిన్లు

## ఫొటో అందాలతో ఉక్కిరిబిక్కిరవుతున్న నెటిజన్లు

హీరోయిన్, ఒక్కో భామ ఒక్కో స్టైల్లో అందాలను ప్రదర్శిస్తుంటుంది. కొందరు బుల్లి బట్టలు వేసుకుని అందాలను ప్రదర్శిస్తుంటారు.. మరి కొందరు ట్రెడిషనల్ వేర్‌లో మైండ్ బ్లాక్ చేస్తుంటారు. ఒంపు సొంపులు కనిపించేలా మరి కొంత మంది ఎక్స్ పోజింగ్ చేస్తుంటారు. ఇక ఇన్ స్టాలో ప్రస్తుతం భామలు వదిలిన ఫోటోలు అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. వాలెంటైన్స్ డే స్పెషల్ అన్నట్టుగా ఒక్కొక్కరు ఒక్కోలా కనువిందు చేస్తున్నారు. ప్రభాస్ ఫౌజీతో పాన్ వరల్డ్‌గా ఫేమస్ కాబోతోంది ఇమాన్వీ. ఇప్పటికే ఈ మూవీ సెట్‌లో ఈ భామ సందడి చేసింది. ప్రభాస్ పెట్టిన ఫుడ్‌ను కూడా టేస్ట్ చేసింది. అన్ని రకాల వంటల్ని చూసి ఇమాన్వీ మైండ్ తిరిగిపోయి ఉంటుంది. ఇక ఈ భామ ఇప్పుడు క్యూట్‌గా పోజులు పెట్టి అందరినీ ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ఇక వితిక అయితే పదేళ్లు వెనక్కి వెళ్లింది. పడ్డానండి ప్రేమలో సినిమా టైంలోని ఫోటోలను షేర్ చేసింది. వరుణ్ సందేశ్‌తో చేసిన ఈ సినిమాతోనే వీరి ప్రయాణం మొదలైందన్న సంగతి తెలిసిందే. ఇక తమ పరిచయానికి పదేళ్లు అన్నట్టుగా వితిక ఇలా పాత ఫోటోల్ని వదిలింది. ఈ పదేళ్లలో వీరిద్దరూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. తాజాగా స్రవంతి చొక్కారపు.. కుర్రాళ్లు చొక్కాలు చించుకునేట్టుగా చేసింది. తన ఎద అందాలను చూపించీ చూపించకుండా.. వదిలిన ఫోటోలతో ఇన్ స్టాలో అగ్గి రాజేసినట్టు అయింది. స్రవంతి దెబ్బకు నెటిజన్లు అంతా నోరెళ్లబెట్టేస్తున్నారు. అమ్మో.. అంటూ ఆ అందాల ఆరబోతని చూసి కామెంట్లు పెడుతున్నారు. సోషల్ మీడియాలో బ్యూటీలు ఇలా అందాలను ప్రదర్శిస్తూనే ఫాలోయింగ్‌ను పెంచుకుంటారు. ఇక వాలెంటైన్స్ డే అంటూ కొందరు భామలు మరింతగా కుర్రాళ్లను కవ్విస్తున్నారు. అషూ, ఆండ్రియా వంటి వారు కూడా రకరకాల ఫోటోలను వదులుతూ నెట్టింట్లో నానా హంగామా చేస్తున్నారు. నిరుపమ్ పరిటాల అయితే ఫ్యామిలీతో కలిసి వెకేషన్‌లో ఎంజాయ్ చేస్తున్నాడు.

# వాలెంటైన్స్ డే మీకోసం కాదు... కేవలం వాళ్లకోసమే...

## వాలెంటెన్స్‌డేకు సరికొత్త అర్థం చెప్పిన ఉపాసన

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరంలేదు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఏదోక పోస్ట్ చేస్తుంటారు. అలాగే అప్పుడప్పుడు చరణ్, క్లింకారకు సంబంధించిన ఫోటోస్, మూవీ అప్డేట్స్ పై షేర్ చేస్తూ ఫాలోవర్లను ఆకట్టుకుంటారు. తాజాగా ప్రేమికుల దినోత్సవం సందర్భంగా మెగా కోడలు ఉపాసన ఆసక్తికర పోస్ట్ చేసింది. వాలెంటైన్స్ డేకు సరికొత్త అర్థం చెబుతూ ఉపాసన షేర్ చేసిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట తెగ వైరలవుతుంది. ఫిబ్రవరి 14న కేవలం కొందరి కోసమే అంటూ ఫన్నీగా పోస్ట్ చేసింది. ఇది చూసిన నెటిజన్స్ ఫన్నీగా రియాక్ట్ అవుతున్నారు. ఇంతకీ ఉపాసన ఏం పోస్ట్ చేసిందో తెలుసా.. ? ప్రస్తుతం ఉపాసన కొణిదెల చేసిన పోస్ట్ నవ్వులు పూయిస్తుంది. "వాలెంటైన్స్ డే అనేది 22 ఏళ్లు. అంతకంటే తక్కువ వయసు ఉన్న అమ్మాయిలకు సంబంధించినది. మీరు అంతకంటే ఎక్కువ వయసు ఉన్నవారు అయితే.. ఆంటీ దయచేసి ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే కోసం ఎదురుచూడండి" అంటూ పోస్ట్ చేశారు ఉపాసన. ఆమె పోస్టుకు స్మైలీ ఎమోజీలను సైతం జత చేయడంతో నెట్టింట వైరలవుతుంది. ఉపాసన పోస్ట్ పై నెటిజన్స్ క్రేజీగా రియాక్ట్ అవుతున్నారు. ఇక చరణ్ సినిమాల విషయానికి వస్తే.. ఇటీవలే సంక్రాంతి కానుకగా గేమ్ ఛేంజర్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చాడు. డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ పొలిటికల్ యాక్షన్ చిత్రంలో కియారా అద్వానీ, అంజలి, ప్రకాష్ రాజ్, శ్రీకాంత్ కీలకపాత్రలు పోషించారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా మిక్స్ టాక్ అందుకుంది. ప్రస్తుతం చరణ్ డైరెక్టర్ బుచ్చిబాబు సరన దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com